ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం  fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 8 పేజీలు: 10+4 వెల: 6.50

బాలరాముని దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు 3లో
పాక్‌లో పేలుళ్లు 26 మంది మృతి 5లో



## ఢిల్లీ మెట్రోలో రాష్ట్రపతి ముర్ము

### విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న వైనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** నిత్యం రద్దీగా ఉండే దేశ రాజధాని ఢిల్లీలోని మెట్రో రైల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాణించారు. ఆమెను చూసిన ప్రయాణికులు సంభ్రమాశ్చర్యాల్లో మునిగి తేలారు. భారీభద్రతతో కూడిన కాన్వాయ్‌ను వదిలి సామాన్యురాలిలా కొంతసేపు మెట్రో రైలులో ప్రయాణించారు. అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. రైల్లో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండి వికాస్ కుమార్ ఉన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. రాష్ట్రపతి భవన్‌కు సమీపంలో ఉన్న సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌ను ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మెట్రో పనితీరు, ఇతర వివరాలను డిఎంఆర్‌సి ఎండి వికాస్ కుమార్ రాష్ట్రపతికి వివరించారు. అనంతరం కొంతదూరం మెట్రో రైలులో ప్రయాణించారు. అమృత్ ఉద్యాన్‌గా పేరు మార్చిన మొఘల్ గార్డెన్స్‌తో పాటు రాష్ట్రపతి భవన్‌లోని ఇతర ఉద్యానవనాలను ప్రజలు సందర్శించేందుకు వీలుగా అమృత్ ఉద్యాన్ 2024ను ఇటీవల ప్రారంభించారు. మార్చి 31 వరకు ఇది ప్రజలకు అందుబాటులో ఉండనుంది.
దీని సందర్శనకు వెళ్లే పర్యాటకుల కోసం ఢిల్లీ మెట్రో ఉచిత సేవలు ప్రారంభించింది. సెంట్రల్ సెక్రటేరియట్ నాలుగో గేటు నుంచి ప్రయాణికులు ఉచితంగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లవచ్చని తెలిపింది.

*అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా 2024 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టారు. 2.86 లక్షల కోట్లతో ఆర్థిక సంవత్సరం మొత్తానికి బడ్జెట్ ప్రతిపాదనలు సమర్పించినా ఏప్రిల్ నుంచి జులై వరకే ఆమోదం తీసుకొంటారు. పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్నికల తర్వాత వచ్చే కొత్త ప్రభుత్వం సమర్పిస్తుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. ఆయా రంగాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. ముఖ్యంగా విద్యారంగంలో పలు సంస్కరణలు ప్రతిపాదిస్తూ భారీగా నిధులను కేటాయించారు. బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతిచ్చారు. అదే విధంగా వ్యవసాయ రంగానికి కూడా భారీగా నిధులను కేటాయించారు.*

# సకల జనుల సంక్షేమ పద్దు

## రూ. 2,86,389 కోట్లతో ఓటాన్ అకౌంట్



బుధవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి బుగ్గన



బడ్జెట్ పుస్తకాన్ని పరిశీలిస్తున్న సిఎం జగన్

**రెవెన్యూ వ్యయం - రూ. 2,30,110 కోట్లు**
**మూలధన వ్యయం-రూ. 30,530 కోట్లు**
**రెవెన్యూ లోటు - రూ. 24,758 కోట్లు**
**ద్రవ్యలోటు - రూ.55,817 కోట్లు**

### జిఎస్‌టిపిలో రెవెన్యూలోటు- 1.56% ద్రవ్యలోటు 3.51%

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకతీతంగా ప్రజలందరి సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పనిచేసిందని ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.బుధవారం అసెంబ్లీలో ఆయన రూ.2 లక్షల 86వేల 389 కోట్లుతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో రూ2లక్షల86వేల 389కోట్లుతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదించారు.ఇందులో మూడు నెలల బడ్జెట్‌ను ఆమోదించాల్సివుంటుంది. ఈ బడ్జెట్‌లో రెవెన్యూ వ్యయం రూ.2లక్షల 30వేల 110కోట్లు, మూలదన వ్యయం రూ.30వేల 530 కోట్లు,ద్రవ్యలోటు రూ.55వేల 817 కోట్లు,రెవెన్యూలోటు రూ.24వేల758కోట్లు,జీఎస్టీపీలో రెవెన్యూలోటు 1.56శాతం,జీఎస్టీపీలో ద్రవ్యలోటు 3.51శాతంలు ప్రతిపాదించారు..ఈ సందర్భంగా మహాత్మాగాంధీ సందేశంతో బడ్జెట్ ప్రసంగాన్ని బుగ్గన ప్రారంభించారు."మిమ్మల్ని మీరు తెలుసుకోవడానికి గల ఉత్తమ మార్గం,ఇతరుల సేవలో మిమ్మల్ని మీరు కోల్పోవడం" అన్న జాతిపిత సిఎం జగన్ ఆదర్శంగా తీసుకున్నారన్నారు.
అమెరికా 16వ అధ్యక్షుడు అబ్రహం లింకన్ 'ప్రజల వలన, ప్రజలచేత, ప్రజల కొరకు' మాటలను ప్రస్తావించారు. ఐదేళ్లుగా బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం తనకు దక్కిందన్నారు. మేనిఫెస్టోను సిఎం జగన్ పవిత్ర గ్రంథంగా భావిస్తారన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ది చూకూర్చామన్నారు.స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి స్పూర్తితో సమాజంలో అత్యంత బలహీన వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామని బుగ్గన అన్నారు. మహనీయులు, మహాత్ములు, మహానుభావుల ఆలోచనలు,సూక్తులను ప్రతిబింబించేలా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వరాజ్‌మైదానంలో 125 అడుగులు భారీ విగ్రహాన్ని ఆవిష్కరించడమే కాదన్నారు.ఆయన అడుగు జాడల్లో ప్రభుత్వం నడుస్తోందన్నారు.

## స్కూళ్లలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట

### వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో విద్యావిధానంలో అనుహ్య మార్పులను గత అయిదేళ్ల సిఎం జగన్ ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థిక మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ఓట్ ఆన్ బడ్జెట్‌లో విద్యారంగానికి జరిపిన కేటాయింపులను అసెంబ్లీలో బుగ్గన వెల్లడించారు. తమ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో వచ్చిన మార్పులను మంత్రి తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో భోధన అమలు చేస్తున్నామని చెప్పారు. వెయ్యికిపైగా స్కూళ్లల్లో సిబిఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టినట్లుతెలిపారు. బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని,ఐబీ విధానం,విన్నూత్న పద్దతులను అవలంభిస్తున్నామని

>>7

## ఎన్నికల్లో గెలుపు ఖాయం - సిఎం జగన్


**విజయవాడ, ఫిబ్రవరి7, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు మనం చేస్తున్న మంచికి తగిన రీతిలోనే సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా అద్భుతమైన మెజార్టీతో విజయం సాధిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. మూడు నెలల తరువాత పూర్తి స్థాయి ఆర్థిక ప్రణాళికను మన ప్రభుత్వమే శాసనసభలో ప్రవేశపెడతామని పునరుద్ఘాటించారు. బుధవారం ఉదయం రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు 8గంటల ముందు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెట్టిన మూడు నెలల మధ్యాంతర ఆర్థిక ప్రణాళిక (బడ్జెట్)ను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశానికి ముందు ఆర్థిక మంత్రి బుగ్గన కార్యాలయంలో ఆర్థిక ప్రణాళిక ప్రతులకు పూజలు జరిపిన అనంతరం సెక్రటేరియట్‌కు మంత్రి బుగ్గన, ఫైనాన్స్ కార్యక్రమాల ఆర్థికశాఖ అధికారులు, సెక్రటేరియట్‌కు చేరుకున్నారు. అక్కడ బుగ్గన సీఎం జగన్‌ను కలుసుకుని మధ్యాంతర ఆర్థిక ప్రణాళికను అందించారు.
తరువాత మంత్రి మండలి సమావేశంలో ఈ ఆర్థిక ప్రణాళికను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ అంశంతో నంద్యాల జిల్లా డోన్‌లో కొత్తగగా హార్టికల్చరల్ పుడ్ ప్రాసెసింగ పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటుకుఆమోదం, డాక్టర్ వైఎస్సా ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం పరిధిలో పని చేయనున్న హార్టికల్చరల్ పాలిటెక్నికల్ కళాశాల, నంద్యాల జిల్లా డోన్‌లో వ్యవసాయ రంగంలో రెండేళ్ళ డిప్లొమో కోర్సుతో వ్యవసాయ పాలిటెక్నికల్ కాలేజీ ఏర్పాటుకు ఆమోదం, ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీ పరిధిలో పనిచేయనున్న అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల, ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు యూనివర్శిటీ(ఎస్టాబ్లిస్‌మెంట్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ 2016 సవరణలు చేయడం ద్వారా బ్రౌన్‌ఫీల్డ్ కేటగిరిలో మూడు ప్రైవేటు యూనివర్శిటీలకు అనుమతి, అన్నమయ్య జిల్లా రాజం

>>2

### 6,100 టీచర్ పోస్టుల భర్తీకి

# మెగా డిఎస్సీ నోటిఫికేషన్

- విడుదల చేసిన మంత్రి బొత్స
- 12 నుంచి ప్రక్రియ ఆరంభం
- ఏప్రిల్ 7న ఫలితాల ప్రకటన



డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న మంత్రి బొత్స

**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎపిలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల అయ్యింది. మొత్తం 6,100 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను బుధవారం మధ్యాహ్నం విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సచివాలయం నుంచి విడుదల చేశారు. ఈ నెల12వ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని తెలిపారాయన. డిఎస్సీ నోటిఫికేషన్ వివరాల్ని మంత్రి బొత్స మీడియాకు వివరించారు. రాష్ట్రంలో 2024 డిఎస్సీని ప్రకటిస్తున్నాం. ఏడు మేనేజ్‌మెంట్ల పరిధిలో 6100 పోస్టులతో డిఎస్సీని ప్రకటిస్తున్నాం మెగా డిఎస్సీలో మొత్తం పోస్టుల్లో 2,299 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 2,280 ఎస్‌జిటి పోస్టులు, 1,264 టిజిటి పోస్టులు, 215 పిజిటి పోస్టులు ఉన్నాయి. ఈ నెల 12వ తేదీ నుంచి డిఎస్సీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఏప్రిల్ 7వ తేదీతో ముగుస్తుంది. విద్య మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత ప్రభుత్వం ఈ అయిదేళ్లలో రూ.73 వేల కోట్లు విద్య పై ఖర్చు చేసింది అని మీడియాకు మంత్రి బొత్స తెలిపారు. డిఎస్సీ ప్రక్రియ ఇలా ఉంటుంది.ఈ నెల 12వ తేదీ నోటిఫికేషన్ రిలీజ్‌తో డిఎస్సీ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఆన్‌లైన్‌లో 12వ తేదీ నుంచి 22వ తేదీ మధ్య లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. 24వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. మార్చి 5వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మార్చి 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రెండు సెషన్స్‌లో డిఎస్సీ పరీక్షలు ఉంటాయి. మార్చి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదల అవుతుందని.. ఏప్రిల్ 1వ తేదీన కీలో అభ్యంతరాలపై స్వీకరణ ఉంటుం

>>2



### మళ్లీ 9మంది టిడిపి సభ్యుల

# సస్పెన్షన్

### సభ్యుల తీరుపై స్పీకర్ ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ఇవాళ కూడ టిడిపి సభ్యులను స్పీకరు తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేసారు. ఈ సందర్భంలో తమ్మినేని టిడిపి సభ్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. మీలో స్పీకరు అన్న, రాజ్యాంగం పట్ల, మిమ్మల్ని గెలిపించిన ప్రజల పట్ల కనీస గౌరవం లేదని మండిపడ్డారు. ఎంచేస్తారో తెలియదు,ప్రజా సమస్యలు పట్టవు అంటూ మండిపడ్డారు. బుధవారం సభ ప్రారంభమైన వెంటనే టిడిపి సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రెడ్‌లైన్ దాటి స్పీకర్ పోడియం వద్దకు టిడిపి సభ్యులు వెళ్లారు. వాయిదా తీర్మానంపై పట్టుబట్టారు టిడిపి సభ్యులు.స్పీకర్‌పై కాగితాలు చించి విసిరారు. ప్రాజెక్టులు,రైతు సమస్యలపై చర్చ చేపట్టాలని టిడిపి సభ్యులు చర్చకు పట్టుబట్టారు. రైతులను,పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారంటూ నినాదాలు చేశారు.ఈ క్రమంలో టిడిపి సభ్యులను సభ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు. మూడవ రోజు సమావేశాలు ప్రారంభమైన వెంటనే టిడిపి సభ్యులు ఆందోళనకు దిగడంతో సభ నుండి ఒక రోజు స్పీకర్ వారిని సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసినా సభ్యులు సభలోనే కొనసాగుతూ నినాదాలు చేస్తుండటంతో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి.వారిని మార్షల్ బయటకు తీసుకుని వెళ్లారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాంటూ టిడిపి సభ్యులు నినాదాలు చేశారు. టిడిపి సభ్యుల నినాదాల మధ్యే పలు బిల్లులకు ఆమోదం

>>2

### డ్వాక్రా మహిళల రుణాల

# రద్దుపై పరిశీలిస్తున్నాం

### నా సంపాదన పదిమందికి పంచేందుకు సిద్ధం

### క్రియశీలక సభ్యుల బీమా చెక్కుల పంపిణీలో పవన్‌కల్యాణ్




**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన-టిడిపి ప్రభుత్వం వస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని సిఎం జగన్ అసత్య ప్రచారం చేస్తున్నారని, నా వ్యక్తిగత సంపాదనే ప్రజలు కష్టాల్లో ఉంటే పంచే మనస్తత్వం ఉన్నవాడిని అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు.. ప్రజలు కట్టిన పన్నులు, ప్రజాధనం ఇంకెంత ఉదారంగా అందిస్తామో ప్రజలు అర్థం చేసుకోవాలని పవన్ స్పష్టం చేశారు.. జనసేన-టిడిపి ప్రభుత్వంలో ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పథకాలు కచ్చితంగా కొనసాగుతాయని, ఒక్క పథకం కూడా ఆగదన్నారు.. జగన్ ఏరోజు తన జేబులోనుంచి రూపాయి కూడ తీయరని, సొంత సొమ్ము కోట్లాది రూపాయలు తీసి కష్టాల్లో

>>2



# అమిత్‌షాతో బాబు భేటీ!

**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ సమీకరణలు ఎప్పటికప్పుడు వేగంగా మారుతున్నాయి..ఈ నేపథ్యంలో తాజా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు.. రాత్రికి అమిత్‌షా నివాసంలో భాజపా ప్రముఖ పెద్దలతో కలిసి చంద్రబాబు భేటీ అయ్యారు. అంతేకాకుండా రాత్రికి ఢిల్లీలోనే చంద్రబాబు బస చేశారు. ఇదిలా ఉండగా ఢిల్లీకి బయలుదేరే ముందు చంద్రబాబు ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. తాజా రాజకీయ సమీకరణాలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, రామానాయుడు, డోలా బాల వీరాంజనేయ స్వామి తదితరులు పాల్గొన్నారు. ఢిల్లీ నుంచివచ్చిన పిలుపు వచ్చిందని నేతలతో పేర్కొన్న చంద్రబాబు అక్కడకు వెళ్లాక ఎందుకు పిలిచారు ఏంటనేవిషయం తెలుస్తుందనిఅన్నట్టు సమాచారం.

### నేడు కూడా ఢిల్లీలోనే..

**ప్రభుత్వ లేఖపై బాబు అభ్యంతరం:**
ఇదిలా ఉండగా, రాష్ట్ర సమాచార కమిషన్ల నియామకంపై సిఎం జగన్ అధ్యక్షతన గురువారం నిర్వహించనున్న సమావేశానికి రావాలని కమిటీలోని సభ్యుడైన ప్రతిపక్షనేత చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వం లేఖరాసింది. ఖాళీ అయిన 3 సమాచార కమిషనర్లభర్తీకి నిర్వహించేకమిటీ సమావేశానికి హాజరు కావాలని ప్రభుత్వం ఆ

>>2



బుధవారం సచివాలయంలో సీఎం జగన్‌కు బడ్జెట్ పత్రాలను అందజేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన, అధికారులు

# సకల జనుల సంక్షేమ పద్దు

>> సుపరిపాలిత ఆంధ్ర, ఆరోగ్య ఆంధ్ర, మహిళా మహారాణుల ఆంధ్ర, అన్నపూర్ణ ఆంధ్ర,వ్యవసాయాంధ్రలను అమలు చేస్తున్నామన్నారు.కౌటిల్యుడు (చాణుక్యుడు) రాసిన అర్థశాస్త్రంలో యుద్ధనీతితో పాటు ప్రజా సంక్షేమం,పన్నుల గురించి చాలావిషయాలున్నాయి.పాలకుడు ప్రజలు సంతోషమే తన సంతోషంగా భావించాలన్న కౌటిల్యుడు మాటలకు అద్దంగా నిలిచేలా జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన సాగిందని బుగ్గన పేర్కొన్నారు.సవాళ్లను అధిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఒక్కో అడుగు ముందుకు వేశామని,సుస్థిర అభివృద్ధి దిశగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి కోసం కృషి చేసిందని బుగ్గన చెప్పారు.ఆర్థికవేత్త జెఎం కీన్స్ 1936లో రచించిన ది జనరల్ థియరీ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఇంట్రెస్ట్ అండ్ మనీ ఆర్థిక మాంద్యం ఎక్కువగా ఖర్చుపెట్టాలన్న మాటలను కోవిడ్ విపత్తులో అనుసరించామన్నారు. పెద్దల పాలన ఏడు విధానాలు అనుసరించామన్నారు. సుపరిపాలన,సామర్థ్య,మహిళా మహారాణులు, అన్నపూర్ణ, సంక్షేమ,సంపన్న,భూభద్ర ఆంధ్ర విధానాలతో ముందుకు నడిపించామన్నారు.ఆర్థిక పరిస్థితి బాగుంటే, కోవిడ్ లేకపోయుంటే అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నోచేసేవాళ్లం అనిఅన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చేయూతనిచ్చిన దానికన్నా అట్టడుగు వర్గాలకు ఎక్కువ మేలు చేసామన్నారు. ప్రభుత్వం లేకపోతే బతకడం కష్టంగాఉన్న నిస్సహాయ పేదవర్గాలే మా ప్రాధాన్యత అని బుగ్గన పేర్కొన్నారు. గత అయిదేళ్లలో బడ్జెట్‌లో విద్య, వైద్యం, మహిళా సాధికారత, వ్యవసాయరంగాలకు పెద్దపీట వేసామని చెప్పారు. బడ్జెట్‌లో సుపరిపాలన అంశాన్ని బుగ్గన ప్రస్తావిస్తూ గడప,గడపకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు, 1.35లక్షల సచివాలయ ఉద్యోగాలు,2.6 లక్షల మంది వలంటీర్లు నియామకం,రెవెన్యూ డివిజన్లను 55 నుంచి 78కి పెంపు,ప్రతి జిల్లాలో దిశ పిఎస్‌లను ఏర్పాటు చేసామన్నారు. 13 నుంచి 26 జిల్లాలకు పెంపు, విద్యా విషయానికివస్తే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం, రూ.3.367 కోట్లుతో విద్యాదీవెన కిట్టు, 47లక్షల మంది విద్యార్థులకు విద్యా కానుక, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఐబీ విద్యావిధానం,మనబడి- నాడు, నేడులో 99.81శాతం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు, 77 గిరిజన మండలాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం,ఉచితంగా విద్యార్థులకు 9,52,926 ట్యాబ్స్,34లక్షల మంది విద్యార్థులకు ఉపయోగం,రూ.11.901 కోట్లుతో జగనన్న విద్యాదీవెన రూ.4,267 కోట్లు జగనన్న వసతి దీవెన ఇప్పటి వరకు 52లక్షల మందికి లబ్ధి,డ్రాప్ అవుట్‌శాతం 20.37 నుంచి 6.62శాతంకు తగ్గింపు,విదేశీ విద్యా దీవెన కింద 1858 మందికిలబ్ధి, ప్రపంచంలోని 50 ఉన్నత విద్యాలయాల్లో విద్యార్థులకు సాయం అందించామన్నారు. ఆరోగ్య సంరక్షణకు సంబంధించి బోధనా ఆసుపత్రులకు 16.852కోట్లు ఖర్చు, నిర్విరామంగా 1142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఫ్యామిలీ డాక్టర్ పేరుతో వినూత్న కార్యక్రమం,వైఎస్సార్ ఆరోగ్యశ్రీ రూ.25లక్షలకు పెంపు,ఆరోగ్యశ్రీ పథకంలో వ్యాధులను 3257కు పెంపు,2019-23 మధ్యలో ఆరోగ్యశ్రీ ద్వారా 35,91లక్షల మందికి లబ్ధి,కిడ్నీ రోగులకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు,జగనన్న ఆరోగ్యసురక్ష కింద 10,754 శిబిరాలు,1కోటి67లక్షల కుటుంబాలకు ఉచితంగా ఆరోగ్యసేవలు,,53,126 మంది ఆరోగ్య సిబ్బంది నియామకం జరిగిందన్నారు.నైపుణ్యాభివృద్ధి,శిక్షణ పరంగా చూస్తే ఏపీలో 192 స్కిల్‌హబ్‌లు,27 స్కిల్ కాలేజ్ స్థాపించడం జరిగింది.2023-24 ఆర్థిక సంవత్సరంలో 21 రంగాల్లో 1.06లక్షల మంది అభ్యర్థులకు శిక్షణఇవ్వగా 95శాతం మంది ఉద్యోగ అవకాశాలు పొందారు. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి 201 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో వర్చువల్ ల్యాబ్‌లు,క్లాస్‌రూంలు ఏర్పాటు,14 పారిశ్రామిక శిక్షణా కేంద్రాల్లో పలు సంస్థల సహాయంతో అధునాతన యంత్రాలు, యంత్ర పరికరాలతో ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నా అన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి జెండర్,చైల్డ్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాం,జగనన్న అమ్మఒడి పథకం ద్వారా 43లక్షల 61వేల మంది మహిళలకు రూ.26,067కోట్లు అందించామన్నారు. ఈ పథకంవల్ల 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు 83లక్షలమంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 26లక్షల మందికి జీవనోపాధి భద్రత కల్పించడానికి రూ.14,129కోట్లు చెల్లించామన్నారు. జగనన్న పాలవెల్లువ పథకం కింద 3.60 లక్షల మంది మహిళలకు రూ.2,697 కోట్లు ఖర్చు చేసారన్నారు.స్త్రీ,పిల్లల భద్రతను పెంపొందించామన్నారు.దిశ మొబైల్ యాప్ దిశగా పెట్రోల్ వాహనాలతో పాటు 26 దిశ పోలీసు స్టేషన్లను ప్రారంభించామన్నారు. ప్రభుత్వానికి ముఖ్యమైన బాధ్యత ఏమిటంటే,ఇతరులు ఇప్పటికే చేస్తున్న పనులు చేయ్యడం,లేదా అవే పనులు కొంచెం మెరుగ్గా లేదా అధ్వాన్నంగా చెయ్యడంకాదు,కాని ఇప్పటివరకు ఎవ్వరు చేయని పనులను చెయ్యడం అని ప్రముఖ ఆర్థికవేత్త జెఎం కీన్స్ మాటలతో మా ప్రభుత్వం యొక్క కొన్ని ముఖ్యమైన వినూత్న కార్యక్రమాల ప్రభావం,వాటి సత్ఫలితాలను గౌరవ సభకు తెలియజేస్తున్నానన్నారు"యుఙ్ఞజా సుఖే సుఖినోస్తరా రామా! తదర్థ స్వార్థేషు పరేషు నియంతాణాం" అంటే పాలకుడు అనేవాడు తన ప్రజల ఆనందాన్ని,శ్రేయస్సును తన సొంత ఆనందం శ్రేయస్సు"ఈ విషయం దృష్టిలో ఉంచుకుని తమ ప్రయత్నం సాగిస్తున్నామన్నారు.ఇందులో సీఎం జగన్ ఆర్థికమంత్రి ప్రసంగం ఆద్యంతంవిన్నారు. ఒక దేశ యొక్కగొప్పదనం దానిపరిమాణంలో మాత్రమేకాదు,ఆ దేశప్రజల సంకల్పం, ఐక్యత,సత్తువ, క్రమశిక్షణ, పటిష్ఠమైన నాయకత్వం ఆ దేశాన్ని చరిత్రలో గౌరవ నీయమైన నిలుపుతుందని సింగపూర్ జాతిపితగా ప్రసిద్ధిగాంచిన లీ క్వాన్ యూ అన్నారు. మా ప్రభుత్వం రూ.20వేల కోట్ల వ్యయంతో నాలుగు పర్యావరణహిత ఓడరేవులు, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట,కాకినాడలో నిర్మించడం జరుగుతుంది.వీటి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంనాటికి 110 ఎంటీపీఏ అదనపు సామర్థ్యం సృష్టించడం ద్వారా 75వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మా ప్రభుత్వం రూ.3800 కోట్లు వ్యయంతో 10 ఫిషింగ్ హార్బర్‌లను జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్టణం, ఉప్పాడ, బుడగట్లపాలెం,కొత్తపట్నం,ఓడరేవు, బియ్యపుతిప్ప, మచిలీపట్టణంలో నిర్మిస్తోంద న్నారు. వీటిద్వారారూ.9వేలకోట్లు స్థూలవిలువ రూ.4.50 లక్షలటన్నుల చేపలు,రొయ్యలవేటద్వారా లక్షమందికిఉపాధి అవకాశాలు కల్పించ డ్డాయి.ఆయా అంశాలను ప్రస్తావించినప్పుడుఆయన ప్రసంగపాఠం పుస్తకంను పరిశీలించారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 166748
2nd Prize Rs.7000/- 36431
3rd Prize Rs.3500/-
01593 02942 06381 12556 12872
21702 31631 62457 66858 76352
4th Prize Rs.200/-
3264 3827 4503 4838 5033 6009 7137
9193 9336 9760
5th Prize Rs.100/-
0238 0710 1246 2712 3379 3928 5915
7450 8023 9285
6th Prize Rs.50/-
0110 1634 3922 5063 6181 7593 9119
0130 1873 3968 5182 6238 7646 9220
0427 1967 3994 5244 6293 7718 9259
0501 2016 3998 5395 6372 7901 9264
0847 2525 4050 5459 6413 7931 9517
0878 2542 4141 5569 6726 7951 9574
0920 2661 4175 5576 6934 8350 9625
0969 2985 4180 5629 6943 8416 9681
1267 3088 4288 5636 6958 8430 9772
1316 3119 4533 5645 7173 8541 9812
1326 3324 4648 5780 7205 8578
1366 3437 4691 5787 7437 8917
1370 3612 4863 5921 7483 9078
1388 3695 4867 5939 7551 9079
1585 3725 4985 6160 7560 9097

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 937827
2nd Prize Rs.7000/- 85398
3rd Prize Rs.3500/-
16957 21286 57715 63106 69052
79548 80558 84855 93686 93696
4th Prize Rs.200/-
0704 0802 1290 2650 3915 4283 6706
9776 9800 9838
5th Prize Rs.100/-
0575 1660 1822 2248 2689 4834 5884
8119 9322 9801
6th Prize Rs.50/-
0068 0847 1983 3577 5364 7500 9166
0107 0898 2001 3739 5456 7538 9168
0163 0925 2065 3989 5640 7644 9274
0165 0945 2185 4104 5740 7832 9279
0292 0953 2234 4135 6323 8076 9335
0295 0957 2830 4346 6489 8177 9344
0350 1135 2855 4385 6516 8201 9382
0361 1186 2881 4433 6599 8245 9405
0481 1282 3134 4572 6862 8276 9503
0488 1515 3327 4640 6935 8420 9547
0552 1554 3338 5018 7008 8533
0678 1647 3380 5061 7037 8795
0766 1745 3448 5126 7038 8859
0793 1918 3530 5128 7353 8956
0823 1950 3557 5313 7373 9068

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 374999
2nd Prize Rs.7000/- 34718
3rd Prize Rs.3500/-
10287 36585 37158 45530 47827
67009 72333 83037 84648 87638
4th Prize Rs.200/-
0389 1162 1528 2616 3572 3888 4012
6576 9188 9802
5th Prize Rs.100/-
0571 2083 2459 3097 6107 7246 9629
9799 9845 9850
6th Prize Rs.50/-
0050 1817 3702 5980 7012 8184 9221
0272 1849 3788 6000 7065 8185 9377
0438 2025 4157 6218 7145 8296 9397
0732 2149 4253 6265 7163 8304 9402
0743 2317 4294 6298 7366 8355 9591
0935 2482 4544 6310 7430 8507 9646
0955 2667 4571 6349 7649 8675 9696
1115 2895 4603 6363 7678 8825 9730
1210 2899 5094 6457 7711 8966 9788
1221 3056 5201 6461 7744 8987 9820
1380 3114 5337 6469 7859 9022
1504 3205 5339 6473 7912 9049
1578 3342 5375 6505 8003 9110
1717 3383 5450 6861 8077 9204
1796 3669 5738 6906 8168 9205

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 266126
2nd Prize Rs.7000/- 49545
3rd Prize Rs.3500/-
09485 11917 14731 15578 21570
28693 28970 47094 58676 66267
4th Prize Rs.200/-
1542 1686 3079 3749 5041 6220 6452
8219 8634 9492
5th Prize Rs.100/-
0523 0705 1641 1699 2206 3723 4167
4938 7232 8045
6th Prize Rs.50/-
0019 0936 2501 3649 5592 6983 8636
0021 1024 2631 3780 5597 7007 8657
0045 1048 2826 4207 5726 7096 8658
0180 1162 2869 4299 5822 7316 8744
0187 1209 2882 4503 5824 7334 9095
0202 1254 2896 4559 5859 7582 9158
0232 1567 2902 4777 5899 7593 9326
0302 1854 3005 4975 6146 7609 9339
0347 2038 3014 5058 6184 7670 9798
0497 2107 3114 5104 6225 7849 9960
0530 2131 3120 5113 6439 8145
0571 2303 3281 5397 6812 8340
0689 2352 3510 5419 6863 8359
0807 2455 3569 5444 6899 8437
0850 2475 3590 5529 6975 8531

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 812394
2nd Prize Rs.7000/- 52717
3rd Prize Rs.3500/-
09144 10620 34695 39030 64168
76535 78930 84096 92604 99245
4th Prize Rs.200/-
1347 2180 2462 3415 3735 5521 5899
7245 7667 8434
5th Prize Rs.100/-
1656 5317 6060 7088 7128 7690 7930
8001 8760 8991
6th Prize Rs.50/-
0001 1356 2834 4342 6090 7018 8825
0257 1368 2930 4639 6109 7032 8854
0329 1383 2961 4661 6123 7070 9092
0378 1390 3080 4730 6125 7328 9145
0560 1405 3238 4741 6260 7533 9394
0627 1457 3331 4980 6297 7545 9474
0704 1861 3368 4990 6436 7567 9659
0913 1955 3491 5102 6471 7774 9719
0997 2168 3537 5507 6537 7883 9818
1008 2278 3635 5535 6571 7901 9880
1051 2299 3640 5616 6641 8004
1120 2326 3743 5706 6683 8541
1164 2534 3941 5813 6742 8616
1190 2766 4153 5840 6823 8688
1298 2780 4338 5949 6886 8790

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 719302
2nd Prize Rs.7000/- 70759
3rd Prize Rs.3500/-
02598 05847 26832 33011 42419
63978 83320 83422 86548 95640
4th Prize Rs.200/-
0442 3396 6738 7442 7888 8230 8550
8796 9011 9510
5th Prize Rs.100/-
0433 2107 2739 2907 5098 5918 7601
8904 8918 9764
6th Prize Rs.50/-
0231 1156 2611 3810 5658 7417 9075
0291 1247 2633 3812 5743 7464 9303
0383 1433 2650 3897 5857 7478 9310
0411 1784 2722 3911 5863 7514 9399
0603 1935 2779 4013 5979 7723 9433
0605 2099 2892 4342 6002 7828 9485
0618 2141 3052 4483 6078 7978 9616
0677 2170 3118 4678 6093 8268 9698
0693 2383 3287 4776 6547 8475 9855
0704 2392 3304 4814 6889 8524 9999
0779 2446 3393 5075 6952 8536
0954 2526 3432 5078 7198 8540
0955 2547 3520 5297 7205 8778
0965 2582 3585 5330 7238 8866
0992 2610 3733 5365 7405 9033

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 441226
2nd Prize Rs.7000/- 32192
3rd Prize Rs.3500/-
05259 09444 22240 23518 35941
51992 62900 72335 79019 94316
4th Prize Rs.200/-
2649 3560 5080 6675 6678 7766 8089
8598 8945 9098
5th Prize Rs.100/-
0944 3359 4013 4899 5072 6532 6778
7500 8357 8777
6th Prize Rs.50/-
0098 1552 2897 4469 6015 7836 9082
0140 1609 2940 4481 6162 7950 9306
0174 1617 3194 4919 6396 8076 9492
0389 1619 3313 4948 6622 8126 9545
0420 1637 3366 5198 6635 8137 9615
0607 1830 3419 5222 6839 8256 9628
0754 2190 3434 5370 6905 8267 9713
0884 2230 3448 5475 6940 8306 9742
0991 2286 3620 5510 6943 8499 9799
1017 2730 3706 5645 6997 8595 9935
1198 2738 3939 5657 7308 8661
1317 2814 3951 5724 7319 8733
1494 2824 3959 5765 7497 8750
1495 2870 4361 5909 7541 8752
1538 2889 4419 6000 7555 8819

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 546321
2nd Prize Rs.7000/- 38380
3rd Prize Rs.3500/-
33795 39291 39899 58031 59800
65767 80887 92781 94016 94322
4th Prize Rs.200/-
0340 0387 1205 1774 3058 4652 6412
6505 8102 8515
5th Prize Rs.100/-
0135 1373 1406 2181 5665 6618 7038
8301 9372 9487
6th Prize Rs.50/-
0057 1744 3550 4927 6439 7855 9345
0112 1833 3571 5093 6537 7928 9506
0154 1907 3625 5124 6688 8189 9516
0566 1982 3662 5187 6695 8451 9549
0643 2021 3705 5259 6806 8476 9640
0685 2040 3782 5381 6815 8531 9702
0869 2097 3825 5535 6869 8545 9721
1051 2140 3842 5680 6982 8620 9760
1370 2145 3869 5816 7028 8750 9820
1565 2419 4387 5821 7137 9009 9898
1575 2906 4608 5985 7304 9053
1604 3099 4670 6078 7327 9086
1663 3209 4857 6320 7463 9101
1681 3319 4869 6351 7711 9136
1704 3409 4924 6393 7718 9141

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 633743
2nd Prize Rs.7000/- 22666
3rd Prize Rs.3500/-
00629 10383 16454 22995 34814
55210 62125 78225 88573 91806
4th Prize Rs.200/-
1565 2126 4400 4923 7233 8144 9307
9442 9877 9950
5th Prize Rs.100/-
1100 1702 2131 5837 6385 6400 6516
6818 9156 9176
6th Prize Rs.50/-
0436 1873 3390 4946 6006 6964 8712
0532 1895 3424 4962 6023 7109 8892
0639 1931 3538 4966 6042 7300 8945
0652 2260 3691 5127 6052 7509 8960
0791 2272 3729 5153 6222 7538 9075
0889 2297 3802 5218 6224 7832 9263
1035 2309 3910 5226 6327 8040 9320
1167 2731 4022 5227 6426 8081 9559
1235 2755 4241 5372 6456 8189 9719
1590 2857 4258 5400 6525 8198 9865
1617 3023 4264 5533 6535 8245
1652 3054 4322 5600 6661 8281
1705 3164 4741 5697 6680 8300
1767 3190 4882 5755 6804 8383
1864 3255 4938 5767 6904 8423

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 774690
2nd Prize Rs.7000/- 62407
3rd Prize Rs.3500/-
25533 35826 42789 53078 54887
57256 58557 64192 92649 93542
4th Prize Rs.200/-
2125 3308 5731 6196 6626 6831 8641
8755 8834 9365
5th Prize Rs.100/-
1858 3036 3134 3869 5438 7108 7251
8364 9276 9873
6th Prize Rs.50/-
0130 2322 3779 5294 6981 8676 9169
0466 2346 3873 5472 7339 8688 9184
0607 2412 3874 5532 7368 8693 9237
0776 2448 3943 5539 7608 8705 9464
0894 2669 4048 5676 7675 8727 9554
1106 2877 4151 5775 7804 8758 9567
1241 2978 4176 5807 7889 8819 9600
1399 2992 4409 5869 8072 8845 9671
1424 3167 4638 5958 8202 8855 9747
1485 3312 4769 5981 8427 8884 9852
1651 3365 4795 6068 8458 8909
1800 3401 5159 6339 8506 8921
1980 3567 5229 6570 8595 8939
1986 3571 5231 6745 8613 9010
2070 3580 5253 6869 8621 9123

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 913901
2nd Prize Rs.7000/- 79370
3rd Prize Rs.3500/-
13537 24730 35810 46339 46649
57289 68291 81200 81851 92507
4th Prize Rs.200/-
0195 1054 2239 2478 3006 3909 4398
5457 8886 9877
5th Prize Rs.100/-
3178 3608 4660 5489 6536 7411 8954
9484 9532 9549
6th Prize Rs.50/-
0003 1420 3111 4367 6191 7207 9057
0280 1547 3118 4382 6202 7233 9278
0385 1579 3191 4401 6346 7305 9441
0451 2292 3353 4415 6476 7374 9539
0520 2319 3493 4612 6587 7588 9714
0573 2547 3536 4920 6688 7606 9717
0603 2565 3656 5176 6718 7663 9742
0846 2595 3736 5410 6844 7693 9899
0957 2787 3810 5663 6859 8051 9935
1007 2891 3846 5814 6907 8095 9941
1058 2922 3970 5958 7005 8255
1169 2924 4035 6008 7025 8621
1284 2926 4076 6046 7098 8704
1318 3024 4145 6123 7178 8847
1386 3057 4183 6176 7203 8969

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 612984
2nd Prize Rs.7000/- 56682
3rd Prize Rs.3500/-
12891 23865 34190 45658 56497
67502 78991 89122 91109 91371
4th Prize Rs.200/-
0815 2310 2867 5697 6383 6416 7229
7772 9708 9868
5th Prize Rs.100/-
0159 1180 2704 3242 3299 4900 5196
5220 6699 7322
6th Prize Rs.50/-
0320 1338 2889 4838 6557 7835 8953
0416 1391 3188 4915 6574 7883 9049
0453 1416 3340 5134 6738 7967 9155
0476 1480 3435 5187 6781 8254 9259
0496 1552 3655 5223 6913 8310 9318
0504 1569 3857 5374 6998 8391 9445
0533 1595 3899 5534 7209 8439 9486
0743 1744 4178 5557 7328 8470 9547
0762 1906 4263 5714 7338 8498 9807
0763 1976 4374 5771 7420 8543 9840
1010 2068 4398 5779 7455 8560
1036 2162 4401 5804 7626 8566
1061 2173 4706 6072 7665 8634
1111 2287 4741 6271 7680 8730
1238 2544 4826 6303 7777 8911

# సస్పెన్షన్

>> తెలిపింది. అనంతరం స్పీకర్ ఆఫీసు లోకి చొచ్చుకు వెళ్లేందుకు టిడిపి ఎంఎల్‌ఏలు ప్రయత్నం చేయగా మార్షల్స్ అడ్డుకున్నారు. స్పీకర్ ఆఫీస్ ముందు సస్పెండ్ అయిన టిడిపి ఎంఎల్‌ఏలు నినాదాలు చేశారు.దీంతో ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, నిమ్మల రాయానాయుడు, ఏలూరి సాంబశివరావు, డోలా బాలవీరాంజనేయ స్వామిని సస్పెండ్ చేయాలని సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పీకర్ తమ్మినేని సీతారామ్‌కు సూచించారు. అనంతరం రాష్ట్రంలోని బీసీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. బడ్జెజ్ సెషన్‌లో భాగంగా బుధవారం అసెంబ్లీలో ఆయన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

# డిఎస్సీ నోటిఫికేషన్

>> దని.. ఆ వెంటనే ఏప్రిల్ 2వ తేదీన ఫైనల్ కీ విడుదల చేస్తామని చెప్పారాయన. ఏప్రిల్ 7వ తేదీన డిఎస్సీ ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.టెట్ ప్రక్రియ ఇలా ఉంటుంది. ఈ నెల 8వ తేదీ నుంచి టెట్ ప్రక్రియ (నోటిఫికేషన్‌తో) ప్రారంభం అవుతుంది. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీల్లో వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి. 19వ తేదీన ఆన్‌లైన్ మాక్ టెస్ట్ రాసేందుకు అభ్యర్థులకు వీలు కల్పిస్తారు. 23వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 27వ తేదీ నుంచి మార్చి 9వ తేదీ లోపు రెండు సెషన్స్‌లో టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ప్రాథమిక కీ మార్చి 10వ తేదీన. కీ పై అభ్యంతరాల స్వీకరణ 11వ తేదీ దాకా ఉంటుంది. ఫైనల్ కీ మార్చి 13వ తేదీన రిలీజ్ చేస్తారు. మార్చి 14వ తేదీన టెట్ తుదిఫలితాలు వెలువడతాయి. వేరే రాష్ట్రాల్లో ఉంటున్న ఎపికి చెందిన వారి కోసం కూడా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎపి విద్యాశాఖ మంత్రి బొత్స తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని మంత్రి బొత్సా సత్యనారాయణ వెల్లడించారు.

# గెలుపు ఖాయం

>> పేటలో అన్నమాచార్య యూనివర్శిటీ, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలలో గోదావరి గ్లోబల్ యూనివర్శిటీ,కాకినాడ జిల్లా సూరంపాలెంలో ఆదిత్య యూనివర్శిటీల ఏర్పాటుకు ఆమోదం, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఈ నెల 5న ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నరన ప్రసంగానికి ఆమోదం మంత్రిమండలిలో చేసారు. ఈ సందర్భంగా మనం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుకు అనుగుణంగా ఓటాన్ అకౌంట్‌ను రూపొందించినందుకు బుగ్గనను సమావేశంలో సీఎం జగన్ అభినందించారు. చరిత్రలో ఎన్నికలమేనిఫెస్టోటను పవిత్ర గ్రంథంలా భావించి అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. ఓటాన్ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒకే ఒక్కపార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కోవిడ్ లేకపోయి ఉంటే అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో చేసే వాళ్లం అన్నారు,



బుధవారం రూర్కేలాలో భారత్ జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# రద్దుపై పరిశీలిస్తున్నాం

>> ఉన్నవారికిచ్చే వ్యక్తిని అని అన్నారు. ప్రజా ధనాన్ని పదిలంగా ఇస్తానని అన్నారు. అవసరం అయితే పదిరూపాయలు అధికంగా అందిస్తాం తప్ప, ఇపుడున్న ఏ పథకాన్ని నిలిపేది లేదని తెలిపారు.. ఇటీవల వివిధ ప్రమాదాల్లో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు పార్టీ నుంచి బీమా సాయాన్ని బుధవారం సాయంత్రం ఇక్కడి జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన అందజేశారు.. ఈసందర్భంగా పవన్ మాట్లాడారు.. తమ స్వయం శక్తితో దేశానికి ఆదర్శంగా నిలిచిన డ్వాక్రా మహిళలకు రుణాలు రద్దు చేసి ప్రోత్సహించే విషయం కచ్చితంగా మా దృష్టిలో ఉందన్నారు. డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయన్నారు. రుణాల విషయంలో వారి సమమస్యలు తెలుసుకున్నామన్నారు. జనసేన-టిడిపి ప్రభుత్వంలో మాఫీ చేసే అంశాన్ని అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.. రద్దు దిశగా సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి సాయం చేయటానికి ప్రతిసారి అధికారం అవసరం లేదని, అయితే జనసేన పార్టీ చేస్తున్న మానవతా సాయానికి అధికారం తోడయితే రాష్ట్రంలోని ప్రతిఒక్కరిని ఆపదలో ఆదుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు.
సినిమాలు చేసిన నా కష్టార్జితాన్ని పార్టీ కోసం వెచ్చిస్తున్నానని, కష్టంలో ఉన్న జనసేన కుటుంబంలోని సభ్యులకు అండగా నిలవటం బాధ్యతగా భావిస్తానని అన్నారు. కేవలం ఆర్థిక సహాయం కాకుండా త్వరలోనే క్రియాశీలక సభ్యుల పిల్లలకు కూడా ప్రత్యేకంగా ఒక నిధి ఏర్పాటు చేసి వారి చదువుల కోసం ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆలోచన చేస్తున్నామని తెలిపారు.. ఆశయం కోసం పనిచేసే జనసైనికులు అనుకోని ప్రమాదంలో మృతిచెందతే మొదటి తల్లడిల్లిపోయేది తానేనని పవన్ అన్నారు.చాలా సార్లు వ్యక్తిగతంగా వారికి సహాయం అందించామని తెలిపారు. అయితే దీన్ని వ్యవస్థీకృతం చేసి అందరికీ బీమా కల్పించటం ద్వారా అందరికీ సాయం అందుతున్న ఆలోచనతో రాజకీయ పార్టీగా గుర్తింపు సాధించటం గర్వకారణంగా ఉందన్నారు.. మార్చి చివరి నాటికి క్రియాశీలక సభ్యుల బీమా గడువు తీరిపోతుందని, వెంటనే అన్ని బీమాలను రెన్యూవల్ చేయాల్సి ఉందన్నారు.
అయితే ఆ సమయానికి జనసైనికులు, వీర మహిళలు, క్రియాశీలక కార్యకర్తలు, వలంటీర్లు, నాయకులు అంతా ఎన్నికల హడావుడిలో ఉంటారని బీమా రెన్యూవల్ 3 నెలలకు పొడిగించామని అన్నారు. దానికి సంబంధించిన సొమ్మును నా వ్యక్తిగత సంపాదన నుంచే రూ.3.5 కోట్లు చెల్లించామని తెలిపారు.. పార్టీకోసం నిరంతరం కష్టపడే కార్యకర్తల కోసం వారి భద్రత కోసం నిరంతరం ప్రాధాన్యం ఇస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి పార్టీ గెలుపులో ప్రతిఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కోరుతున్నానని పవన్ అన్నారు.

# హైదరాబాద్‌లో కొత్తగా డ్రోన్ పోర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి7:** ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎన్.ఎన్.రెడ్డి,ఎన్.ఆర్.ఎస్సీ డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బాబు భేటీ!

>>లేఖలో పేర్కొందఇ. కాగా 8న సెలక్షన్ కమిటీ సమావేశం ఉందని మూడు రోజులకుముందుగానే సమాచారం ఇవ్వడంపై చంద్రబాబు అభ్యతరం తెలిపారు. కనీసం రెండువారాల ముందుగా సమాచారం ఇవ్వాలని లేఖ ద్వారా చంద్రబాబు బదులిచ్చారు. అంతేకాకుండా కమిషనర్ల పోస్టులకు దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు కూడ ఇవ్వాలని కోరారు.

# బడ్జెట్‌లో సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్(మధ్యాంతర ఆర్థిక ప్రణాళిక)ను ప్రవేశపెట్టింది.ఈ బడ్జెట్ ప్రవేశపెట్టింది.ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది.ఆయా రంగాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది
ఆయా సంక్షేమ రంగాల వారిగా గమనిస్తే ఏడు అంశాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది. సుపరిపాలన,సామర్ధ ఆంధ్ర, మన మహిళా మహరాణుల ఆంధ్ర, సంపన్నుల ఆంధ్ర, సంక్షేమ ఆంధ్ర, భూభద్ర ఆంధ్ర,అన్నపూర్ణ ఆంధ్ర అనే దిశలో బడ్జెట్‌కు రూపకల్పన చేసారు,.

- 93వేల అటవీ భూములు సాగు రైతులతో సహా మొత్తం 53లక్షల 50 వేల రైతుల ఖాతాల్లో 33,300 కోట్లు జమ
- డాక్టర్ వైఎస్ఆర్ ఉచిత పంటల భీమా పథకంక్రింద 54లక్షల55వేల మంది రైతుల ఖాతాల్లో 7,802 కోట్లు భీమా
- వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాల క్రింద 73 లక్షల 88 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 1,836 కోట్లు జమ
- 10,778 వైఎస్ఆర్ రైతు భరోసాకేంద్రాలు, ఉచిత వ్యవసాయ విద్యుత్‌పై రూ.37, 374 కోట్లు సబ్సిడీ
- 3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాట3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేశాం
- ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద పంట నష్టపోయిన 22.65 లక్షల మంది రైతులకు 1,977 కోట్లు అందించాం. మరో 1200 కోట్లు ఈ నెలలో అందించబోతున్నాం.127 కొత్త వైఎస్ఆర్ వ్యవసాయ పరీక్షా కేంద్రాల ఏర్పాటు.
- ఉద్యాన వన రంగం లోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా 4,363 కోట్లు
- జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ సహకారంతో 365 కోట్ల రూపాయల పెట్టుబడితో చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ చేశాం.,340 సంచార పశు వైద్యశాలల సేవలను అందుబాటులోకి తెచ్చాం.
- వైఎస్ఆర్ మత్స్యకార భరోసా క్రింద 2 లక్షల43 వేల మంది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని 4వేల నుండి 10 వేలకు పెంచాం.
- 20,034 మత్స్యకారుల పడవలకు వాడే డీజిల్,ఆయిల్‌పై సబ్సిడీని పెంచాం.10 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం చేపట్టాం.2వేల ఫిష్ ఆంధ్రా రిటైల్ దుకాణాలు
- వైఎస్ఆర్ పెన్షన్‌ను మూడువేలకు పెంచాం.66.35 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం.పెన్షన్లకు ఐదేళ్ళలో 84,731 కోట్లు ఖర్చు చేశాం
- 9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు.
- ఇబిసి నేస్తం క్రింద రూ.1257కోట్లు పంపిణీ.కళ్యాణ్‌మస్తు,షాదీ తోఫా క్రింద రూ.350 కోట్ల పంపిణీ,
- కాపు నేస్తంక్రింద రూ.39.247కోట్ల పంపిణీ.నేతన్న నేస్తంక్రింద రూ.983 కోట్లు.
- జగనన్న తోడు క్రింద రూ.3374 కోట్లు.జగనన్న చేదోడు క్రింద రూ.1268 కోట్లు.
- వాహన మిత్ర క్రింద రూ.1305 కోట్లు.బీసీ సంక్షేమం కోసం రూ.71,170 కోట్లు ఖర్చు.బీసీలకు 56 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు
- ఉద్యాన వన రంగం లోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా రూ.4,363 కోట్లు
- 9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు.ఈబీసీ నేస్తం క్రింద రూ.1257 కోట్లు పంపిణీ.
- కళ్యాణ్‌మస్తు,షాదీతోఫా క్రింద రూ.350 కోట్ల పంపిణీ,కాపు నేస్తంక్రింద రూ.39. 247 కోట్ల పంపిణీ.
- నేతన్న నేస్తం క్రింద రూ.983 కోట్లు.జగనన్న తోడు క్రింద రూ.3374 కోట్లు. జగనన్న చేదోడు క్రింద రూ.1268 కోట్లు.వాహన మిత్ర క్రింద రూ.1305 కోట్లు.
- బిసి సంక్షేమం కోసం రూ.71,170 కోట్లు ఖర్చు.బీసీలకు 56 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు

## వారం - వర్జ్యం

తేది : 08-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
త్రయోదశి ఉ.11.18 ఉత్తరాషాఢ రా.2.13
వ.ఉ.11.49-1.15
దు.ఉ.10.35-11.21
2) మ.3.10-3.56 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.7.40-8.30
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ప్రతి విషయాన్ని పోటీగా తీసుకొని స్ఫూర్తితో పూర్తి చేయగలుగుతారు. ధనలాభం.

**వృషభం :** కఠినమైన నిర్ణయాలు తీసుకుని వాటిని అమలు పరుస్తారు. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**మిథునం :** కుటుంబంలో అందరితోనూ మీ సంబంధ బాంధవ్యాలు మరింత బలపడతాయి.

**కర్కాటకం :** నూతనమైన అవకాశాలు కలిసి వస్తాయి. ఆనందోత్సాహాలు కలిగి ఉంటారు.

**సింహం :** వృత్తి వ్యాపారాలలో మీదే పై చేయిగా ఉంటుంది. శుభ ఆహ్వానాలు అందుతాయి.

**కన్య :** ఆర్థిక విషయాలు లాభసాటిగా ఉంటాయి. రావలసిన ఋణాలు చేతికంది వస్తాయి.

**తుల :** మీ ప్రమేయం లేకుండానే కొన్ని శుభఫలితాలు చేతికందుతాయి. అధికంగా శ్రమిస్తారు.

**వృశ్చికం :** భూమి కొనుగోలు వ్యవహారం సానుకూల పడుతుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు :** నిత్యవసర వస్తువుల కొనుగోలుకు అధికంగా ఖర్చు చేస్తారు. ఓర్పు కలిగి ఉంటారు.

**మకరం :** అవసరాలకు సరిపడా ధనాన్ని సముపార్జించుకో గలుగుతారు. దైవదర్శనం.

**కుంభం :** వివాహాది శుభకార్య చర్చలు సానుకూల ఫలితాలనిస్తాయి. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**మీనం :** అప్పు-కావు అనుకున్న మొండి వ్యవహారాలలో ఒక కదలికను తీసుకు రాగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రిగ్గింగులు చేసే సంస్కృతి చంద్రబాబుది

- ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**విజయవాడ.ఫి బ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీల ఓట్లను హరించి రిగ్గింగులు చేసే సంస్కృతి చంద్రబాబుదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి వ్యాఖ్యానించారు. ఆయన బుధవారం అసెంబ్లీ ప్రాంగణంలో నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ఏనాడైనా బలహీనవర్గాలని ఇంటికి పిలిపించి గుక్కెడు నీళ్ళయినా చంద్రబాబు ఇచ్చాడా ?,ఓట్ల మీద ఉన్న ప్రేమ పేదల మీద బాబుకు లేదన్నారు.బడుగు,బలహీన వర్గాలను రాజ్యాధికారం వైపు సీఎం జగన్ నడిపిస్తున్నారన్నారు. అహంకారంతో,అక్కసుతో ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఏ పార్టీకి అధ్యక్షుడో అర్థం కావడం లేదన్నారు. చంద్రబాబు మాట,మాటకి నన్ను ఉద్దేశించి మాట్లాడారు,బానిసని విమర్శిస్తున్నారు. చంద్ర బాబు దళితులు అంటే వ్యతిరేకం అన్నారు.నా శాఖలో నేను ఏ విధంగా పనిచేసానో ప్రజలకు తెలుసునన్నారు.ఇప్పటి వరకు నేను ఎవరికి తలవంచలేదు.అవినీతి గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకి లేదు.ఎస్సీల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు అసలు లేదన్నారు. ఉపముఖ్యమంత్రిగా సీఎం జగన్ నాకు అవకాశం కల్పించారు.నా జీవితంలో నేను పేదవారికి సేవ చేసే అవకాశం లభించింది. చంద్రబాబు పెద్దిరెడ్డిని దోపిడీ చేసారంటున్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌ను, చిత్తూరులో పెద్దిరెడ్డిని వీరు ఏమీ చేయలేరన్నారు. అందుకే ఆరోపణలు చేస్తున్నారన్నారు.గతంలో హెరిటేజ్ వాహనంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ జరిగింది వాస్తవం కాదా?,హైదారాబాద్‌లో రూ.100కోట్లు ప్యాలస్ కట్టుకున్నది ఎవరు?, ఒక దళిత నియోజకవర్గానికి ఏం చేసారో చెప్పాలన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా చిత్తూరు జిల్లాకు ఏం చేసారో చెప్పాలన్నారు. చంద్రబాబుతో పనిచేసేవారు అంతా అభివృద్ధి నిరోధకులు అన్నారు.

# విరాళాలు వెనక్కి ఇచ్చేస్తున్న పవన్



## టిక్కెట్లకోసం వచ్చే విరాళాలకు జనసేన తిరస్కృతి

**విజయవాడ.,ఫి బ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు ఎన్నికల్లో పోటీ చేయాలంటే డబ్బు ఖర్చు చేసే పరిస్థితి ఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొణిదెల అన్నారు.ఇప్పుడు ఎందుకో మరి పార్టీకి పలువురు నాయకులు ఇచ్చిన భారీ విరాళాల చెక్కులను వెనక్కితిప్పి పంపిస్తున్నారు.ఎన్నికల సమయంలో ఆయన .ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పలువురి ఆశ్చర్యపరుస్తుంది.ఇలా విరాళాలు ఇచ్చిన వారంతా ఎదో ఆశించే తమ వద్దకు వస్తున్నారని పవన్ భావిస్తున్నారంటున్నారు.ఇటువంటి వారు తమకు ఫలానా సీటు కావాలంటే ఇవ్వలేమని, వారితో ముందే తెగ తెంపు చేసుకోవడం మంచిదని ఆయన భావిస్తున్నారంటున్నారు. తమకు విరాళంగా వచ్చిన డబ్బులన కూడ నమ్ముకున్న నాయకుల కోసం వెనక్కి ఇచ్చేస్తున్నారు ప్రజలు, పార్టీ శ్రేణులు,సీటు ఆశించని ప్రముఖుల నుండి మాత్రమే విరాళాలు తీసుకోవాలని జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశించినట్లు తెలుస్తోంది. జనసేనాని పవన్‌కళ్యాణ్.రాజకీయ పార్టీకు కార్పొరేట్ సంస్థలు,వ్యాపారులు విరాళాలు ఇస్తుంటారు. జనసేన పార్టీకి కూడ కొందరు విరాళాలు ఇచ్చారు. అందుకు వాళ్ళు వెంటనే ప్రతిఫలం ఆశించారట.ఎన్నికల వేళ ఇలా విరాళాలు ఇచ్చినట్లే ఇచ్చి ఫలానా సీటు కావాలంటూ కోరుతున్నారట.ఇలా విరాళాల పేరిట సీట్ల కొనుగోలుకు ప్రయత్నిస్తున్న వారిపై జనసేన అధ్యక్షులు పవన్ కల్యాన్ సీరియస్ అయ్యారు. టికెట్ అడిగే వారి చెక్కులను వెంటనే వెనక్కి పంపాలని ఆయన ఆదేశించినట్లు సమాచారం.ప్రజల మధ్యన లేకుండా డబ్బులతో వచ్చి టికెట్ కావాలని అడిగిన ఆశావహులకు పవన్ గట్టిగానే షాకిస్తున్నారంటున్నారు.జ. ఇప్పటికే జనసేన పార్టీకి ఆశావహులు ఇచ్చే విరాళాలను తీసుకోవద్దని వవన్ ఆదేశించారట. అలాగే ఇప్పటికే విరాళాలు ఇచ్చి సీట్లు కోరుతున్న వారి డబ్బులను వెనక్కి ఇచ్చేయాలని పార్టీ వ్యవహారాలు చూసుకునేవారికి పవన్ ఆదేశించారు. దీంతో నిన్న ఒక్కరోజే ఏడు చెక ఉ్కలను జనసేన వెనక్కి పంపినట్లు తెలుస్తోంది. సీటు ఆశిస్తున్న మరికొందరు ఇచ్చిన విరాళాలను కూడ వెనక్కి ఇచ్చేందుకు జనసేన పార్టీ సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బీహార్ ఎమ్మెల్యేలు



మల్లన్నను దర్శించుకున్న బీహార్ ఎమ్మెల్యేలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి07,ప్రభాతవార్త** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంను బుదువారంనాడు బీహార్ ఏమ్మెల్యేలు 22 మంది శ్రీశైలం మల్లన్న క్షేత్రంకు చేరుకున్నారు.వారికి ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఏమ్మెల్యేలు శ్రీస్వామిఅమ్మవారి ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం వారికి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధశీర్వాచనాలు వల్లించగా, అర్చకస్వాములు తీర్ధప్రసాదాలు అందజేసారు. అనంతరం వారికి ఆలయ ఆధికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసారు.బీహార్ ఏమ్మెల్యేలతో పాటు తెలంగాణా రాష్ట్రం అచ్చంపేట ఏమ్మెల్యే వంశీకృష్ణ ఉన్నారు.




# వ్యాయామంతోనే ఆరోగ్యం

## -అర్చకులు ఆరోగ్యనియమాలపై అవగాహన పెంచుకోవాలి

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య శాస్త్రంలో వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఉందని, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వ్యాయామం, యోగా, ధ్యానం చేయాలని టిటిడి శ్రీవేంకటేశ్వర ఆయుర్వేదవైద్యనిపుణుడ ు డాక్టర్ పి.మురళీకృష్ణ తెలిపారు. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగేందుకు యోగా ఉపకరిస్తుం దన్నారు. టిటిడి ఆలయాల్లో పనిచేస్తున్న అర్చ కులకు తిరుపతిలోని శ్వేత ఆధ్వర్యంలో ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న పున:శ్చరణ తరగతులు బుధవారం కొనసాగాయి. ఈ సందర్భంగా టిటిడి శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద వైద్య నిపుణుడు డాక్టర్ పి.మురళీకృష్ణ మాట్లా డుతూ మన ఆరోగ్యం మనచేతుల్లోనే అనే అంశంపై అర్చకులకు చక్కటి మెళకువలు, యోగా,ధ్యానంపై వివరించారు.

# బాలరాముడి దర్శనానికి ఆర్టీసి ప్రత్యేక బస్సులు!

**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** అయోధ్య బాలరాముడి దర్శనం కోసం దేశం నలుమూలలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల నుంచి విమానాలు, రైళ్లు అందుబాటులో ఉన్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రామ్‌లల్లా దర్శనానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతోంది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు ఆర్టీసీ డిపో ఆధ్యాత్మిక క్షేత్రాలు సందర్శించే భక్తుల కోసం కొత్తగా రెండు ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేసింది. అందులో ఒక సర్వీసు అయోధ్య మీదుగా కాశీకి, మరోక సర్వీసు అయోధ్య శివకాశి యాత్ర ఇప్పటికే ఫిబ్రవరి 5న అయోధ్య మీదుగా కాశీకి కొవ్వూరు డిపో నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి వెళ్లింది. యాత్రలో భువనేశ్వర్‌లోని లింగరాజు ఆలయం, పూరి జగన్నాథ స్వామి ఆలయం, కోణార్క్‌లోని సూర్య ఆలయం, జాజిపూర్ గిరిజా దేవి శక్తిపీఠం, ప్రయాగ త్రివేణి సంగమం, నైమిశారణ్యం సుదర్శన చక్ర తీర్థం గోమతి నది, లలితా దేవి శక్తిపీఠం, అయోధ్య, సరయు నది, వారణాసి విశ్వనాథ ఆలయం, గంగా నది, గయా మాంగళ్య గౌరీ శక్తిపీఠం, శిరోగయ అరసవెల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం, శ్రీకూర్మం విష్ణుమూర్తి ఆలయం, అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం దర్శనాలు అనంతరం ఫిబ్రవరి 15న కొవ్వూరు చేరుతుంది. ఇందుకోసం ఒక్కొక్క ప్రయాణికుడికి టికెట్ ధర 11,500 రూపాయలుగా ఆర్టీసీ నిర్ణయించింది. ఇక రెండో సర్వీసు అయోధ్య శివకాశి యాత్ర ఫిబ్రవరి 10వ తేదీ మధ్యాహ్నం కొవ్వూరు నుంచి బయలుదేరుతుంది. ఈ యాత్ర సుమారు 13 రోజులు పాటు కొనసాగుతుంది. ఇందుకోసం కోసం ఒక్కొక్క ప్రయాణికుడికి టికెట్ ధర 13,500 రూపాయలుగా నిర్ణయించింది. అయితే కాశీ వరకు పాత సర్వీస్ మాదిరిగానే చేరుకుంటుంది తిరిగి వచ్చే క్రమంలో చిత్రకూట్ సతీ అనసూయ స్తలి, సత్య మహర్షి ఆశ్రమం, ఉజ్జయిని శక్తిపీఠం, మహకాళ్శేర స్వామి ఆలయం, బాసర సరస్వతి దేవి ఆలయం, ధర్మపురి యోగ నరసింహస్వామి ఆలయం, కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయం, యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, వరంగల్ వేయి స్తంభాల గుడి మీదుగా మీదుగా కొవ్వూరు చేరుకుంటుంది. అంతేకాకుండా నవశైవ క్షేత్ర దర్శనీ పేరుతో మంత్రాలయం, అలంపురం మహానంది, యాగంటి, బనగానపల్లె, శ్రీశైలం, తిరుపురాంతకం, కోటప్పకొండ విజయవాడ క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశారు. వాటికి టిక్కెట్లు ధర 3200 రూపాయలుగా నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం.367 టు 369/టిఓ/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 02.02.2024
కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్ డివిజన్, భీమవరం పరిధిలోని 3 పనులకు అంచనా విలువ: రూ.40.00 లక్షలకు టెండర్లు కోరడమైనది. టెండరు తీసుకొను ఆఖరి తేది: 15.02.2024, మ.3.00గం. వరకు. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్: 9441148974.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, ఆర్.డబ్ల్యూ.ఎస్ & ఎస్, డివిజన్, భీమవరం.
DIPR.No. 12840/CL/Advt/1/1/2022-23 తేది: 07.02.2024

# చంద్రబాబు డర్టీ పొలిటీషియన్ : మంత్రి ఆర్కే రోజా



**విజయవాడ ఫిబ్రవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ దేశంలోనే చంద్రబాబు డర్టీ పొలిటీషియన్ అని మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. ఆమె బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. ప్రధాని మోదీ తల్లి, భార్యని తిట్టిన వ్యక్తి చంద్రబాబు, మోదీని తిట్టి, నల్ల జెండాలు ఎగురవేశాడు. మళ్ళీ ఇప్పుడు మోదీ కాళ్ళు పట్టుకోవడానికి సిద్ధపడ్డాడు. మోదీని దేశంలో లేకుండా చేస్తానని చంద్రబాబు గతంలో అన్నాడు. అమిత్ షాపై తిరుమలలో చంద్రబాబు రాళ్లు వేయించాడు. ఇప్పుడు అమిత్ షా కాళ్ళు పట్టుకుంటున్నారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు కాళ్ళు పట్టుకోవడానికి తన కొడుకు లోకేష్‌ను పంపాడు. ఇప్పుడు చంద్రబాబుతో కలిస్తే బీజేపీకే నష్టం అని రోజా దుయ్యబట్టారు. చంద్రబాబుకు ఒక విధానం,సిద్ధాంతం లేవన్నారు. విజన్ అంటూ జనాన్ని మోసగించాడన్నారు. ఈ విజన్ అనే పదాన్ని ఆమన మరో మహానేత నుంచి కాపీ కొట్టాడన్నారు. ఆయన పరోక్షంగా ఏ జాతీయ పార్టీ పొత్తులో ఉన్నారో అందరికి తెలుసునన్నారు.అవసరాల కోసం బీజేపీ ప్రాపకానికి నానా యాతన పడుతున్నారన్నారు.చంద్రబాబు ఎవ్వరి కాళ్ళు పట్టుకుని ఎన్నికల బరిలోకి వచ్చినా గెలుపు తమ పార్టీదేనన్నారు.

# శ్రీకాళహస్తిలో ఎన్నికల సందడి

## పోటీల్లో భర్తలు, ప్రచారాల్లో భార్యలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తికి త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలు రసవత్తరంగా మారాయి.ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ తేదులు ప్రకటించలేదు.అప్పుడే పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రచారాల సందడి చోటు చేసుకుంది. అధికార ప్రధాన ప్రతిపక్ష పార్టీల తరపున పోటీ చేసే నాయకుల సతీమణులు ప్రచారాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఎన్నికల కమిషన్ తేదులు ప్రకటించలేదు. వివిధ రాజకీయ పార్టీలు అధికారికంగా తమ అభ్యర్థులను ప్రకటించలేదు. కానీ ఇటు వైకాపా, అటు తెలుగుదేశం, మరో వైపు జనసేన, ఇంకొక వైపు తమకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,అలాగే పొత్తుల్లో అవకాశం వస్తే తమకు అవకాశం వస్తుందని బిజెపి నాయకులు ఆశల పల్లకిల్లో విహరిస్తున్నారు. పోటీ ప్రధానంగా ఇద్దరు యువకుల మధ్య చోటు చేసుకుంది, వీరిలో గత ఎన్నికల్లో ఓడిన తెలుగుదేశం అభ్యర్థి, ప్రస్తుత అధికార పార్టీకిచెందిన శాసనసభ్యుని మధ్య ఉంటుందని ప్రజలు అంచనా వేస్తున్నారు.గత ఎన్నికల్లో అధికారంలో ఉండి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి ఓడిపోయారు. ఆయన ఈ సారి తన అన్ని శక్తులను ఉపయోగించి అధికారం చేజిక్కించుకోవాలని పరుగులు తీస్తున్నారు.ఈ నేపథ్యంలో రెండు నెలల నుంచి ఆయన సతీమణి ఇంటింటికి తిరిగి పార్టీ ప్రకటించిన వరాలను వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక అధికార పార్టీ కి చెందిన శాసనసభ్యుని సతీమణి, ఆయన తనయ చెరో వైపు ప్రచారాల్లో తలమునకలై ఉన్నారు.

**ఒకరు అభివృద్ధితో మరోకరు అవినీతిపై ప్రచారాలతో ..**

అధికార వైకాపా అభ్యర్థి తరపున కుటుంబసభ్యులు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఎల్లవేళల్లో అందుబాటు, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు ప్రచారాస్త్రలుగా సాగుతున్నారు.అయితే నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర అధోగతి, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అవినీతి,అక్రమాలు, పోలీసు కేసులే ప్రధానమనే ప్రచారాస్త్రాలతో ప్రతిపక్ష తెలుగుదేశం పొత్తు పార్టీ జనసేనలు ప్రచారాలుచేస్తున్నారు. ప్రస్తుతం పోటీ పడుతున్న ఇద్దరిలో ఒకరు గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎంతో రాజకీయ చరిత్ర ఉన్న బొజ్జల కుటుంబానికి చెందిన వారసుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ఈ సారీ టిక్కెట్టు తనకే అని ప్రచారాల్లో తలమునకలై ఉన్నారు. ఆయన తరఫున ఓ వైపు మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, మరో వైపు సుధీర్‌రెడ్డి సతీమణి రిషిత రెడ్డి ప్రచారాలు నిర్వహిస్తున్నారు.గత ఎన్నికల్లో బొజ్జల బృందమ్మ మాత్రం కొన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సారి సుధీర్‌రెడ్డి సతీమణి రుషిత రెడ్డి కూడా ప్రచారంలో తలమునకలై ఉన్నారు. వారు దశల వారిగా ప్రణాళికా బద్ధంగా ప్రచారాలు సాగిస్తున్నారు.ఇక వైకాపా అభ్యర్థి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గతానుభవాలతో ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి ముందుజాగ్రత్తగా ఏడాది నుంచి ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. వారం రోజులుగా ఆయన సతీమణి బియ్యపు శ్రీవాణి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక యువ నాయకుడు బిజెపి పార్టీకి చెందిన నాయకుడు పొత్తుల్లో అవకాశం వస్తే తానే అభ్యర్థి అని కోలా ఆనంద్ కుమార్ ఆర్నెల్లుగా ప్రచారాల్లో నిమగ్నమై ఉన్నారు. ఇలా 'పతులు ఎన్నికల్లో పోటీ చేస్తుండగా సతులు ప్రచారాల్లో నిమగ్నమయ్యారు.' మండే ఎండలు చల్లగా ఏసిలలో ఉండే ఇల్లాలు చెమటలు కక్కించుకుంటూ ఎత్తు పల్లాం చూడకుండా కొండ గుట్టల్లో పర్యటిస్తూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

# ఉమ్మడి చిత్తూరుజిల్లాలో టిక్కెట్ కోసం నేతల క్యూ!

## - అభ్యర్థులను తేల్చని అధిష్ఠానం
## - అయోమయంలో ఆశావహులు

**తిరుపతి,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి** తెలుగు దేశంపార్టీ అధినేత ,మాజీ సిఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లాలో ఎన్నికల్లో పోటీకి నేతల మధ్య రసవత్తర రాజకీయం నెలకొంది. టిడిపి అధిష్టానం దృష్టిలో తాము ఎన్నికలకు పోటీలో ఉన్నామని ప్రకటించుకునేందుకు పలువురు తెలుగుతమ్ముళ్ళు పోటీపడుతున్నారు. ఎన్నికలకు తక్కువసమయం ఉండటంతో ప్రధాన నియోజకవర్గాల్లో తమకంటే తమకే టిక్కెట్లు ఖరారు చేశారని కొందరు నేతలు, మరికొందరు ఇంకా తమకు టిక్కెట్ ఇస్తారని నేతలు కాలర్‌ఎగరేసుకుని ఎవరికి వారే అభ్యర్థులమని ప్రకటించుకుంటుండటం పార్టీ శ్రేణుల్లోనేగాక జనాన్ని అయోమయానికి గురిచేస్తున్నారు. గత కొంతకాలంగా అభ్యర్థులు ఎవరనేది తేల్చ లేకపోతుండటం... తామే పోటీచేస్తున్నామనే ప్రకటనలతో ఓటర్లను విస్మయానికి గురిచేసేలా ఉంది. తెలుగుదేశం అధినేత చంద్రబాబు తన సొంత తిరుపతి జిల్లాతో బాటు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరుజిల్లాలో అన్ని చోట్లా ఎవరికి టిక్కెట్లు ఇస్తామనేది ప్రకటన రాలేదు. నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలను క్షేత్రస్థాయిలో గట్టిగా పనిచేయాలని ,ప్రజలతో కలసి వారి సమస్యలపై పోరాటం చేయాలని, అదికార పార్టీనేతల తీరుపై గట్టిగా ప్రశ్నించాలని నిర్దేశం చేస్తున్నారు. ఈ దఫా అభ్యర్థుల ఎంపికలో నిక్కచ్చిగా వ్యవహరిస్తానని, మాటవరుసకో, కుటుంబంలో వారికో, గత ఎన్నికల్లో ఓడిపోయిన వారికి, మొహదాక్షిణ్యంతో టిక్కెట్టివ్వబోమని ఇప్పటికే పలు దఫాలు బాబు తేల్చిచెప్పేశారు. పార్టీకోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని, ప్రజల అభిప్రాయం మేరకు ఎన్నికల్లో గెలిచే వారికి, పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ప్రధానమని చెబుతున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాతోబాటు తిరుపతి జిల్లాలోని అనేక నియోజకవర్గాల్లో గత ఏడాది యుతనేత నారాలోకేశ్ పాదయాత్ర చేపట్టిన విషయం విదితమే. అప్పట్లో యువనేతతో కలసి కొందరు ఇన్‌ఛార్జిలు పాదయాత్ర చేశారు. జనంలో జోష్‌నింపేందుకు లోకేశ్ ఆయా చోట్ల వారి చేయిపట్టుకుని నడిచారు.ఇప్పుడు వారంతా టిక్కెట్లు తమకేనంటూ ఊహల్లోనే ప్రచారం మొదలుపెట్టారు. 2024లో అధికారంలోకి రావడమే ధ్యేయంగా వ్యూహరచన చేసుకుని పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II, DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020

FORM-17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.880 of 2019 in OA No.152 of 2017
IDBI Bank Limited, Basheerbagh Branch, Hyderabad
Versus
Sri Parvathapuram Madhusudhan & others

To
**(CD 1) Sri Parvathapuram Madhusudhan,** S/o P. Rajaiah, D.No. 3-65/B, Keshavaram, Shamir Peta, R.R. District.
**(CD 2) Sri Penumasta Ranga Raju,** S/o Rammurthy, D.No.1-115/1, Ajjram, Pearavali (Mandal), West Godavari District.
**(CD 3) Sri Vegiraju Srinivasa Raju,** S/o Krishnam Raju, Bomraspeta, Shamipeta, R.R. District.
**(CD 4) Smt. Abbisetti Lakshmi Prasanna,** W/o Sri A. Ramesh Kumar, D.No.27-12-8/2, Tammiraju Street, Bhimavaram, West Godavari District.
**(CD 5) Sri Nakka Srinivasa Rao,** S/o Sri N. Pullaiah, D.No.27-10-29, Reddy Vari Street, Bhimavaram, West Godavari District.
**(CD 6) Sri Nallaparaju Sita Rama Raju,** S/o Sri N. Subba Raju, Plot No.22.24, Nizampet, R.R. District.
**(CD 7) Sri Nallaparaju Suman,** S/o Sri N Subba Raju, Plot No. 22.24, Nizampet, R.R.District.
**(CD 8) Sri Kalidindi Rangaraju,** S/o Suryanarayana Raju, H.No.5-8-4/100, Swamandhra and Govardhan Garden, Yapral Village, Malkajgiri (Mandal), R.R. District.
**(CD 9) Smt. V. Sarsawathi,** W/o V.V.S.K.D.N.Soma Raju, D.No.27-17-85/2, Sita Towers, ASR Nagar, Bhimavaram (Village and Mandal), West Godavari District.

Whereas in execution of Recovery Certificate dated 15.03.2021 in O.A.No.152/2017 for Rs.43,42,621/- with future interest @ 12.25% p.a. with yearly rests from 01.02.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES
SCHEDULE-I
Property mortgaged by Smt V Saraswathi (9th defendant)

Item No.1: All that piece and parcel of open plot bearing nos. 500, 501, 502, 503, 504, 505 and 506 each admeasuring 200 sq. yds totally admeasuring 1400 sq yds or equivalent to 1140.70 sq mts in S.Nos. 707, 708, 711. 712, 736 and 737 known as 'IDEA CITY' (of M/s Srihita Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram panchayat, village and mandal, Nalgonda dist., Bibinagar and bounded as under: North: Plot No.507, South: Open space for park, East : Open space for park and plot nos 522 & 523, West : 33 ft wide road

Item No.2: All that piece and parcel of open plot bearing nos. 539, 719, 720, 755 and 756 admeasuring 272, 170, 236. 200 and 156 sq. yds respectively totally admeasuring 1034 sq.yds or equivalent to 864-424 sq. mts in S Nos. 707, 708, 710, 711, 712, 736 and 737 known as IDEA CITY (of M/s Srihitha Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram Panchayat village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under:
Boundaries for Plot No 539, North: 40 ft wide road, South: Open space, East : Neighbours land, West : 33 ft wide road
Boundaries for Plot No. 719 and 720 North: Neighbours land, South : 33 ft wide road, East: 33 ft wide road, West: Plot nos. 717 and 718
Boundaries for Plot No. 755 and 756 North: Neighbours land, South: 33 ft wide road, East: Neighbours land, West : 33 ft wide road

Item No. 3: All that piece and parcel of open plot bearing nos. 492, 493 and 494 each admeasuring 196, 194 and 187 sq. yds totally admeasuring 577 sq. yds or equivalent to 482.372 sq. mts in S.Nos. 707, 708, 710, 711, 712, 736 and 737 known as IDEA CITY (of M/s. Srihita Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram Panchayat village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under: North: Plot No. 491, South: Plot No.495, East :33 ft wide road, West: Neighbours land

Item No.4: All that piece and parcel of open plot bearing nos. 548 and 549 each admeasuring 200 sq. yds and 184 sq, yds totally admeasuring 384 yds or equivalent to 321-024 sq. mts in S.Nos 707, 708, 710, 711, 712, 736 and 737 kown of IDEA CITY (of M/s Srihita Homes & Townships) situated at Pochampally Boodhan Pochampally), Gram Panchayat, village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under: North: Neighbours land, East: Plot No. 565 and 566, South: Plot No. 547, West :33 ft wide road

Properties mortgaged by Smt V.Saraswathi( 9th defendant)

Item No.1: All that piece and parcel of open plot bearing nos. 583 and 584 each admeasuring 200 sq yds and 353 sq. yds totally admeasuring 553 sq. yds or equivalent to 462-308 sq. mts in S.Nos 707, 708, 710, 711, 712, 736 and 737 known as IDEA CITY (of M/s Srihita Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram Panchayat, village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under: North:33 ft wide road, East :33 ft wide road, South: Plot No. 585, West: Plot No. 577 and 578

Item No.2: All that piece and parcel of open plot bearing nos. 401 and 402 admeasuring 400 sq. yds, plot nos. 418, 419 and 420 each admeasuring 200 sq. yds totally admeasuring 1000 sq. yds or equivalent to 836 sq. mts in S Nos. 707, 708, 710, 711, 712, 736 and 737 known as IDEA CITY (of M/s Srihita Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram Panchayat village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under: **Boundaries for Plot Nos. 401 and 402,** North: Plot No. 400, East : Plot No. 419 and 420, South: Plot No. 403, West : 33 ft wide road **Boundaries for Plot Nos. 418, 419 and 420,** North: Plot No. 421, East :33 ft wide road, South: Plot No. 417, West : Plot No.401, 402 & 403

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 16th November, 2023)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer-II, Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-II, DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawan, Dabagardens, Visakhapatnam- 530020

FORM-17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P.No.686 of 2019 in OA No.158 of 2017
IDBI Bank Limited, Basheerbagh Branch, Hyderabad
Versus
Sri Nallaparaju Sita Rama Raju & others

To
**(CD 1) Sri Nallaparaju Sita Rama Raju,** S/o Sri N.Subba Raju, Plot No.22, 24, Nizam Peta, R.R. District, Telangana
**(CD 2) Sri Parvathapuram Madhusudhan,** S/o P.Rajaiah, D.No.3-65/B, Keshavaram, Shamirpeta, R.R. District, Telangana
**(CD 3) Sri Vegiraju Srinivasa Raju,** S/o Krishnam Raju,Bomraspeta, Shamipeta, R.R. District, Telangana
**(CD 4) Smt Abbisetti Lakshmi Prasanna,** W/o Sri A. Ramesh Kumar, D.No.27-12-8/2, Tammiraju Street, Bhimavaram, West Godavari District
**(CD 5) Sri Nakka Srinivasa Rao,** S/o Sri N. Pullaiah,D.No.27-10-29, Reddy Vari Street, Bhimavaram, West Godavari District
**(CD 6) Sri Penumasta Ranga Raju,** S/o Rammurthy Raju, D.No.1-115/1, Ajjram, Pearavali Mandal, West Godavari District
**(CD 7) Sri Nallaparaju Suman,** S/o Sri N.Subba Raju, Plot 22,24, Nizam Peta, R.R. District, Telanaga.
**(CD 8) Sri Kalidindi Rangaraju,** S/o Suryanarayana Raju, H.No.5-8-4/100, Swamandhra And Govardhan Garden, Yapral Village, Malkajgiri Mandal, R.R. District, Telangana
**(CD 9) Smt V.Sarsawathi,** W/o V.V.S.K.D.N.Soma Raju, D.No.27-17-85/2, Sita Towers, A.S.R.Nagar, Bhimavaram Village and Mandal, West Godavari District.

Whereas in execution of Recovery Certificate dated 06.11.2020 in O.A.No.158/2017 for Rs.28,72,078/- with future interest @ 12.90% p.a. with compounded yearly rests from 02.02.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the -notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES
SCHEDULE
Property mortgaged by Smt V Saraswathi (9th defendant)

Item No.1: All that piece and parcel of open plot bearing nos. 500, 501, 502, 503, 504, 505 and 506 each admeasuring 200 sq. yds totally admeasuring 1400 sq yds or equivalent to 1140.70 sq mts in S.Nos. 707, 708, 711. 712, 736 and 737 known as 'IDEA CITY' (of M/s Srihita Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram panchayat, village and mandal, Nalgonda dist., Bibinagar and bounded as under: North: Plot No.507, South: Open space for park, East : Open space for park and plot nos 522 & 523, West : 33 ft wide road

Item No.2: All that piece and parcel of open plot bearing nos. 539, 719, 720, 755 and 756 admeasuring 272, 170, 236. 200 and 156 sq. yds respectively totally admeasuring 1034 sq.yds or equivalent to 864-424 sq. mts in S Nos. 707, 708, 710, 711, 712, 736 and 737 known as IDEA CITY (of M/s Srihitha Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram Panchayat village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under:
Boundaries for Plot No 539, North: 40 ft wide road, South: Open space, East : Neighbours land, West : 33 ft wide road
Boundaries for Plot No. 719 and 720 North: Neighbours land, South : 33 ft wide road, East: 33 ft wide road, West: Plot nos. 717 and 718
Boundaries for Plot No. 755 and 756 North: Neighbours land, South: 33 ft wide road, East: Neighbours land, West : 33 ft wide road

Item No. 3: All that piece and parcel of open plot bearing nos. 492, 493 and 494 each admeasuring 196, 194 and 187 sq. yds totally admeasuring 577 sq. yds or equivalent to 482.372 sq. mts in S.Nos. 707, 708, 710, 711, 712, 736 and 737 known as IDEA CITY (of M/s. Srihita Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram Panchayat village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under: North: Plot No. 491, South: Plot No.495, East :33 ft wide road, West: Neighbours land

Item No.4: All that piece and parcel of open plot bearing nos. 548 and 549 each admeasuring 200 sq. yds and 184 sq, yds totally admeasuring 384 yds or equivalent to 321-024 sq. mts in S.Nos 707, 708, 710, 711, 712, 736 and 737 kown of IDEA CITY (of M/s Srihita Homes & Townships) situated at Pochampally Boodhan Pochampally), Gram Panchayat, village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under: North: Neighbours land, East: Plot No. 565 and 566, South: Plot No. 547, West :33 ft wide road

Properties mortgaged by Smt V.Saraswathi( 9th defendant)

Item No.1: All that piece and parcel of open plot bearing nos. 583 and 584 each admeasuring 200 sq yds and 353 sq. yds totally admeasuring 553 sq. yds or equivalent to 462-308 sq. mts in S.Nos 707, 708, 710, 711, 712, 736 and 737 known as IDEA CITY (of M/s Srihita Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram Panchayat, village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under: North:33 ft wide road, East :33 ft wide road, South: Plot No. 585, West: Plot No. 577 and 578

Item No.2: All that piece and parcel of open plot bearing nos. 401 and 402 admeasuring 400 sq. yds, plot nos. 418, 419 and 420 each admeasuring 200 sq. yds totally admeasuring 1000 sq. yds or equivalent to 836 sq. mts in S Nos. 707, 708, 710, 711, 712, 736 and 737 known as IDEA CITY (of M/s Srihita Homes & Townships) situated at Pochampally (Boodhan Pochampally), Gram Panchayat village and Mandal, Nalgonda District, Andhra Pradesh situated within the Registration Dist., Nalgonda, Sub District, Bibinagar and bounded as under: **Boundaries for Plot Nos. 401 and 402,** North: Plot No. 400, East : Plot No. 419 and 420, South: Plot No. 403, West : 33 ft wide road **Boundaries for Plot Nos. 418, 419 and 420,** North: Plot No. 421, East :33 ft wide road, South: Plot No. 417, West : Plot No.401, 402 & 403

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 16th November, 2023)

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer-II, Debts Recovery Tribunal, Visakhapatnam

వార్త

వివేకి సలహాల కోసం చూస్తే,
మూర్ఖుడు పొగడ్తల కోసం పడి చస్తాడు.

-గాంధీ

# సూత్రధారులే మూలం!

ఎన్ని చట్టాలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా, మరెన్నిసార్లు హెచ్చరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎర్రచందనం తరలిపోతూనే ఉన్నది. పట్టుబడిన స్మగ్లర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. కొన్ని సందర్భాల్లో కాల్పులకు వెనుకాడడం లేదు. అయినా ఇవేమీ స్మగ్లింగ్‌ను ఆపలేకపోతున్నాయి. అరుదైన ఎర్రచందనం వృక్షసంపదను కాపాడేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అవసరమైన హంగులు కల్పించారు. ప్రాణాలకు తెగించి ఆ సిబ్బంది రాత్రింబవళ్లు శక్తిమేరకు కృషి చేస్తున్నారు. ఏకంగా పదుల సంఖ్యలో స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందిచేతిలో మరణించినా ఏమాత్రం వెరవడంలేదు. కొన్ని సందర్భాల్లో సిబ్బందిపై దాడులకు, చంపడానికి కూడా స్మగ్లర్లు వెనుకాడడంలేదు. ఇందుకు వారు తుపాకులు వంటి మారణాయుధాలు కూడా వాడుతున్న విషయం వారి వద్ద నుండి గతంలో స్వాధీనం చేసుకున్న తుపాకులే సజీవ సాక్ష్యం. తాజాగా మంగళవారం వేకువజామున ఎర్రచందనం తరలిస్తున్న ఒక కారును కానిస్టేబుల్ ఆపే ప్రయత్నం చేయడంతో తొక్కించుకుంటూ స్మగ్లర్లు వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మరణించాడు. అయితే తమ సహచర ఉద్యోగిని ఢీకొట్టి పారిపోతున్న వాహనాన్ని మిగిలిన సిబ్బంది వెంబడించి కొంతదూరం వెళ్లినతర్వాత పట్టుకోగలిగారు. అందులో ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. వారు తమిళనాడుకు చెందినవారిగా గుర్తించారు. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా అత్యంత విలువైన వృక్షసంపద తరలిపోతూనే ఉన్నది. ప్రతిసారి కూలికోసం వచ్చి ఎర్రచందనం చెట్లను కూలగొడుతున్న కూలీలే పట్టుబడుతున్నారు తప్ప వారి వెనుక ఉన్న పెద్దల హస్తం వెలుగు చూడడం లేదు. ఆ ప్రాంతంలో ఎవరిని అడిగినా ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక పాత్ర ఎవరెవరికి ఉందో కథలు కథలుగా చెప్తారు. అయినా పాలకపెద్దలు ఆవైపు దృష్టి సారించకుండా మూలాల్లోకి వెళ్లకుండా ఈఅక్రమ స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రయత్నలు చేయడం ప్రయోజనం లేకుండా పోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మాత్రమే ఈ ఎర్రచందనం వృక్షాలు విస్తరించి ఉన్నాయి. వీటిని 1973లో అరుదైన వృక్షజాతుల జాబితా సైడ్స్ (కన్వెన్షన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడింగ్ ఎన్ డేంజర్డ్ స్పైయిస్)లోకి చేర్చారు. దీనివల్ల ఎర్రచందనం దుంగలు ఎగుమతిపై నిషేధం అమలులోకి వచ్చింది. కొన్ని ప్రాంతాలకే పరిమితమైన ఈ వృక్షాలను సంరక్షించేందుకు వెసులుబాటు కల్పించారు. వాస్తవంగా చూస్తే ఈ ఎర్రచందనానికి మనదేశంలో పెద్దగిరాకీ లేదు. మార్కెట్ కూడా లేదని చెప్పొచ్చు. జపాన్, చైనా దేశాల్లో ఊహించని రీతిలో డిమాండ్ ఉంది. అది అంతకంతకు పెరుగుతుండడంతో కోట్లాదిరూపాయల ఆదాయం వస్తుండడం ఎర్రచందనం దుంగలను స్మగ్లర్లు అక్రమంగా విదేశాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. సముద్రమార్గాల ద్వారా దేశసరిహద్దులు దాటించేందుకు ఎప్పటికప్పుడు కొత్తవ్యూహాలు అనుసరిస్తున్నారు. కొన్నిప్రాంతాల్లో అయితే వ్యవసాయోత్పత్తుల పేరుతో బోగస్ అనుమతులు కూడా పొందుతున్నారు. చెన్నై, ముంబయి, కొచ్చి తదితర రేవుల నుండి సరుకు రవాణా ఓడలద్వారా తరలిపోతున్నది. రోడ్డుమార్గాలను కూడా వదిలిపెట్టడం లేదు. ఢిల్లీ, ఛండీగడ్‌లోని గోదాముల్లో దాచిన సరుకును ఒక వ్యూహం ప్రకారం నేపాల్‌కు తరలిస్తున్నారు. అక్కడినుంచి చైనాకు రవాణా అవుతున్నది. ఇదేకాదు మణిపూర్, మిజోరం రాష్ట్రాల నుంచికూడా రవాణా యధేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. ఆ చెట్లు కేవలం వెలుగొండలు, శేషాచలం అడవుల్లో మాత్రమే పెరగడానికి కారణాలుఏమిటి? ఇప్పటికీ మన శాస్త్రవేత్తలు కనుక్కోలేకపోతున్నారు. పదిహేడువందల సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఎర్రచందనం చెట్లకు దేశంలోని వివిధ ప్రాంతాలకు, తమ దేశానికి కూడా తీసుకువెళ్లి పరీక్షలు జరిపారు. అక్కడ కూడా ఆశించిన ఫలితాలు రాలేదు. చెట్లు అనుకున్నరీతిలో పెరగడం లేదు. పెరిగినా కావలసిన నాణ్యత లభించడం లేదు. ఈ చెట్లకు ఇంత విలువ ఎందుకు వస్తున్నది? ఎందుకు ఉపయోగిస్తున్నారు? అన్నవిషయంలో కూడా ఇప్పటికీ స్పష్టత లేదు. సంగీత పరికరాలకు, ఆటంబాంబుల కోసం జపాన్ వీటిని కొంటున్నదని ప్రచారం జరిగినా ఆ తర్వాత అది తప్పని తేలిపోయింది. అణుఇంధనం తయారీలోనూ, శృంగారసామర్థ్యం పెంచే మందుల్లోనూ, వీటిని వాడుతున్నారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. మరొకపక్క అటు జపాన్ కానీ, ఇటు చైనా కానీ వాటిని తాము ఎందుకు కొంటున్నారు? ఎందుకు ఉపయోగిస్తున్నామనే విషయం ఏమాత్రం బయటపడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. అంతర్జాతీయ బయోడైవర్సిటీ సంస్థ అధ్యయనం ప్రకారం ఒక టన్ను ఎర్రచందనానికి ఆరేడు కోట్ల రూపాయల వరకు పలుకుతుందని చెప్తారు. అందుకే రాయలసీమలోని కొన్ని మాఫియా ముఠాలు, కొందరు ఫ్యాక్షన్ నేతలు మరికొందరు రాజకీయ నాయకులు ఎర్రచందనం స్మగ్లింగ్‌ను తమ వ్యాపకంగా మార్చుకున్నారు. దీనికితోడు అటవీపోలీసు శాఖ సిబ్బంది అధికారుల్లో కొందరు వారితో చేతులు కలుపుతున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. చట్టాల్లోని లొసుగులు కూడా స్మగ్లర్ల పాలిటవరాలుగా మారుతున్నాయి. ఇప్పటికైనాపాలకులు కళ్లుతెరవాలి. ప్రధానంగా కడుపుకూటికోసం ఎర్రచందనంచెట్లను కూలగొట్టేందుకు వస్తున్న కూలీలు పాత్రధారులనే విషయం పాలకులకు తెలియందికాదు. వీరి వెనుక ఉన్న సూత్రధారులను బయటకుతీసి మూలాలపై చర్యలు తీసుకుంటేనే కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టగలుగుతాం.

భవిష్యత్తు ఏమికానున్నదో అని భయపడేవారు ఈ లోకంలో అత్యంత దుర్బలులు.



బెర్ట్రాండ్ రస్సెల్

పేరు, ప్రఖ్యాతలు పెరుగుతున్న కొద్దీ తలదించుకునే నడవాలి. కానీ తల కెక్కించుకోకూడదు.



హరివంశరాయ్ బచన్

# ప్రజావాక్కు



## మధ్య తరగతుల వద్దకు 'భారత్ రైస్'

దేశంలో బహిరంగ మార్కెట్‌లోకి 'భారత్ రైస్' పేరిట బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావడంశుభపరిణామం. బియ్యాన్ని ఐదు, పదికేజీల సంచుల్లో రూ.29కే కేజీ అందివ్వడం మధ్యతరగతి ప్రజలకు ధరల విషయంలో భారీ ఊరట కలిగిస్తుంది. దేశంలో సన్నబియ్యం తినలేని స్థితిలో మధ్యతరగతి ప్రజలు ఎంతో మంది ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నరేషన్ బియ్యంతోనే ఏళ్లుగా పొట్ట నింపుకుంటున్నారు. తాజాగా 'భారత్‌రైస్'ను అందుబాటులోకి తీసుకువచ్చి, సన్న బియ్యం తినాలనే వారి ఆకాంక్షను కేంద్రం నెరవేర్చినట్లయింది. అదేవిధంగా బియ్యం ధరలు పెరిగాయని ఆందోళనచెందుతున్నవాళ్లకి ఇది శుభవార్తగా చెప్పవచ్చు. అందులో భాగంగాపెరిగిన బియ్యం ధరలను భారత్ రైస్‌తో నియంత్రించవచ్చు. భవిష్యత్తులో పెరగకుండా చర్యలు చేపట్టవచ్చు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## పేదరికం తగ్గిందా?

నిజమైన ఆదాయాలు తగ్గినాయని ప్రభుత్వమే ప్రకటిస్తున్నప్పుడు దేశంలో 72.3 కోట్ల మంది 1500 డాలర్ల వార్షిక ఆదాయం పొందుతున్నప్పుడు దేశంలో ఆరోగ్యంపైన 1.4 శాతం మాత్రమే నిధులు ప్రభుత్వం ఖర్చు పెడుతున్నప్పుడు దేశంలో 47శాతంమంది రక్తహీనతతో బాధపడుతున్నప్పుడు దేశంలో బహుముఖ పేదరికం తగ్గింది అని ఎలా అనుకుంటాం. అంతేకాదు దేశంలో వినియోగ వ్యయాల సర్వేలు చేయకుండా ప్రజల ఆదాయ స్థాయిని ఎలా లెక్కగడతాంఅనేది పెద్దప్రశ్నగా మిగిలిపోతుంది. దేశంలో మూడు శాతం సంపద 60 కోట్ల మంది చేతిలో ఉన్నప్పుడు బహుముఖ పేదరికం తగ్గింది అని ఎలా అనుకుంటాం.

-భారత అవినాష్, జనగామ

## చైర్మన్ పదవులు ఇవ్వాలి

గత పది సంవత్సరాలలో తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మార్కెట్ చైర్మన్‌పదవులు గత ప్రభుత్వంలో నియామకం జరగలేదు. అట్టి ఖాళీలను తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంతెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత కల్పిస్తుంది కనుక ఖాళీగా ఉన్న మార్కెట్ చైర్మన్ పదవులు దళిత తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

## పెరిగిన ఉష్ణోగ్రతలు

చలికాలంలోనే 38 డిగ్రీల ఉష్ణోగ్రత, హేమంత రుతువులోనే భానుడి ప్రతాపం ప్రారంభమైంది. ఫిబ్రవరి ప్రారంభమై వారం పూర్తికాకుండానే ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ చలికాలం ముగియక ముందే ఎండలు పెరిగిపోయాయి. ఈ వారంలో కర్నూలులో 38 డిగ్రీలు, హైదరాబాద్‌లో 36.3డిగ్రీలు, కడప, రాజమహేంద్రవరాలలో 36 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత యేడాదితో పోలిస్తే కనిష్ట ఉష్ణోగ్రతలో కూడా గణనీయమైన పెరుగుదల కనిపిస్తుంది. తెల్లవారుజామున చలిగా ఉన్నప్పటికీ ఉదయం 9గంటల నుంచి ఎండ తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది. సాయంత్రం మాత్రం చల్లని గాలులు వీస్తూ ఆహ్లాదనిస్తున్నాయి. రాబోవు రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తున్నది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఎపిలో ఏం జరగబోతోంది?

వై.యస్.షర్మిల చేరికలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందా? మూడు ప్రధాన పార్టీలతో పాటు కాంగ్రెస్ కూడా పోటీలోకి వస్తుందా? ఖాతా తెరుస్తుందా? తెలంగాణలోనే ఆంధ్రప్రదేశ్‌లోను అధికార మార్పిడిజరుగుతుందా? షర్మిల ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలను మలుపుతిప్పగలుగుతారా? ఆ రాష్ట్రంలో ఏదైనా అద్భుతం జరుగుతుందా? ఈ ప్రశ్నలకు జవాబుల కోసంతెలుగు రాష్ట్రాల ప్రజలు కొంతకాలంవేచిచూడక తప్పదు.

-రాశి, హైదరాబాద్

## ప్రశ్నించేహక్కు ఉండాలి

ఓటుహక్కు వినియోగించుకుని కోరుకున్న ప్రభుత్వాన్ని ఏర్పరుచుకున్న ప్రజల కోర్కెలు తీర్చని ప్రభుత్వాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏ వర్గమైనా తమ హక్కులకు, తమ ఉనికికి భంగం కలుగుతున్నప్పుడు దానికోసం పోరాడడం, ఉద్యమాలు చేయడం సహజమే. సహేతుకమే. స్వాతంత్ర్య సమర యోధులెందరో జైళ్లలో మగ్గినా అనేక రూపాలైన అహింసాయుత పోరాటాలతో అనుకున్నది సాధించబట్టే నేడు స్వాతంత్ర్య వాయువులు పీల్చగలుగుతున్నారు. ప్రశ్నలకు సమాధానం దొరకని రోజున అదే పోరాటంగా మారుతుంది. దానికి సహజసంగానే కొన్ని వర్గాలు కొమ్ముకాస్తున్నాయి.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఓటును దాచేస్తే అది బాధ్యతారాహిత్యమే

**ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో 30 నుంచి 40 మంది ఆపైన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో మంచివారు లేకపోలేదు. వారిని గుర్తించకుండా నోటాకు ఓటువేయడం ఎంత మాత్రం మంచిదికాదు. ప్రస్తుత రాష్ట్రాల, దేశ పరిస్థితుల్లో ఓటర్‌కు మరింత బాధ్యత ఉంది. ఓటు వజ్రాయుధం. ప్రజాస్వామ్య పరిపాలనకు పునాది. ప్రముఖకవి కాళోజి అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడు. ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటిదాకా ఏం చేశాడోచూడు'రాష్ట్రం, దేశ భవిష్యత్తు గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రతి ఒక్క ఓటరు తన ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి. ఓటు హక్కు ఉంటేనేచాలదు. సక్రమంగా వినియోగించుకుంటేనే రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోగలం.**



డాక్టర్ టి.సేవకుమార్

ఓటు హక్కు ప్రజాస్వామ్య పార్లమెంటరీ పరిపాలన వ్యవస్థకు ఆయువుపట్టు. మనదేశంలో స్థానిక సంస్థల నుండి అసెంబ్లీ, లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి ఎన్నికలవరకు ఓటరు ఎవరైనా ఓటే కీలకం. అయితే ఏస్థాయి ఎన్నికలైనా నేడు అత్యధికులు ప్రలోభాలకు లొంగిపోయి ఓటు వేయడం, కొందరు అసలు ఓటు హక్కును వినియోగించుకోకపోవడం జరుగుతోంది. నిజాయితీగా రాష్ట్ర, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొనిమంచి, చెడు ఆలోచించి ఓటువేసే వారిసంఖ్య నానాటికి తగ్గిపోతుంది. దీనివల్ల నిజాయితీపరులు, నిజంగా ప్రజాసేవ చేద్దామనుకునే వారు రాజకీయాల్లోకి రావడం లేదు. ఎన్నికలు అనగానే గెలుపు, ఓటములు, లక్షలు, కోట్లు పెట్టుబడి, వ్యాపారంగాను ఐదేళ్ల భద్రత, జీతం ఆ తర్వాత పింఛన్ వచ్చే ఆర్థిక వనరుగామారిపోయాయి. అందువల్లనే నేడు ఎన్నికలు చాలా ఖరీదైపోయాయి. ఒక స్థాయిలోని ఓటర్లు ఎన్నికలను పెద్ద పండుగలుగా భావిస్తున్నారు. అంటే అతిశయోక్తి లేదు. ఎన్నికల సంఘం ఎన్ని నిబంధనలు పెట్టినా నిరోధించడం అసాధ్యమవుతుంది. అందుకు పాలకపక్షం అండదండలు ఉండడం కూడా కొంతవరకు కారణం కావచ్చును. ఓటర్లను ప్రలోభపెట్టడంలో గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలపరంగా కొద్దిపాటి తేడాలే తప్ప నేడు దాదాపు ప్రజలందరూ ఏదో ఒక విధంగా ప్రలోభాలకు లోనవుతున్నారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ ప్రలోభాలు, ఉచిత సంక్షేమ పథకాలు స్థాయిని మించిపోయి, రాష్ట్రాల అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. తను, తన కుటుంబం గురించి తప్ప రాష్ట్రం, దేశం గురించి ఆలోచించలేని సాధారణ ఓటరు ఇప్పుడు ఎన్నికలలో కీలకపాత్ర పోషిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ ఉద్యోగులతో సహా నేడు అధికశాతం ఓటర్లు ఏదో ఒక పార్టీకి లోపాయికారీగా అయినా సపోర్టుగా ఉండడం జరుగుతుంది. ఏవిధంగానూ రాజకీయ రంగు పులుముకొని ఓటర్ల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఓటు హక్కును వినియోగించుకోని వారిలో ఇలాంటి వారే అత్యధికులు. వీరు ఓటు హక్కును వినియోగించుకోకపోవడం వల్లనే, రాజకీయ పార్టీలకు, సామాన్య ఓటరును ప్రలోభాలకు గురిచేసి తమకు అనుకూలంగా మలుచుకుంటే గెలుపు ఖాయమవుతుంది. అందుకే రాజకీయ పార్టీలు, వారిపై కోట్లు కుమ్మరించడానికి, అలవికాని, అమలు కాని హామీలు, సంక్షేమ పథకాలు ప్రకటించడం అలవాటైపోయింది. నేటి సామాన్య ఓటరు కూడా ఎవరు ఏమైతే నాకెందుకు? నాకు ఆ పైసలు, పథకాలు అందినవా లేవా అన్నదే ప్రధాన అంశంగా ఆలోచిస్తున్నాడు. అందువల్లనే రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడే సంక్షేమ పథకాల పేరుతో ప్రజాధనంతోనే ఓట్లు కొనుగోలు చేస్తున్నాయి. కులాలు, మతాలు, విద్యార్థులు, వృత్తులు పరంగానేకాక స్త్రీ, పురుష ఓటర్లుగా విభజించి మరీ పథకాలు ఇస్తున్నాయి. ఈ ప్రలోభాలు మన ఆర్థికవ్యవస్థను నాశనం చేస్తున్నాయి. గతంలో ఇలాంటి పథకాలు ఇవ్వడం సాధ్యంకాదని, రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని లోక్‌సత్తా, ఆమ్ ఆద్మీపార్టీ, ఇతర పార్టీలు వంటిరాజకీయ పార్టీలు పుట్టుకొచ్చినా, ఆమ్ ఆద్మీపార్టీ పోరాడి పోరాడి ఓడిపోయింది. కొత్తగా ఇటీవల వచ్చినపార్టీలు ఎంతవరకు ప్రజాదరణ పొందుతాయో వేచిచూడాల్సిందే. అయితే ఒకటి నిజం. గతంలో సమాజంలో 'మనం' అనే భావన ఉండేది. అప్పటి ఆ తరం పిల్లలు అదే వాతావరణంలో పెరిగేవారు. ఇప్పటి



తరంలో సమాజం గురించి ఆలోచించేవారు బాగా తగ్గిపోయారు. మనం అన్న భావన పోయి 'నేను' అన్న భావన వచ్చింది. నేను బాగుంటేచాలు, ఇతరులు ఎలాఉంటే నాకేంటి అన్న స్వార్థపూరిత ఆలోచనలు పెరిగిపోయాయి. సమాజంలో అత్యధికులు ఎవరికి వారే తాము మాత్రం సేఫ్‌జోన్‌లో ఉండాలని కోరుకుంటున్నారు. సమాజం సేఫ్ జోన్‌లో ఉంటేనే అందులో మనం ఉంటామన్న సామాజిక స్పృహ కొరవడింది. ప్రతి విషయంలో నాకేంటి?అన్న ప్రశ్న ఎదురవుతోంది. ఆ ప్రశ్న మానవ సంబంధాలనే మార్చేసింది. రాజకీయ పార్టీలకు ఇదే వరమైంది. ఓటర్ నాకేంటి అంటే ఇదిగో నీకు ఇది అనగానే సంతృప్తి చెందిన ఓటర్లు మరో ఆలోచన లేకుండా వారికే ఓటు వేస్తున్నారు. అందుకు ప్రభుత్వఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు, విద్యావంతులు కూడా అతీతులు కారు. రాష్ట్రంలో, దేశంలో మళ్లీమళ్లీ తామే గెలవాలని కళంకితపార్టీలు పోటీపడుతుంటే సమాజ అభ్యుదయవాదులు తలలుపట్టుకు కూర్చుంటున్నారు. నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం పట్టపగలే వికటాట్టసహాం చేశాయి. మళ్లీ కొద్దినెలల్లో లోక్‌సభకు, సార్వత్రిక ఎన్నికలు ఉండటంతో అక్కడ నాయకులు ఆర్థిక భారం గురించి ఆలోచిస్తూ తలలు పట్టుకుంటుంటే ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ రెండింటికి ఒకేసారి ఎన్నికలు జరుగుతుండటంతో రాజకీయ పార్టీలకు కొంత సౌలభ్యం ఉన్నా అభ్యర్థులందరూ కోట్లు ఖర్చుపెట్టక తప్పదని ప్రిపేర్ అయ్యేఉన్నారని అర్థమవుతుంది. ఓటర్‌కూడా చాలాకాలంగా అలవాటుపడినా తాత్కాలిక తాయిలాల కోసం ఎదురుచూస్తున్నాడు. సందర్భం వచ్చిందిగదా అని ఓటరు కూడా మీకు నా ఓటే కీలకం, మీ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించేది నా ఓటే, నేను లేకపోతే నువ్వుఎక్కడివి. నేనే కింగ్ అంటున్నాడు. రాజకీయ పార్టీలు మంచి చెండు విచక్షణ మరిచి మళ్లీమళ్లీ మేమే గెలవాలని, తాయిలాలు ఇచ్చి కొంతకాలం, ఓటరు కులం, పార్టీ, మతం, డబ్బు, మద్యంవంటి ప్రలోభాలకు లొంగిపోయి ఓటువేసినంత కాలం ఈప్రజాస్వామ్య వ్యవస్థకు జీవం లేదు. ఎన్నికల రోజున ఓటరు సౌకర్యార్థం ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించినా నగరాలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చాలామంది చదువుకున్నవారు మేధావులు ముందుకు రావడంలేదు. అందుకు హైదరాబాద్ నగరంలో ఇటీవల జరిగిన అసెంబ్లీఎన్నికలే నిదర్శనం. అందుకు ఓటు పట్ల నిర్లక్ష్యంకావచ్చు. రాజకీయ వ్యవస్థ మీద ఉన్న ద్వేషం కావచ్చు. కారణం ఏదైనా ఓటు హక్కు వినియోగించుకోకపోవడం ప్రజాస్వామ్య హననమే కాదు, బాధ్యతారాహిత్యం కూడా. వీరి వల్ల గెలుపు, ఓటములు తారుమారవుతాయి. ఇప్పటికే మద్యం, డబ్బు ప్రలోభపరులు గెలుపు ఓటమిలో కీలకపాత్ర పోషిస్తున్నారు. పోలింగ్‌కు రాని వారిఓట్లను మరొకరు దొంగ ఓట్లు వేసుకుంటున్నారు. నేడు నోటాఉన్నా దానికి ప్రాధాన్యతే లేదు. చాలా రాష్ట్రాల్లో జాతీయ పార్టీ అభ్యర్థులకు సైతం నోటా కంటే తక్కువ ఓట్లే వస్తున్నాయి. నోటా ఆప్షన్ ఉండడం వల్ల రాజకీయ వ్యవస్థ మీద విరక్తి కలిగిన ఓటర్లు, అభ్యర్థులను చూడకుండానే నోటా కీ నొక్కేస్తున్నారు. కానీ ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల్లో 30 నుంచి 40 మంది ఆపైన అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వారిలో మంచివారు లేకపోలేదు. వారిని గుర్తించకుండా నోటాకు ఓటువేయడం ఎంత మాత్రం మంచిది కాదు. ప్రస్తుత రాష్ట్రాల, దేశ పరిస్థితుల్లో ఓటర్‌కు మరింత బాధ్యత ఉంది. ఓటు వజ్రాయుధం. ప్రజాస్వామ్య పరిపాలనకు పునాది. ప్రముఖకవి కాళోజి అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడు. ఎన్నుకుంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటిదాకా ఏం చేశాడోచూడు'రాష్ట్రం, దేశ భవిష్యత్తు గురించి సీరియస్‌గా ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైంది. ప్రతి ఒక్కఓటరు తన ఓటు ప్రాధాన్యతను గుర్తించాలి. ఓటు హక్కు ఉంటేనే చాలదు. సక్రమంగా వినియోగించుకుంటేనే రాష్ట్రాన్ని, దేశాన్ని రక్షించుకోగలం. ●

# వసతి గృహాల్లో బాలికల భద్రత కరవేనా?

కామిడి సతీష్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న సంక్షేమ హాస్టల్‌లలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారనే కథనాలు వినవస్తున్నాయి. తాజాగా భువనగిరి యస్సీ హాస్టల్ విద్యార్థినుల అనుమానస్పద మృతి ఇంకామిస్టరీ వీడకపోవడం అనుమానాలకు తావిస్తున్నది. వారిది హత్యా? ఆత్మహత్యా?అనేది కొలిక్కిరాలేదు. హాస్టల్ నిర్వహణలోలోపాలు, ఆటోడ్రైవర్ జోక్యంతోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తుంది. ఎంతో భవిష్యత్తు ఉన్న ఇద్దరు అమ్మాయిలు హాస్టల్ గదిలోనే మరణించడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రభుత్వ హాస్టల్ల స్థితిగతులను బట్టబయలు చేస్తుంది. గడిచిన యేడు కూడా జరిగిన మరణాలవల్ల విద్యార్థులు భయకంపితులు అవుతున్నారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత, సమస్యలు, క్షేత్రస్థాయిలో కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలల పరిస్థితి. వాటిల్లో మొత్తం లక్షల మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే వసతి గృహాలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ముఖ్యంగా గిరిజనఆశ్రమ, ఇతర పేరుపొందిన వసతిగృహాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. అపరిశుభ్రమైన పరిసరాలతో సీజన్‌లో అంటువ్యాధులు, విషజ్వరాలు చుట్టుముట్టి తరచుగా అనారోగ్యంబారిన పడుతున్నారు. ఈ యేడు కూడా కలుషిత ఆహారం తినడంతో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఇద్దరు విద్యార్థుల ఆరోగ్యం విషమించడంతో మరణించారు. దీనినిబట్టిచూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే తెలుస్తుంది. వసతి గృహాలకు వెళ్లాలంటేనే విద్యార్థులు భయపడేపరిస్థితులు ఏర్పడుతున్నాయి. తల్లిదండ్రులు కూడా పిల్లలను వసతి గృహాలకు పంపేందుకు వెనుకాడుతున్నారు. ఏ చిన్నజ్వరం, జలుబుతో అస్వస్థకు గురైనా ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది విద్యార్థుల



సంక్షేమాన్ని గాలికొదిలేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అన్నిజిల్లాల్లో వందలాది ఆశ్రమ పాఠశాలలు ఉండగా, ఇందులో లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు స్థానికంగా ఉండకపోవడంతో కొన్ని చోట్ల విద్యార్థులే హాస్టల్‌లను నిర్వహించుకుంటూ చదువులు కొనసాగిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లోనే వసతి గృహాలు కొనసాగుతున్నాయి. అలాగే సరిపడా మరుగుదొడ్లు, తాగునీటి వసతి లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపుగా అన్ని వసతి గృహాల్లో పడక మంచాలులేకపోవడంతో విద్యార్థులునేలపైనే కునుకు తీయాల్సి వస్తుంది. పలు వసతి గృహాలకు ప్రహరీలు, కంచె లేకపోవడంతో పందులు, కుక్కలు పరిసరాల్లో స్వైర విహారం చేస్తూ కనిపిస్తున్నాయి. చిన్నపాటి జ్వరం వస్తే వసతి గృహాల వార్డెన్‌లే తెలిసీ తెలియని వైద్యాన్ని చేస్తున్నారు. దీంతో పరిస్థితి విషమిస్తే ఆస్పత్రికి తీసుకువెళ్లినా ప్రయోజనం ఉండడం లేదు. విద్యార్థుల ఆరోగ్యంపట్ల వసతి గృహాల్లో నిండు నిర్లక్ష్యమే కనిపిస్తుంది. ఏఒక్క వసతిగృహంలో అర్హులైన వైద్యసిబ్బందిని నియమించిన దాఖలాలు కనిపించడం లేదు. నెలనెలా వైద్యపరీక్షలు నిర్వహించకపోవడంతో ప్రాణాంతక వ్యాధుల బారినపడి విద్యార్థులు ప్రాణాలుపోగొట్టుకుంటున్నారు. దీనికి తోడు నాణ్యమైన భోజనం అందించకపోవడంతో భయంకర వ్యాధులు చుట్టుముడుతున్నాయి. నిత్యావసర వస్తువులు పక్కదారిపడుతున్నాయి. ఒకవేళ విద్యార్థులు ఇదేమిటని ప్రశ్నించే ప్రయత్నంచేస్తే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయి. వసతిగృహాల్లో జరుగుతున్న అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యంపై నిరంతరంగా నిఘాసారించకపోవడంతోనే విద్యార్థులకు సరైన వసతులు అందడంలేదని తెలుస్తుంది. కొత్తప్రభుత్వం దీనిపై దృష్టిసారిస్తేనే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యావకాశాలు అందే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలి. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ●

# కర్పూరికి 'గౌరవం' వెనుక రాజకీయ కారణాలు?

లక్కాకుల కృష్ణమోహన్

మండల కమిషన్ కంటే ముందు రిజర్వేషన్లు అమలు చేసిన వ్యక్తిని ప్రస్తుతం దేశంలో అన్నీ పార్టీలు ప్రశంసలతో ముంచెత్తుతున్నాయి. రాత్రికిరాత్రికి అన్నీ రాజకీయ పార్టీలు ఆయనపై ప్రేమను ఒలకబోస్తున్నాయి. ఆయన మరెవరో కాదు బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూర్ ఠాకూర్ అని వేరే చెప్పనక్కర్లేదు. ప్రతిఒక్కరు జననాయక్ కర్పూరీఠాకూర్ గుణగణాలను ప్రశంసించడంలో ఒకరితోఒకరుపోటీ పడుతున్నారు. అందరి కంటే ఎక్కువ బిజెపి ఆయనను ప్రశంసలతో ముంచెత్తుతోంది. రామ్ మనోహర్‌లోషియా శిష్యుడు అయిన కర్పూరీ ఠాకూర్ బీహార్ ఎంగా పనిచేశారు. బీహార్ ప్రజలు ఆయనను జననాయక్‌గా పిలుస్తారు. ఈఏడాది జననాయక్ శతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారత రత్న అవార్డు ప్రకటించింది. ఆయన సేవలను కొనియాడింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా ఠాకూర్ భారతరత్న ప్రకటించిన తర్వాత ప్రసంగిస్తూ కర్పూరీ ఠాకూర్ కాంగ్రెస్‌కు బద్దవ్యతిరేకి అన్నారు. కేంద్రంతోపాటు దేశంలో పలురాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలోఉన్నా ఆయన మాత్రం తన సిద్ధాంతాలను తూ.చ తప్పకుండా అమలు చేశారని మోడీ ఠాకూర్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా గళం విప్పారని చెప్పారు. అయితే అకస్మాత్తుగా పరిస్థితులు శరవేగంగా మారిపోతున్నాయి. కర్పూరీ ఠాకూర్ సిద్ధాంతాలు, నిరాడంబరత, నిజాయితీగల రాజకీయాలు చేసినవారు. ఈ తరం వారికి చాలామందికి తెలియని అంశం ఏమిటంటే ఆయన బీహార్ స్కూళ్లో మెట్రిక్యూలేషన్ తర్వాత నుంచి ఇంగ్లీష్ మీడియం తీసివేయించారు. అలాగే బీహార్‌లో పూర్తిగా మద్యనిషేధం అమలు చేశారు. ప్రస్తుతం కర్పూరీ ఠాకూర్ భారత రత్న ఇవ్వడం పట్ల కాంగ్రెస్‌పార్టీ బిజెపిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతోంది. బిజెపి నిరాశతో నయవంచనతో ఏదో బలవంతంగా కర్పూరి ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చినట్లు కనిపిస్తోందని మండిపడింది. అయితే కర్పూరీకు భారతరత్న ఇవ్వడాన్ని స్వాగతించింది కాగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మాత్రంభారత ప్రధానమంత్రి నరేంద్రమోడీని ప్రశసంలతో ముంచెత్తారు. పూర్తిక్రెడిట్ మోడీకే వెళ్తుందన్నారు. కాగా జెడియు గతకొన్ని సంవత్సరాల నుంచి భారతరత్న కర్పూరీ ఠాకూర్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. ఎట్టకేలకు నితీష్ కోరికను మోడీ మన్నించడం జరిగింది. ఆర్‌జెడీ చీఫ్ లాలూప్రసాద్ యాదవ్ కూడా తన రాజకీయ గురువు కర్పూరీ ఠాకూర్‌కు భారత రత్న ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. కాగా బీహార్ ప్రభుత్వం తమ రాష్ట్రంలో కుల ప్రాతిపదికన జనాభా లెక్కలు చేసింది. దీంతో బహుజనులకు లబ్ధిపొందే అవకాశం ఉందని లాలూ అన్నారు. అయితే అకస్మాత్తుగా కర్పూరీ ఠాకూర్‌పై భారతీయ జనతాపార్టీకి ఇప్పుడే ఎందుకు ప్రేమ పుట్టుకొచ్చిందన్న ప్రశ్నఉత్పన్నమవుతోంది. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 2014నుంచి ఇప్పటి వరకు అధికారంలోఉంది. అలాగే 2019లో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన శాసన సభ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని ప్రతిజిల్లాలో కనీసం ఒక్కరోడ్డుపేరు అయినా కర్పూరీ ఠాకూర్ పేరు పెడతామని ప్రకటించింది. బిజెపి అధికారంలోకి వచ్చింది. మరి అక్కడి ఎన్నిరోడ్లకు కర్పూర్ ఠాకూర్ పేరు పెట్టారో ఎవరికి తెలియదు. ఇక కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే దేశంలో 60 సంవత్సరాల పాటు అధికారంలో ఉంది. అదే సమయంలో బీహార్ సీఎంగా నితీష్‌కుమార్ ఎనిమిదిసార్లు పనిచేశారు. మరోసారి బిజెపితో జట్టుకట్టి ముచ్చటగా తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక లాలూ ప్రసాద్ యాదవ్‌కూడా దీర్ఘకాలం పాటు బీహార్ సీఎంగా ఉన్నారు. ఆయనతోపాటు ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం ములాయం సింగ్ యాదవ్‌లు కర్పూరీ ఠాకూర్‌ను తమ రాజకీయ గురువుగా గొప్పగా చెబుతుంటారు. మరి వీరంతా తమ రాజకీయ గురువు అని గొప్పగా చెప్పుకొనే వారే మరి ఠాకూర్ మెమొరియల్ నిర్మిస్తామన్న హామీ ఇప్పటికి ఎందుకు నెరవేర్చలేదో జవాబు చెప్పాలి. ఒకసారి అమెరికాకు చెందినవిద్యావేత్త ఒకరు జయప్రకాశ్ నారాయణ్‌ను కర్పూరీ ఠాకూర్ గురించి ఆయన తీసుకువచ్చిన రిజర్వేషన్ పాలసీ గురించి ప్రశ్నిస్తే దానికి జేపీ సమాధానమిస్తూ ఆయన చాలా దూకుడుపోతూ ఉన్నాడు. అవి జరగాల్సిన సమయంలో మాత్రమే జరుగుతాయి అనిఅన్నారు. ప్రస్తుతం ఆయన చెప్పిన మాట వాస్తవ రూపం దాలుస్తోంది ఎందుకంటే బీహార్‌లో నితీష్‌కుమార్ కులాల ప్రాతిపదికన జనాభా లెక్కలు చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ కూడా అధికారంలోకి వస్తే తాము కూడా కులప్రాతిపదిక జనాభా లెక్కలు చేపతామని ప్రకటించిది. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ప్రస్తుతం ప్రతి పార్టీ కులప్రాతిపదికన జనాభా లెక్కలకు మొగ్గుచూపుతున్నాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందడానికి మోడీ కూడా కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించారన్న విమర్శలు వినవస్తున్నాయి. రెండుసార్లు బీహార్‌ముఖ్యమంత్రిగా పనిచేసిన కర్పూరి ఠాకూర్ హార్ట్‌ఎటాక్‌తో 1988లో కన్నుమూశారు. ఆయన చనిపోయిన 36 సంవత్సరాల తర్వాత ఆయనకు మోడీ సర్కార్ భారతరత్న ప్రకటించింది. ఇక బీహార్ రాష్ట్రం విషయానికివస్తే ఇప్పటికి ఆయన ప్రభావం రాష్ట్రరాజకీయాలపై తీవ్రంగా ఉందనిచెప్పవచ్చు. అక్కడిప్రతిపక్ష పార్టీలుకూడా ఠాకూర్‌కు ఏనిజమైన వారసులంతా మనమని ప్రకటించుకుంటూన్నాయి. కాగా గత ఆయన వందవజయంతికి రెండు రోజుల ముందు రాష్ట్రపతి భవన్ కర్పూరీఠాకూర్‌కు భారత రత్న అవార్డును ప్రకటించింది. కర్పూరి జయంతి రోజు ఇటు జనతా దళ(యు)తో పాటు బిజెపి పాట్నా పెద్దఎత్తున మెగా షోనిర్వహించాయి. ఈరెండు పార్టీలు కర్పూరి ఠాకూర్‌ను వాడుకోవాల్సిన ఆగత్యం రాజకీయ పార్టీలకు ఏర్పడుతోంది. ప్రస్తుతం బీహార్‌లోని యువకులకు ఠాకూర్ గురించి పెద్దగా తెలియదు. ఆయన నీతినిజాయితీ గురించి పెద్దలను అడిగి తెలుసుకుంటారు. ఇక ఠాకూర్ విషయానికి వస్తే ఆయన మండల కమిషన్ సిఫారసుకంటే ముందే 1978లోనే వెనుకబడిన కులాలవారికి కోటా ప్రకటించారు. ఆయన కోటా ప్రకటించగానే రాష్ట్రంలో కులాల మధ్యచిచ్చు రెపినట్లయింది. తనను ఎంత దుర్భాషలాడిన ఆయన పట్టించుకోకుండా సమాజంలోని అట్టడుగువర్గాలకు న్యాయం చేయాలని పట్టుదలతో రిజర్వేషన్లను కొనసాగించారని ఠాకూర్ రాజకీయ సెక్రటరీ అబ్దుల్‌బారీ సిద్ధిఖీ చెబుతుంటారు. ఆయన వారసత్వం రాజకీయాలకు దూరంగా ఉంటారు. కర్పూరీ ఠాకూర్ చనిపోయిన తర్వాత ఆయన కుమారుడి రామ్‌నాథ్ ఠాకూర్‌ను లాలూప్రసాద్ యాదవ్, తర్వాత నితీష్‌కుమార్ రాజకీయాల్లో ఆహ్వానించి టిక్కెట్‌ఇచ్చారు. ప్రస్తుతం ఆయన జెడియు తరపున రాజ్యసభ ఎంపీగా కొనసాగుతున్నారు. ●

# కాంగ్రెస్‌కు 40 సీట్లయినా రావాలని కోరుతున్నా

## రాజ్యసభలో ఛలోక్తులు విసిరిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి7:** కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని చర్చలో భాగంగా ప్రధాని బుధవారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరి కొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయి. వారు నామాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. మనదేశ భూగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువుకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి పాటాలు చెబుతోంది' అనిప్రధాని మండి పడ్డారు. కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోడీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ,ఎస్టీలకు అన్ని పదవుల్లోనా విశేష ప్రాధాన్యం ఇచ్చాం.తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతి చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు.1990లో కేంద్రంలోమా మద్దతులో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించింది అని మోడీ గుర్తు చేశారు. ఇటీవల పశ్చిమబెంగాల్ నుంచి కాంగ్రెస్‌కు ఓ సవాల్ ఎదురైంది.హస్తం పార్టీ 40స్థానాలు కూడా సాధించలేదని అన్నారు. కనీసం 40సీట్లైనా గెలవాలను నేను కోరుకుంటున్నా' అని ప్రధాని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాజ్యాసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. 'వచ్చే ఎన్నికల్లో మీకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని ఆశ్చర్యపోయా. బహుశా ఆ రోజు వారి స్పెషల్ కమాండర్ల ఇద్దరు ఆ రోజు సభకు రాలేదేమో' అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. 'కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తిని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూత బడుతోంది. వారు తమ యువరాజును స్టారప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ ఆయన కనీసం దేన్నీ స్టార్ట్‌చేయడు' అని ఎద్దేవా చేశారు.



# పెళ్లి రోజున జైల్లో సోరెన్

## తానొక వీరుడి భార్యనంటూ సతీమణి ట్వీట్

**రాంచీ, ఫిబ్రవరి 7:** భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయిన ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రస్తుతం జైల్లో ఉన్న విషయం విదితమే. బుధవారం తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన సతీమణి కల్పనా సోరెన్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'ఝార్ఖండ్‌ను కాపాడేందుకు హేమంత్ సోరెన్ పోరాడుతున్నారు. కొందరు చేస్తున్న కుట్ర తల వంచలేదు. ఓటమిని అంగీకరించలేదు. బుధవారం మా 18వ వివాహ వార్షికోత్సవం. కానీ ప్రస్తుతం తన కుటుంబంతో లేరు. అయినా నేనేమీ బాధపడట్లేదు. ఎందుకంటే నేనొక వీరుడి భార్యను. ఆయనలా క్లిష్ట పరిస్థితుల్లోనూ ధైర్యం కూడగట్టుకుని సంతోషంగా ఉంటా. చిరునవ్వు చెదరనివ్వకుండా ఆయనకు అండగా ఉంటాను. హేమంత్ త్వరలో ఇంటికి తిరిగి వస్తారని నమ్ముతున్నా' అంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. గతంలో తాము దిగిన ఓ ఫోటోను షేర్ చేశారు. మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న 'హేమంత్ సోరెన్ సిఎం పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. గంటల పాటు ప్రశ్నించిన అనంతరం ఇడి అరెస్టు చేసింది. రాజకీయ సంక్షోభం నెలకొన్న ఝార్ఖండ్‌లో జెఎంఎం సీనియర్ నేత చంపయీ సోరెన్ ముఖ్యమంత్రిగా పీఠమెక్కారు.



# పాక్‌లో పేలుళ్లు

## 26 మంది మృతి

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** నైరుతి పాకిస్థాన్‌లో బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో రెండు బాంబుల పేలుళ్ల బుధవారం చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లలో 26 మంది మృతిచెందినట్లు ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. ఈ ఘటనలో సుమారు 24 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు.క్షతగాత్రులను స్థానిక అస్పత్రికి తరలించారు.వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇక దేశంలో సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ రేపు జరగనున్న ఈ పేలుళ్ల స్వతంత్ర అభ్యర్థి ఎన్నికల కార్యాలయం వద్ద జరగటం గమనార్హం. మరోవైపు ఈ బాంబుదాడులకు ఎవరు బాధ్యత వహిస్తూ ప్రకటన వెల్లడించలేదు.

# 'గేట్‌వే ఆఫ్ ఇండియా' సమీపంలో పడవ కలకలం



**ముంబై, ఫిబ్రవరి 7:** ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా సమీపంలోని అరేబియా సముద్రంలో అనుమానాస్పద పడవ కలకలం సృష్టించింది. కువైట్ నుంచి ముంబైకి చేరుకున్న ఈ పడవను మంగళవారం సాయంత్రం సముద్ర గస్తీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న ముగ్గురిని కస్టడీలోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే ఈ పడవలో ఎలాంటి ఆయుధాలు, అనుమానాస్పద పదార్థాలు లభించలేదు. ముగ్గురిని తమిళనాడులోని కన్యాకుమారికి చెందిన ఆంటోనీ, నిడిసో, డిటో, విజయ్ ఆంటోనీగా గుర్తించరు. మత్స్యకారులైన వీరు కువైట్‌లోని ఓ ఫిషింగ్ కంపెనీలో పనిచేస్తున్నట్లు విచారణలో తేలింది. యజమాని పని చేయించుకుని సరిగా జీతం చెల్లించకపోగా, చిత్రహింసలకు గురిచేసేవాడని ఆరోపించారు. తమ పాస్‌పోర్టులను ఇవ్వకపోవడంతో తప్పించుకునేందుకు యజమాని పడవను దొంగిలించినట్లు అంగీకరించారు. 12 రోజుల పాటు ప్రయాణించామని, రేషన్ ఖాళీ కావడంతో నాలుగు రోజులుగా ఆకలితో ఉన్నామని తెలిపారు. గస్తీని దాటుకుని కువైట్ పడవ ముంబై తీరానికి ఎలా వచ్చిందన్న దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన సముద్ర భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. 2008లో కొందరు పాక్ ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ముంబైలోకి ప్రవేశించి మారణహోమానికి పాల్పడిన విషయం విదితమే.

# ఆస్ట్రేలియా పార్లమెంటులో భగవద్గీతపై ప్రమాణం

## చరిత్ర సృష్టించిన సెనెటర్



**కాన్‌బరీ,ఫిబ్రవరి 7:** బ్రిటన్ పార్లమెంట్‌లో ప్రధాని రిషి సునాక్ భగవద్గీతపై ప్రమాణం చేయడం భారతీయులకు ఎంతో గర్వంగా అనిపించింది. వలసపాలనతో మనదేశాన్ని పాలించిన ఆంగ్లేయుల దేశంలో మన భారత సంతతి వ్యక్తి రిషిసునాక్ ప్రధాని కావడం, మన హిందుమత గ్రంథం భగవద్గీతపై ప్రమాణం చేయడం ప్రతి భారతీయునికి భావోద్వేగానికి గురిచేసింది. అలా అందరి దృష్టిని ఆకర్షించాడు రిషి సునాక్ .మళ్లీ అదే తరహాలో ఆస్ట్రేలియా పార్లమెంటులో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమయ్యింది. అంతే కాకుండా ఆస్ట్రేలియన్ పార్లమెంట్ చరిత్రలో తొలిసారి ఓ చారిత్రక ఘట్టానికి వేదికయ్యింది. భారత సంతతికి చెందిన బారిస్టర్ వరుణ్ ఘోష్ ఆస్ట్రేలియా పార్లమెంటు సాక్షిగా భగవద్గీతపై ప్రమాణం చేశారు. ఆస్ట్రేలియన్ పార్లమెంట్ చరిత్రలో సాధించిన తొలిసభ్యుడిగా చరిత్ర సృష్టించారు. హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీత. ఇప్పటికీ మన కోర్టులో దీనిపై ప్రమాణం చేస్తారు. మన చట్టసభల్లో భగవంతుని సాక్షిగా,మనస్సాక్షిగా మన ప్రజా ప్రతినిధులు ప్రమాణం చేస్తారు. కానీ, ఆస్ట్రేలియన్ పార్లమెంట్‌లో మన పవిత్ర గ్రంథంపై భారతీయ సంతతికి చెందిన సేనెటర్ ప్రమాణం చేసి తొలి ఆస్ట్రేలియన్ సెనేటర్‌గా చరిత్ర సృష్టించారు.

# అమెరికాలో మూత పడుతున్న బ్యాంకులు

## ఒక్కనెలలోనే139 బ్యాంకులు క్లోజ్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:**అగ్రరాజ్యం అమెరికాలో రికార్డు స్థాయిలో బ్యాంకులు మూత పడుతున్నాయి. అక్కడి బ్యాంకులు గతనెలలో ఒక్క వారంలో 37 బ్యాంచ్‌లను మూసివేయడానికి అనుమతిని కోరాయి. మూసేస్తున్న బ్యాంచ్‌లలో మూడింట రెండువంతుల బ్యాంక్ ఆఫ్ అమెరికా, టీడీబ్యాంక్, కీ బ్యాంక్ శాఖలే ఉన్నాయి. అమెరికాలో బ్రాంచ్‌లను మూసేస్తున్నబ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ అమెరికా ముందు వరుసలో నిలిచింది. ఇది గత సంవత్సరం దాదాపు 160 శాఖలను మూసేసింది. మొదటి నెలలోనే 30 బ్రాంచ్‌లు మూసేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఈధోరణి ఇంతటితో తగ్గేలా కనిపించడం లేదు. యూఎస్ బ్యాంకుల నియంత్రణ సంస్థ 'ఆఫీస్ ఆఫ్ దకంప్ట్రోలర్ ఆఫ్ ద కరెన్సీ' నుంచి సమాచారం ఆధారంగా జనవరి 21నుంచి 27 వ తేదీ వరకు మూతబడిన బ్యాంకు బ్రాంచ్‌ల వివరాలను డైలీ ఈమెయిల్ కథనం పేర్కొంది. అమెరికాలో ఏదైనా బ్యాంక్ బ్రాంచ్‌ను మూసివేయాలనుకున్నా లేదా కొత్తది ఏర్పాటు చేయాలనుకున్నా ఒసీసీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది.యూఎస్ బ్యాంకుల నియంత్రణ సంస్థప్రకారం ..గత జనవరి నెలలో మొత్తం 139 మంది షెడ్యూల్డ్ బ్యాంక్ బ్రాంచ్‌లు శాశ్వతంగామూతపడ్డాయి. 2023లో నెలవారీ సగటు కంటే ఇది అధికం. మరో వారంలో 41 శాఖలు మూసివేస్తామని అమెరికా బ్యాంకులు గత నెలలోనే ప్రకటించాయి.

# గాడిద, బండి, వంకాయ్, వాష్ బేసిన్..

## పాక్ ఎన్నికల్లో వి-చిత్ర గుర్తులు!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** పాక్ ఎన్నికలను ప్రపంచమంతా ఆసక్తికరంగా చూస్తోంది. ఈ ఎన్నికల్లో మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన నవాజ్ షరీఫ్ తిరిగి ప్రధాని రేసులో ముందున్నారు. షాబాజ్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన బిలావల్ భుట్టో కూడా ప్రధాని పదవికి పోటీపడుతున్నారు. కాగా ఎన్నికల కోసం కమిషన్ జారీచేసిన విచిత్రమైన ఎన్నికలగుర్తులుఏవో ఇప్పుడు తెలుసు కుందాం. మొబైల్ ఫోన్ ఛార్జర్, సిమ్‌కార్డ్, గాడిద బండి, వంకాయ్, బూట్లు, బాటిల్, వాష్ బేసిన్, నెయిల్ కట్టర్, స్క్రూ, స్పూన్, తవా, షటిల్ కాక్ ఇవన్నీ ఎన్నికల సంఘం అభ్యర్థులకు కేటాయించిన గుర్తులే. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారు అమీర్ మొఘల్ వంకాయ్ ఎన్నికల గుర్తును పొందారు. ఎన్నికల సంఘం ఉద్దేశపూర్వకంగా తమకు అవమానకరమైన, విచిత్రమైన ఎన్నికల గుర్తులను కేటాయించిందని పలువురు అభ్యర్థులు ఆరోపించారు.

పాకిస్థాన్‌లో ఓటింగ్ కోసం 26 కోట్ల బ్యాలెట్ పేపర్లను ప్రింట్ చేశారు. పాక్‌లోని మొత్తం 22 కోట్ల జనాభాలో 12.69 కోట్లమంది ఓటర్లు నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకోనున్నారు.నవాజ్ షరీఫ్, బిలావల్ భుట్టో, ఇమ్రాన్ ఖాన్ ఈముగ్గురూ పాక్ రాజకీ యాల్లో కీలక పాత్ర పోషించారు. వీరికి చెందిన పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్, పాకిస్థాన్- తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్, పాకిస్థాన్ పార్టీ పీపుల్స్ పార్టీ అభ్యర్థుల మధ్యే గట్టి పోటీ ఉండనుంది.

# యూసిసిపై ఎంఐఎం చీఫ్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఉత్తరాఖండ్ ప్రభుత్వం తాజాగా అక్కడి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన యూనిఫాం సివిల్‌కోడ్ పూర్తిగా హిందూ కోడ్ అని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఒవైసీ అభివర్ణించారు. ఈ విషయమై బుధవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. హిందువుల కోడ్ అయిన యూసిసిని ముస్లింలతో పాటు ఇతర మతాల వాళ్లకు వర్తింపచేస్తున్నారని ఒవైసీ మండిపడ్డారు. కోడ్‌లో హిందూ అవిభక్త ఫ్యామిలీను ఎందుకు ముట్టుకోలేదని ప్రశ్నించారు. ఇతర మతాలవాళ్ల సంప్రదాయాలను ముస్లింలు ఆచరించాలని చట్టంలో పేర్కొనడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం తమకు తమ మతాచారాలను ఆచరించే హక్కు ఉందని గుర్తు చేశారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం దివాళా తీసే పరిస్థితుల్లో ఉన్నప్పుడు సిఎం పుష్కర్‌సింగ్ యూసిసి బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి సమస్యను పక్కదారి పట్టించడంపై ఒవైసీ విమర్శలు గుప్పించారు.

# కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు

## మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు జారీ చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీసులకు సిఎం స్పందించకపోవడంతో దర్యాప్తు సంస్థ కోర్టును ఆశ్రయించింది. కేజ్రీవాల్ విచారణకు సహకరించడం లేదంటూ రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో ఇడి ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం సిఎంకు సమన్లు ఇచ్చింది. ఫిబ్రవరి 17న ఆయన వ్యక్తిగతంగా కోర్టు ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు, కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు సమన్లు ఇవ్వడంపై ఆప్ స్పందించింది. న్యాయస్థానం జారీ చేసిన ఆర్డర్‌ను అధ్యయనం చేస్తున్నామని, అందుకు తగినవిధంగా చర్యలు తీసుకుంటామని ఆప్ నేత జాస్మిన్ షా తెలిపారు. ఈ కేసులో ఇడి ఇప్పటికే అయిదు సార్లు కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తొలుత నవంబరు 2న, ఆ తర్వాత డిసెంబరు 21, జనవరి 3, జనవరి 18న, ఫిబ్రవరి 2న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. కానీ, వివిధ కారణాలు చూపి ఆయన వాటిని తిరస్కరించారు. ఇవి చట్టవిరుద్ధమని, రాజకీయ కుట్రలో భాగంగానే తనను విచారణకు పిలుస్తున్నారని కేంద్రాన్ని దుయ్యబట్టారు.

కాగా, మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే సిబిఐ కేజ్రీవాల్‌ను విచారిం చింది. గతేడాది ఏప్రిల్‌లో ఆయనను 9 గంటల పాటు ప్రశ్నించారు. ఇప్పుడు ఇడి నమోదు చేసిన కేసులోనూ ఆయనకు సమన్లు అందాయి. ఇక, ఇదే కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ అరెస్టయి జైల్లో ఉన్నారు.

# ఫుడ్ పాయిజన్

## రెండు వేల మందికి అస్వస్థత

**ముంబై, ఫిబ్రవరి 7:** కలుషిత ఆహారం తీసుకోవడంతో దాదాపు రెండు వేల మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన మహారాష్ట్రలో బుధవారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే, నాందేడ్ జిల్లాలోని ఓ గ్రామంలో మతపరమైన కార్యక్రమం జరిగింది. ఇందులో వేలాదిమంది పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన భోజనం తిన్న కొందరు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో నీరసించారు. తొలుత 150 మందిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత వందల మంది ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాకుండా 870 మంది ఇదే సమస్యతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో రోగుల కోసం అదనంగా పడకలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించ లేదు. ప్రస్తుతం ఆసుపత్రిలో చేరిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు పేర్కొన్నారు. ఎక్కువ మందిలో ఈ లక్షణాలు కనిపించడంతో రోగుల నుంచి నమూనాలు సేకరించారు. ప్రభావిత గ్రామాల్లో సర్వే కోసం ఐదు వైద్య బృందాలను నియమించారు. వీటితో పాటు రెస్పాన్స్ టీమ్‌ను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# ఆ విమానం డోర్‌కు నాలుగు బోల్టులు లేవు

## బాంబు పేల్చిన బోయింగ్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** గాల్లో ఉండగా విమానం డోర్ ప్లగ్ ఊడిపోయి ప్రయాణికులకు ముచ్చెమటలు పట్టించిన అలాస్కా ఎయిర్‌లైన్స్ ఘటనలో కళ్లుబైర్లు కమ్మే నిజాలు బయటకొచ్చాయి. ప్రమాదానికి కారణమైన డోర్‌కు ఏకంగా నాలుగు బోల్టులు లేవని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఒక రిపోర్టుకు సమాధానంగా బోయింగ్ ఈ విషయాన్ని బహిర్గతం చేసింది. జరిగిన దానికి తాము పూర్తిగా బాధ్యత వహిస్తామని పేర్కొంది. ఈ మేరకు బోయింగ్ సిఇఒ డేవ్ చల్హౌన్ ఒక ప్రకటన విడుదల చేశారు. 'మా ఫ్యాక్టరీ నుంచి బయటకు వచ్చిన విమానాల్లో ఇటువంటి ఘటనలు కచ్చితంగా జరగకూడదు. మేము మా వినియోగదారులు, వారి ప్రయాణికుల కోసం అత్యుత్తమ ఉత్పత్తులను తయారు చేస్తాయి. సంస్థ ఉత్పత్తుల్లో నాణ్యతను మరింత బలోపేతం చేసేందుకు సమగ్ర ప్రణాళికను అమలుచేస్తున్నాం' అని పేర్కొన్నారు. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్‌టిఎస్‌బి) దర్యాప్తు నివేదిక విడుదల చేసింది. ఆప్షనల్ ఎగ్జిట్ ద్వారం వద్ద అమర్చిన ప్యానల్‌లో నాలుగు బోల్టులు అమర్చలేదని తేల్చారు. ఇది చాలా తీవ్రమైన తప్పు అని ఎఫ్‌ఎఎను పర్యవేక్షించే ప్రతినిధి రిక్ లార్సెన్ ఆందోళన వ్యక్తం చేశారు. రీఇన్‌స్టాల్ సమయంలో ఈ తప్పు జరిగినట్లు గుర్తించారు. ఆ డోర్ ప్లగ్‌ను స్పిరిట్ ఏరోసిస్టమ్స్ అనే సంస్థ తయారు చేసింది. గతంలో ఇది బోయింగ్ అనుబంధ సంస్థ.

మలేషియాలోని ప్లాంట్‌లో దీనిని తయారు చేసి అమెరికాకు ఎగుమతి చేశారు. జనవరి మొదటి వారంలో అలాస్కా ఎయిర్‌లైన్స్‌కుచెందిన బోయింగ్ 737 మ్యాక్స్ 9రకం విమానం 177 మంది ప్రయాణికులతో గాల్లో ఉండగా, డోర్ ప్లగ్ ఊడిపోయింది. పోర్ట్ ల్యాండ్‌నుంచి ఒంటారియోకు బయల్దేరిన విమానాన్నిఅత్యావసర ల్యాండింగ్ చేశారు. ఈ ఘటన తర్వాత అమెరికా ఎఫ్ఎఎ బోయింగ్ భద్రతా ప్రమాణాలపై పూర్తిస్థాయిలో దృష్టిసారించింది. చాలా విమానాల్లో తనిఖీలు నిర్వహించి పలు లోపాలను గుర్తించింది. భారత్‌లో కూడా ఈ రకం విమానాలపై డిజిసిఎ దృష్టి సారించింది.

# ఉద్యోగుల సమ్మెతో వందలాది లుఫ్తాన్సా విమానాలు రద్దు



**బెర్లిన్, ఫిబ్రవరి 7:** జర్మనీ గ్రౌండ్ సమ్మెకు దిగడంతో లుఫ్తాన్సాకు చెందిన వందలాది విమానాలు రద్దుయ్యాయి. జర్మనీకి చెందిన ప్రముఖ విమానయాన సంస్థలు లుఫ్తాన్సాకు సమ్మె దెబ్బ తలిగింది. తమ డిమాండ్ల సాధనకు జర్మనీలోని ఐదు విమనాశ్రయాల్లోని గ్రౌండ్ స్టాఫ్ సమ్మెకుదిగడంతో వందలాది విమానాలను ఆ సంస్థ రద్దు చేయల్సి వచ్చింది చెక్-ఇన్, ఎయిర్ క్రాఫ్ట్ హ్యాండ్లింగ్, మెయింటెయినెన్స్, సరకు రవాణా సిబ్బంది ఒక రోజు సమ్మెకు దిగడంతో ఈ పరిస్థితి తలెత్తింది. దీని ప్రభావం సుమారు లక్షమంది ప్రయాణికులపై పడినట్లు అంచనా వేస్తున్నారు. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్, బెర్లిన్, డ్యూసెల్డార్ఫ్, హ్యాంబర్గ్ విమానాశ్రయాల్లో పనిచేసే గ్రౌండ్ స్టాఫ్ బుధవారం ఉదయం 4గంటల నుంచి 27 గంటలపాటు సమ్మెకు దిగారు. వేతనాల పెంపు కోరుతూ యూనియన్ నేతృత్వంలో 25వేల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఉచితంగా రీబుక్ చేసుకునే సదుపాయాన్ని లుఫ్తాన్సా కల్పించింది. దేశీయ విమనాల్లో ప్రయాణించేవారు తమ టికెట్లను రైల్ వోచర్లుగా మార్చుకునే వెసులుబాటును ఇచ్చింది. ఒక్క ఫాంక్‌ఫర్ట్‌లోనే 600 విమానాలు రాకపోకల్లో 80-90శాతం రద్దు చేసినట్లు సంస్థ తెలిపింది. జర్మనీలో ఈ తరహా సమ్మెలు నిత్యకృత్యం కావడంతో ప్రయాణికులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు.

# ఇండియా కూటమికి మరో షాక్

## ఎన్డీఎలో చేరనున్న మరో పార్టీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఇండియా కూటమి నుంచి మరో పార్టీ తెగదెంపులు చేసుకునేందుకు సిద్ధమైంది. ఉత్తరప్రదేశ్‌లోని రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ ప్రస్తుతం ఇండియా కూటమిలో ఉండగా ఆ పార్టీకి బిజెపి వైపు నుంచి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఇండియా కూటమిలో ఉందో లేదో క్లారిటీ లేని సమాజ్ వాది పార్టీతో ఇటీవలె రాష్ట్రీయ లోక్‌దళ్ పార్టీ సరికొత్త పొత్తును ప్రకటించింది. ఈ క్రమంలోనే రాష్ట్రీయ లోక్‌దళ్‌తో పొత్తు కోసం బిజెపి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఆ పార్టీకి భారీగా సీట్లు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జాట్‌లు, దక్షిణ ఉత్తరప్రదేశ్‌లోని రైతుల్లో మంచి పట్టున్న రాష్ట్రీయ లోక్‌దళ్, ఆర్‌ఎల్‌డితో పొత్తు పెట్టుకోవడం ద్వారా దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక సీట్లు సాధించాలని బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే ఆర్‌ఎల్‌డిని ఎన్డీఎలో కలుపుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలోనే 5న పార్లమెంటు స్థానాలతో పాటు 2 మంత్రిపదవులను ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్‌ఎల్‌డి నేషనల్ ఛైర్మన్ జయంత్ చౌదరిని కాక పడుతోందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీని వల్ల యుపిలో సమాజ్ వాదితో దోస్తి వదిలేసి తమ వైపు జయంత్‌చౌదరి వస్తారని బిజెపి ఆశలు పెట్టుకుంది. అయితే యుపిలో ఆర్‌ఎల్‌డి, సమాజ్‌వాది పార్టీ చాలాకాలంగా పొత్తులో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు ఇప్పటివరకు ఇండియా కూటమిలో ఉండగా గత నెలలోనే ఇండియా కూటమి కాకుండా వేరుగా పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించాయి. ఈ క్రమంలోనే ఈ 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆర్‌ఎల్‌డికి 7 లోక్‌సభ స్థానాలు ఇచ్చేందుకు సమాజ్‌వాది పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. జనవరి 19వ తేదీన సమాజ్‌వాది పార్టీ, రాష్ట్రీయ లోక్‌దళ్ పొత్తును ప్రకటించాయి. అయితే ఆర్‌ఎల్‌డికి ఈ ఎన్నికల్లో 2 లోక్‌సభ స్థానాలు, ఒక రాజ్యసభ స్థానంతోపాటు యుపిలో అధికారంలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో రెండు మంత్రి పదవులు ఇచ్చేందుకు బిజెపి ఆఫర్ ఇచ్చినట్లు సమాచారం. అయితే వీటికి అదనంగా కనీసం 3 లోక్‌సభ స్థానాలు, మరొక కేంద్రమంత్రి పదవి కావాలని ఆర్‌ఎల్‌డి పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు మాజీ ప్రధాని, యుపి మాజీ సిఎం చరణ్‌సింగ్‌కు మరణానంతరం భారతరత్న ఇవ్వాలని మరో డిమాండ్‌ను తెరపైకి తీసుకువస్తోంది. ప్రస్తుతం ఆర్‌ఎల్‌డి నేషనల్ ఛైర్మన్‌గా ఉన్న జయంత్ చౌదరి రాజ్యసభ సభ్యుడు కాగా మాజీ ప్రధాని చరణ్‌సింగ్ మనవడు కూడా కావడం గమనార్హం.

# కేంద్ర నిధులు రాబట్టేందుకు ఢిల్లీలో కర్ణాటక సర్కారు ధర్నా


**బెంగళూరు,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటక ప్రతీ సంవత్సరం కేంద్రసర్కారు పెద్దఎత్తున పన్నులు చెల్లిస్తున్నా కూడా కర్ణాటకకు నిధుల విడుదల్లో పక్షపాతం చూపుతుందని ఆరోపిస్తూ కర్ణాటక ప్రభుత్వం సిఎం నాయకత్వంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించింది.దీంట్లో పాలకపక్షానికి చెందిన మంత్రులతో పాటు 136మంది శాసన సభ్యులు రాజ్యసభలోక్‌సభ సభ్యులు విధాన పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.సిఎం సిద్ధరామయ్య సభలో మాట్లాడుతూ కర్ణాటకకు గత అయిదు సంవత్సరాల్లో న్యాయంగా రావాల్సిన నిధుల్లో భారీగా కోతపడిందని సుమారు 1.87 లక్షలకోట్ల రూపాయలు రావాల్సిఉందని చెప్పారు. నిరుడు కేంద్ర బడ్జెట్‌లో అప్పర్‌భద్రా ప్రాజెక్ట్ ఆధునికీకరణకు 5300కోట్లు ప్రకటించి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని చెప్పారు.స్పెషల్‌గ్రాంట్స్ కింద మరో 6500కోట్లు ప్రకటించి వాటిని కూడా మంజూరు చేయలేదని అన్నారు.ఏటా కర్ణాటక నుంచి సర్‌చార్జీ,సెస్,జీఎస్టీ ఇతర పన్నుల కింద నాలుగులక్షల 38వేలకోట్ల రూపాయలను చెల్లిస్తున్నా కూడా కర్ణాటకకు నిధుల పంచేందుకు కేంద్రం పక్షపాతం చూపుతోందని ఆరోపించారు. నన్న తెరిగె, నన్న హక్కు (నాపన్నులు, నాహక్కు) ఆందోళనగా మా ప్రతిఘటన కొనసాగిస్తామని చెప్పారు.2018లో 28లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టి ఆనాడు కర్ణాటకకు 50వేలకోట్లను వాటాగా కేటాయించారు. తాజాగా 48లక్షల కోట్లు బడ్జెట్ ప్రకటించి అదే 50250కోట్లు కేటాయించారు.వాస్తవంగా మేము పెద్ద ఎత్తున పన్నులు చెల్లిస్తే నిధులు మాత్రం అరకొరగా ఇచ్చారని ఆరోపించారు.ఈ పక్షపాతాన్ని సహించలేకనే ఇవ్వాళ ఢిల్లీలో ధర్నా చేశామన్నారు. సభలో ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రత చర్యలు ముమ్మరం : కలెక్టర్, ఎస్పీలు వెల్లడి

ప్రభాతవార్త–ఏలూరు : రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ప్రమాదాలు జరగడానికి గల కారణాలను అధ్యాయనం చేసి నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి అవసరమైన చర్యలపై జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతితో కలిసి కలెక్టర్ వెంకటేష్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పోలీసు, ఆర్అండ్బి, రవాణా, జాతీయ రహదారుల అధికారులు జాయింట్ తనిఖీచేసి రోడ్డు ప్రమాదాలు జరగడానికి దారితీసిన గత కారణాలను అధ్యాయనం చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గత ఏడాది 636 వివిధ రోడ్డు ప్రమాదాలు జరగ్గా వాటి మూలంగా 284 మంది మరణించారని మరో 617 మంది గాయాల బారిన పడ్డారన్నారు. అదే విధంగా వీటిలో 203 స్కూటర్ యాక్సిడెంట్లు కాగా వాటిలో 107 మంది హెల్మెట్లు ధరించకుండా ప్రమాదానికి గురైన వారు ఉన్నారన్నారు. హెల్మెట్లు ధారణపై ప్రత్యేక చర్యలు చేపట్టి తొలిగా సున్నితంగా హెచ్చరించి తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విషయంపై మరింత చైతన్యం తీసుకురావాలన్నారు. బిఐఎస్ నాణ్యత గల హెల్మెట్ లను ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారి డివైడర్లపై పెంచే మొక్కలకు నీటి సరఫరాకు వినియోగించే ట్యాంకర్లకు కిలో మీటరులోపు నుంచి భద్రత కోన్స్ వినియోగించడం లేదా డ్రిప్ సదుపాయం కల్పించడం చర్యలు తీసుకోవాలన్నారు. అలా కాకుండా ప్రమాదాలకు అస్కారం కలిగించే రీతిలో వ్యవహరిస్తే కేసు నమోదు చేయాలన్నారు. జిల్లాలో భీమడోలు ప్రాంతంలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను వైద్య ఆరోగ్య శాఖకు యుద్ధ ప్రాతిపధికపై సమర్పించాలని డిసిహెచ్ ను కలెక్టర్ ఆదేశించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో పోలీసు, రవాణ శాఖ ఆధ్వర్యంలో బోర్డర్ చెక్ పోస్టులు తదితర అంశాలపై ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ డి. మేరి ప్రశాంతి మాట్లాడుతూ రహదారి భద్రత అందరి బాధ్యతగా గుర్తెరగాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలతో పాటు ప్రతి ఒక్కరూ కూడా రోడ్డు నిబంధనలు తుచ తప్పక పాటిస్తే ప్రమాదాలు నివారించడంతో పాటు కొన్ని ప్రాణాలను కాపాడుకోగలుతామన్నారు. జిల్లా పరిధిలోని పలు ప్రమాదాలకు అస్కారం కలిగియున్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు తాత్కాలిక, ధీర్ఘకాలిక నివారణకు ముందుకు రావాలన్నారు.



ఆర్అండ్బి ఎస్ఇ జాన్ మోషే మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోడ్లకు పడిన గుంతలను పూర్తిచేసే పనులను రూ.30 కోట్లతో చేపట్టి మార్చి 15 నాటికి పూర్తి చేస్తామని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఉప రవాణా కమీషనరు ఎస్. శాంతకుమారి మాట్లాడుతూ హిట్ అండ్ రన్ ప్రమాదాలకు సంబంధించి మరణించిన వారికి రూ.2 లక్షలకు, గాయాలు పడిన వారికి రూ.50 వేలకు పరిహారం పెంచడం జరిగిందన్నారు. సమావేశంలో ఉప రవాణా కమీషనరు ఎస్.శాంతకుమారి, డిసిహెచ్ఎస్ పాల్ సతీష్, మున్సిపల్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, ఆర్అండ్బి ఎస్ఇ జాన్ మోషే, ఏలూరు డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్టిఓలు కె.శ్రీహరి, ఎండి మధాని, ఎంవిఐలు కెవిఎస్.ప్రసాద్, జి.ప్రసాదరావు, పలువురు జాతీయ రహదారి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు

వార్త

# పేదల ఆరోగ్యం పై జగనన్న శ్రద్ధ



ప్రభాతవార్త.... నరసాపురం : ఈరోజు ఉదయము 9.00 గంటలకు నరసాపురం పురపాలక సంఘ పరిధిలోని.వలవల వారి విధి సచివాలయం లో 14.15 గల వార్డులకు గాను జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 హెల్త్ క్యాంప్ ప్రారంభించారు. ఈకార్యక్రమనికి ముఖ్యఅతిథిగా నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ జయరాజు.మోకా రాజు మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు మోహన .సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి తలపెట్టిన మహా యజ్ఞమే జగనన్న ఆరోగ్య సురక్ష : మేయర్ నూర్జహాన్



ప్రభాతవార్త–ఏలూరు : ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సొంత గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు పొందడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన మహా యజ్ఞమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. పేజ్–2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం తంగెళ్ళమూడిలోని అర్బన్ హెల్త్ సెంటర్ (యుపిహెచ్ సి) వద్ద ఎంఆర్సి కాలనీ సచివాలయ పరిధిలోని ప్రజలకు స్పెషలిస్ట్ డాక్టర్లచే మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును ప్రారంభించిన మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 2023వ సంవత్సరం నవంబర్ నెలలో ఫేజ్–1 పూర్తయిందన్నారు. పేజ్–2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఈ సంవత్సరం జనవరి 1వ తేదీ నుండి ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో ప్రారంభమైనట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మన ఇళ్ల వద్దకే స్పెషలిస్ట్ డాక్టర్లను పంపి అందరి ఆరోగ్యాలను పరీక్షలు చేయించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సల కోసం ఆరోగ్య శ్రీ ద్వారా ఇతర హాస్పిటల్స్ కు పంపడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 25 లక్షల రూపాయల వరకు శస్త్ర చికిత్సలు చేయించుకునే సౌకర్యాన్ని కల్పించారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–1, ఫేజ్–2లో ఇప్పటివరకు 92 మంది డాక్టర్లు, 64 మంది స్పెషలిస్ట్ డాక్టర్లచే, 11,700 మందికి ఓపి నిర్వహించారన్నారు. 3 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. నరాలు సమస్యలతో బాధపడుతున్న వారికి, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలకు కూడా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో క్యాంపులు నిర్వహించడం సామాన్యమైన విషయంకాదని, అధికారులు, డాక్టర్లు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది అందరూ సమిష్టి కృషితో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస్ లక్ష్మీ శారద, నూకపెయ్యి సుధీర్ బాబు, కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, కార్పొరేటర్లు దేవరకొండ శ్రీను, నున్నా స్వాతి శ్రీదేవి, కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, హెల్త్ సెక్షన్ సూపర్డెంట్ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభం.



భీమవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :యు ఎస్, ఎన్ ఆర్ ఐ ఆత్మీయ సేవ సంస్థ సహకారంతో మాజీమంత్రి చేగొండి హరి రామ జోగయ్య ఆశీస్సులతో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో మండలంలోని తుందుర్రు, గొల్లవాణితిప్ప గ్రామాల్లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను బుధవారం జనసేన పార్టీ ప్రోటోకాల్ చైర్మన్, కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ మల్లినీడి తిరుమల రావు( బాబీ ) ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబీ మాట్లాడుతూ యూస్, ఎన్ ఆర్ ఐ ఆత్మీయ సేవ సంస్థ ద్వారా 2 తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారు. ముఖ్యంగా మహిళ సాధికారత కోసం ఎంత గానో కృషి చేస్తున్నారని తిరుమలరావు అన్నారు. దీనిలో భాగంగా భీమవరం నియోజకవర్గంలో మొదటి విడత గా తుందుర్రు, గొల్లవాణితిప్ప గ్రామాల్లో 50 చొప్పున వంద కుట్టు మిషన్లు శిక్షణ కాలం పూర్తి అయిన అనంతరం అందిస్తారన్నారు. . త్వరలో భీమవరం లో బ్యూటీషన్, కంప్యూటర్ కోర్స్ ఉచిత శిక్షణ ప్రారంభిస్తాని చెప్పారు. విదేశాల్లో ఉంటూ కూడా స్వదేశం మీద ప్రేమతో ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్న ఎన్ ఆర్ ఐ ఆత్మీయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు ఆరేటి వాసు, తాతపూడి రాంబాబు , సర్పంచ్ తిరుమల యామిని కృష్ణ , కె ఎస్ ఎస్ పి ఆర్ ఓ అంబటి విజయ్, కొట్టు సురేష్(మమ్మీ), కోయ సూరయ్య గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూజివీడు తెదేపా టికెట్ పై తొలగని సస్పెన్స్

## - పోటా పోటీగా పైరవీలు

చాట్రాయినూజివీడు,ఫిబ్రవరి7, ప్రభాతవార్త : నూజివీడు అసెంబ్లీ టిక్కెట్టు కోసంతెలుగుదేశం పార్టీలో పోటాపోటీగా నడుస్తుండటంతో నేటికీ సస్పెన్స్ విడలేదు.తెలుగుదేశం పార్టీ టికెట్ కావాలంటూ గతంలో రెండుసార్లు ఓటమి పాలైన మొదలుపైన వెంకటేశ్వరరావు తిరిగి బరిలోకి దిగాలని ఆశతో ఉండగా మరొక ప్రముఖ వ్యాపారవేత్త పర్వతలేం గంగాధర్ పోటీ పడుతూ వచ్చారు . ఈసారి ఎట్టైనా నూజివీడు సీటును కైవసం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ వర్గ పోరు తెలుగుదేశం పార్టీకి ఇబ్బందిగా మారటంతో పాటు పర్వతనేని గంగాధర కు టికెట్ వస్తే తెలుగుదేశం పార్టీ విజయం సాధ్యమని ఒక సర్వే ఇటీవల ప్రకటించడంతో టికెట్ ఎవరికి వస్తుందా అనేది డైనమాలో ఉండగా ప్రస్తుతం మరొక చిక్కొచ్చి పడింది. కొత్తగా పెనమలూరు వైసిపి ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తెలుగుదేశం పార్టీలకు వచ్చేందుకు సుముఖత చూపించడంతో టికెట్ ఆయనకే వస్తుందనేది విస్తృత ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే పర్వతలేని గంగాధర్ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో తిరుగుతూ పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆర్థికంగా ఉపయోగ పడగా దాదాపుగా నూజివీడు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటించిన ఆయనగ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవడంతో పాటుమౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టి ఆయన ప్రయత్నం ఆయనచేసుకున్నారు. ఇటీవల చంద్రబాబును కలిసిన పర్వతనేని టికెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తుండగా వ్యతిరేకవర్గం ముద్రబోయినకు వస్తుందని వాదించారు. ఏది ఏమైనా నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో వర్గ పోరు రోజురోజుకు పెరుగుతూ ఉండటంతో కార్యకర్తలు కూడా అయోమయ పరిస్థితిలో పడుతున్నారు. రెండు వర్గాలను ఏకం చేసేందుకు అధిష్ఠానం నుండి పలువురు రంగంలోకి దిగినప్పటికీ ఆ సమయంలో తప్ప తరువాత షరా మామూలుగా మారింది. టికెట్ ఎవరికి వచ్చిన కలిసికట్టుగా పనిచేస్తామని బయటికి చెప్పినప్పటికీపార్టీ ఆదేశాలు మేరకు జరిగే కార్యక్రమాలు కూడా విడివిడిగా జరుపుకుంటున్నారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చింతలపూడి రా కదలిరా కార్యక్రమానికి విచ్చేయగా సారధి మనషులు నూజివీడు నియోజకవర్గం లోని పలు గ్రామాలలో తిరిగి జన సమీకరణ చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు టికెట్ ఆశించిన వారిలో ముద్రబోయిన వెంకటేశ్వరరావు, పర్వతనేని గంగాధర్ లతోపాటు మూడో వ్యక్తి ప్రవేశం కావడంతో ఎవరికి టిక్కెట్ వస్తుందనేది అయోమయంలో పడింది. ఏది ఏమైనా తెలుగుదేశం పార్టీలో గ్రూపు తగాదాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరంగా మారే అవకాశాలు లేకపోలేదు. నూజివీడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలంటే ముందుగా టిక్కెట్టు ఎవరికనేదిప్రకటిస్తే మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

# బాబు వస్తే రైతుల కష్టాలు తీరతాయి

ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం పట్టణంలో నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆదేశాల మేరకు 27వ బూత్ లో బూత్ కన్వీనర్ అంతర్వేది సూర్యచంద్రరావు బాబు బాబు షురిటి భవిష్యతుకు గ్యారింట్రీ కార్యక్రమం ఇంటింటికీ తిరిగి నిర్వహించారు తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చినా హనీలను వివరించారు సంవత్సరానికీ 3 గ్యాస్ సిలిండర్లు ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి జిల్లాలో మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం రైతులకు సంవత్సరానికీ 20,000 ఇంట్లో 18సంవత్సరాలు నిండినా ప్రతి మహిళకు సంవత్సరానికీ18,000, ఇంట్లో చదువుకునే ప్రతి విద్యార్థికి సంవత్సరానికీ 15,000 డిగ్రీ చదువుకుని ఉద్యోగం లెని వారికి యువగళం నిధికింద సంవత్సరానికీ 36,000 ప్రతి ఇంటికి తిరిగి స్థానీకులకు వివరించి తెలుగుదేశం జనసేన పార్టీలు అధికారం లోకి వచ్చినా వెంటానే మికు అందెల చేస్తామని నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ



ఇంచార్జి పొత్తూరి రామరాజు గారు అన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర అగ్నికుల క్షత్రియు సాదికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ క్లస్టర్ & పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు యూనిట్ ఇంచార్జ్ తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు మల్లాడి మూర్తి అందే రామకృష్ణ ఆకుల భుజంగరావు ముస్కుడి రవి చల్లబోయిన వాసు మరియు స్థానిక తెలుగుదేశం జనసేన పార్టీలా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# నరసాపురం పార్లమెంట్ ఎస్సీ లకు కేటాయించాల్సిందే

## - పార్లమెంట్ అసెంబ్లీ లో ఒక్క సీటు కూడా దళితులకు లేదు
## - త్వరలో అభ్యర్థిని ప్రకటిస్తాం .. సుందర్ కుమార్, న్యూటన్



భీమవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఎస్సీ అభ్యర్థికి సీటు కేటాయించాలని దళిత సంఘాల రాష్ట్ర నాయకులు గంటా సుందర్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరసాపురం పార్లమెంట్ లో ఎస్సీలకు ఒక్క రిజర్వ్ సీటు లేదని, దళితులకు గానీ దళిత క్రైస్తవులకు గానీ కేటాయించాలని, అన్ని పార్టీలతో పాటు వైఎస్సార్ సిపి పార్టీ కూడా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన రిజర్వేషన్స్ మాత్రమే మేము అడుగుతున్నామని, దళితులు దళిత క్రైస్తవులు వైఎస్సార్ సిపి జెండాలు మోస్తున్నారని, జెండాలు మోసే వారిగానే మిగిలిపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. 2014లో వంకా రవీంద్రనాథ్, 2019 కనుమూరి రఘురామ కృష్ణంరాజు కు దళితులు, దళిత క్రైస్తవులు అండగా నిలిచారని, ఈ ఎన్నికల్లో నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఎస్సీ దళిత క్రైస్తవులకు కేటాయించాలని కోరుతున్నామని, పార్లమెంట్ లో ఒక్క అసెంబ్లీ సీటు కూడా లేదని, అందుకే ఎంపికి అడుగుతున్నమని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి దృష్టికి నేతలందరికి తెలియజేస్తామని, స్పందించన పక్షంలో నా అభ్యర్థి పోటీ చేస్తారని తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంట్ స్థాయిలో సమావేశాలు జరిపి తుది నిర్ణయం తీసుకుంటామని హెచ్చరించారు. యేలేటి న్యూటన్, గుడిపాటి శాంత రావు, అనితా రాణి తదితరులు పాల్గొన్నారు

# దేశంలో సిఎం జగన్ కంటే అత్యంత సంపన్నులే లేరు



మండవల్లి పిబ్రవరి 7 (ప్రభాతవార్త) పెద్దవాళ్ళకి పెత్తందారులకు యుద్ధమని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంటున్నారని దేశంలో రాజకీయ నాయకుల్లో ఆయన కంటే డబ్బున్న వారు లేరని మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండలంలోని అయ్యవారి రుద్రవరం గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధమంగా కామినేని శ్రీనివాస్ ని మండవల్లి రైల్వే స్టేషన్ రోడ్డు నుండి అయ్యవారి రుద్రవరం గ్రామం వరకు 100 బైకులు 20 కార్లతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ప్రజలు పడే ఇబ్బందులు , రాజధాని లేని రాష్ట్రం మనదే అని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకపోవడంతో రైతులు నష్టోతున్నారన్నారు. వైసిపి కరెంటు బిల్లుల మోత మోగిస్తోందని, నియోజకవర్గంలో తీవ్రస్థాయిలో అరాచకాలు పెరిపోతున్నాయి అని , సామాజిక న్యాయం పేరుతో బలహీన వర్గాలకు తీవ్ర నష్టం కలుగుతోందని ఈ దుర్మార్గపు పాలన పోవడం లో ప్రజల పాత్ర ఉండాలని అందరూ కలిసికట్టు గా ఈ అరాచక పాలన మీద పోరాడాలన్నారు. మీ అందరికీ నిరంతరం అందుబాటు లో ఉంటాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మిత్రపక్షాల నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ ఎత్తున హాజరైయ్యారు.

# టీడీపీ లోకి చేరిన తూర్పు విప్పర్రు నాయకులు



అత్తిలి – ఫిబ్రవరి 7( ప్రభాత వార్త ):ఇరగవరం మండలం తూర్పు విప్పర్రు గ్రామ నాయకులు శేఖర్, వెంకటకృష్ణ, పెచెట్టి శ్రీను, కల్లుగీత కార్మిక సంఘ నాయకులు మహంకాళి నాయకత్వంలో ఇరగవరం మండలం తూర్పు విప్పర్రు గ్రామంలో పెద్ద ఎత్తున బీసీలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ తూర్పు విప్పర్రు గ్రామానికి చెందిన బీసీ లు నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఖరికి విసుకు చెంది రాబోయే రోజుల్లో తెలుగుదేశం ,జనసేన పార్టీ అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయాలని ఆశయంతో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయానికి సంబంధించిన రైతులందరూ ఏ విధంగా ఇబ్బంది పడ్డారో తెలియజేశారని అన్నారు. వారందరికీ రక్షణ ఉండే విధంగా బీసీలకురక్షణ చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, తూర్పు విప్పర్ గ్రామ నాయకులు ఆకేటి నరసింహమూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గోపాల శ్రీనివాస్,ఇరగవరం మండల నాయకులు నాగరాజేశ్వరరావు, వేంద్ర జనార్ధన్, తూర్పు విప్పరు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం విజయవంతం చేయాలి



కాళ్ల ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం విజయవంతం చేయాలని వైద్యాధికారి గులాబ్ రాజ్ కుమార్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం గురించి సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వైద్యాధికారి మాట్లాడుతూ 9వ తేదీన 76 పాఠశాలలు,63 అంగన్వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మండలానికి 14,200 మాత్రలు వచ్చాయన్నారు. 21 మంది సచివాలయ వైద్య సిబ్బంది మాత్రలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. పాఠశాలలో కళాశాలలో10,094 మంది విద్యార్థినీ విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రాల్లో 1236 మంది చిన్నారులకు ఈ మాత్రలు అందజేస్తామన్నారు. పిల్లల్లో నులిపురుగులు వృద్ధి చెందితే వివిధ రకాల వ్యాధులబారిన పడతారన్నారు. రక్తహీనత కలిగి పిల్లలు నిరసించిపోతారన్నారు. ప్రభుత్వం ఏటా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం చేపడు తుందన్నారు.

# మండవల్లి అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడిగా శాంతరాజు



మండవల్లి ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి కమిటీ నూతన అధ్యక్షులుగా కొరపాటి శాంతరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునే విధంగా మండవల్లిలో మంగళవారం సమావేశ నిర్వహించారు . ఈ సమావేశంలో అంబేద్కర్ ఆశయాలను ఆలోచన విధానాలను మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ కమిటీని రద్దు చేస్తున్నట్లు అధ్యక్షులు ఎల్ ఎస్ భాస్కరరావు ప్రకటించారు. దీంతో గ్రామస్తుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొరపాటి శాంతరాజు ఉపాధ్యక్షులుగా పాగొల్లు అభిష,బేతపూడి తంబి, సెక్రటరీగా కొండపల్లి రవి, జాయింట్ సెక్రటరీగా వట్టిప్రోలు సుధీర్, ట్రెజరర్ గా దాకరపు వినోద్,ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మెండ రాజేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ముఖ్య సలహాదారుగా గోరింక గాంధీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా జంగం వివేకులను ఎన్నుకోవడం తో పాటు గౌరవ అధ్యక్షులుగా లంకపల్లి భాస్కరరావు,దాసరి యోహన్రాజు, మెండ సురేష్, చాబత్తిన విజయ్, చిగురుపాటి ఐజక్,మేడేపల్లి సైమన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు శాంతరాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు గ్రామస్తులకు ముఖ్యంగా యువతకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా -ముద్ర బోయిన వెంకటేశ్వరరావు.



ఆగిరిపల్లి ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎస్ ఏ పేట లో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వర రావు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశంలోని పథకాలను వివరించారు. ఎన్టీ రామారావు పార్టీ స్థాపించిన నాటి నుండి బడుగు బలహీన వర్గాలకు వారికి సముచిత స్థానం కల్పించారన్నారు. నియోజకవర్గంలో తనకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే రహదారుల అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బు మండల టిడిపి అధ్యక్షులు మలవలి కోటేశ్వరరావు, జిల్లా నాయకులు కొండా మంగయ్య విట్నేని శివరామకృష్ణ రమేష్, బాబురావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయిబాబా 23వ వార్షికోత్సవవేడుకలు



చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 7... లింగపాలెం మండలం శ్రీ షిరిడి సాయిబాబా మందిర 23వ వార్షికోత్సవంలో పాల్గొన్న చింతలపూడి నియోజకవర్గ టిడిపి నాయకులు సొంగ రోషన్ కుమార్. శ్రీ షిరిడి సాయి స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడ ఈ రాష్ట్రానికి కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు , నియోజకవర్గ టిడిపి రైతు అధ్యక్షులు మోరంపూడి మల్లికార్జున రావు,మండల ఐ టిడిపి అధ్యక్షులు తాతిన రాధాకృష్ణ పాల్గొన్నారు

## రెల్లి కులస్తులకు చీరలు పంపిణి



అత్తిలి – ఫిబ్రవరి 7( ప్రభాత వార్త ): అత్తిలి బస్సు స్టాండ్ సమీపంలో గల కూసంపూడి పెదకాపు పార్క్ లో కూసంపూడి మూర్తి కుమార్తె అవంతిక పుట్టిన రోజు సందర్భంగా రెల్లి కులస్తులకు చీరలు పంపిణి చేసారు. మూర్తి రెల్లి కులస్తుల మధ్య కుమార్తె పుట్టినరోజు జరుపుకోవటం అభినందనీయమని అన్నారు. .

## పోలింగ్ అధికారులకు సలహాలు సూచనలు



నిడమర్రు ప్రభాత వార్త : నిడమర్రు తహసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో తహసిల్దార్ కే. పోసి బాబు అధ్యక్షతన ఎంపీడీవో. గరగ శివరామకృష్ణయ్య పాల్గొన్నారు. వాటర్ లిస్టులు ఎటువంటి తప్పులు లేకుండా పోలింగ్ బూతులలో ఉన్నటువంటి వాటర్ లకు సంబంధించి కలగకుండా జాగ్రత్తలు బూతులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ ఉండాలని పోలింగ్ బూతులలో కనీస అవసరాలు ఉండే ట్లు ఏర్పాటు చేసుకోవాలని గ్రామాలలో పోలింగ్ అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే సమావేశానికి గైర్హాజరు అయినచో వారిపై తగుచర్య లు తీసుకొనబడుతుందని మీకు తగిన పని పడినచో మా పరిమిషన్ తీసుకొని మీరు ముందుగా చెప్పి వెళ్లాలని అలా కాకుండా మీరు సమావేశాలకు హాజరుకానియెడల తగుసార్లు తీసుకొని జరుగుతుందని తాసిల్దార్ తెలియపరిచారు ఈ కార్యక్రమంలో డి. టి. వై. శేఖర్ బాబు. ఆర్ ఐ. ఆర్ సుబ్బారావు హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయరాజు వీఆర్వోలు వీఆర్ఏలు బూతులే. ఆఫీసర్లు పాల్గొన్నారు.

### మెదడు వ్యాధితో బాధపడుతున్న శశంత్ కు సీఎం సహాయ నిధి నుండి లక్ష చెక్కును అందజేత : జెసి లావణ్య



ప్రభాతవార్త–ఏలూరు : పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు గ్రామానికి చెందిన బద్ధ వాసు తమ కుమారుడు శశాంత్ మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న దృశ్య, వైద్య ఖర్చులు కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగింది. దీనికి సంబంధించి బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి చేతుల మీదుగా లక్ష రూపాయలు చెక్కును శశాంత్ తల్లి ఇందిరకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారుడు మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న దృశ్య వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి సహృదయంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయలు తమ బిడ్డకు మంజూరు చేయించడం ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

### కలెక్టర్, జేసీలను కలిసి పుష్పగుచ్చం అందజేసిన ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర జీఎస్ రమేష్ కుమార్



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలుకు రెవెన్యూ ఉద్యోగులందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని రెవెన్యూ అసోసియేషన్ నాయకులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కే.రమేష్ కుమార్ బుధవారం ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ని, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి మరియు జిల్లా రెవిన్యూ అధికారి డి.పుష్ప మణిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, జెసి, డిఆర్ఓలు నూతనంగా ఎన్నికైన కె.రమేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసారు. అదేవిధంగా జిల్లా నుండి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్న రమేష్ కుమార్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ పలువురు అభినందనలు తెలిపారు.

# బాల్య వివాహాలు వద్దు



అత్తిలి – ఫిబ్రవరి 7( ప్రభాత వార్త ): తిరుపతిపురం గ్రామం లో బేటీ బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లలను చదవనిద్దాం ఆడపిల్లలను ఎదగనిద్దాం ద్వారా గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ల వల్ల ఎంత ప్రయోజనం ఉందొ అంత చేదు ప్రభావం ఉందని ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు ఎం . శ్రీదేవి అన్నారు. బాల్య వివాహాలవల్ల కలిగే అనర్ధాలపై తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు జి. పార్వతి , చంద్రిక లలితా , మాధవి తదితరులు పాల్గొన్నారు. ఆరవల్లి లో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు పి. మహాలక్ష్మి , అంగన్వాడీ కార్యకర్త ఉండ్రాజవరపు రాణి తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణపై అవగాహన సదస్సు



పోడూరు,ఫిబ్రవరి 07, ప్రభాత వార్త : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 9న నిర్వహించనున్న కార్యక్రమంపై ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుహాసిని, సీహెచ్వో సత్యనారాయణ మాట్లాడుతూ 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు లి రక్తహీనత తొలగించేందుకు నులి పురుగుల నియంత్రణకు ఆల్బెండాజోల్ మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. డ్రాప్అవుట్ పిల్లలకు ఇంటింటికి పంపిణీ చేస్తామన్నారు. గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆరోగ్య, విద్య శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి మండల కార్యకర్తల సమావేశం



నిడమర్రు ప్రభాతవార్త : నిడమర్రు మండలం బావాయిపాలెం గ్రామంలో బుధవారం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ముత్యాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిడమర్రు మండల విస్తృతస్థాయి సమావేశం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు. పాల్గొన్నారు ముందుగా బావాయిపాలెం లో గల పుంతలో ముసలమ్మ అమ్మవారిని దర్శించుకుని మండల సమావేశం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో మన ఇంటికి మన గన్నీ అంటూ లాంచనంగా ప్రారంభించి ఇంటింటికి తిరుగుతు రాబోయే ఎన్నికలలో వైసిపిని ఓడించి తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఏర్పడేలా చూడాలని తద్వారా రాష్ట్ర భవిష్యత్తు మీరు వేసే ఓటు పైన ఆధారపడి ఉంటుందని ఈ సంధర్భంగా గన్ని మాట్లడుతూ త్వరలో జరగున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ సమిష్టిగా కష్టపడి తెదెపా జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేయాలని సూచించారు. వైసిపి గద్దె దిగకపోతే రాష్ట్రం అన్నివిధాలా నష్టపోతుందని రాబోయే రోజుల్లొ యువత భవిష్యత్తు అంధకార మవుతుందని అన్నారు. జగన్ పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ ను గంజాయాంధ్రప్రదేశ గా జగన్ మార్చాడని అన్నారు. తెదెపా జనసేన ప్రభుత్వంవస్తే ప్రతి చదువుకునే పిల్లకు తల్లికి వందనం పేరిట సంవత్సరానికి 15000 ఇస్తారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డనిధికింద నెలకు 1500 రూపాయలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ మండల నాయకులు పాల్గొన్నారు.

# విద్యాదాత అద్దేపల్లి జయంతి



పాలకొల్లు ప్రభాతవార్త :పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే, విద్యాదాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి విగ్రహానికి ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు, పుర ప్రముఖులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన 125 వ జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు ప్రతి నెల ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిపారు. ఈ సందర్భంగా పెచ్చేట్టి బాబు మాట్లాడుతూ ప్రతి నెల ఆరో తేదీన ఘనంగా వేడుకలు జరపాలని అనుకున్నా.. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున ఎమ్మెల్యే రామానాయుడు అందుబాటులో లేరన్నారు. సమావేశాలు ముగిసిన తర్వాత స్థానిక ఏ ఎస్ ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలు జరుగుతాయని తెలిపారు. ఈ ఈ సందర్భంగా ధర్మారావు ఫౌండేషన్ పేదలు దివ్యాంగులకు సేవా కార్యక్రమం తో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో అద్దెపల్లి మోహన్ దాస్ గుప్తా రేపాక ప్రవీణ్ భాను బుద్ధ రామకృష్ణ ప్రసాద్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు గాదె సుబ్బారావు పొట్నూరు శ్రీనివాస్ రావు అప్పారావు ధనాని సూర్య ప్రకాష్ బందెల భాస్కరరావు మీసాల రామచంద్రరావు బూరాబత్తుల రాంబాబు మల్లంపల్లి పక్కీర్ బాబు బోరా నరేష్ చిప్పాడ రిషియేంద్రరావు రఘు మండ వెంకటరమణ కొల్లు కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# తపన చౌదరి గెలుపు కోరుతూ..,జబర్దస్త్ టీం సందడి



టి.నర్సాపురం, ఫిబ్రవరి–07, ప్రభాతవార్త: జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం బుధవారం టి.నరసాపురం మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. బుధవారం టి నరసాపురం మండలంలోని మల్లుకుంట, బొర్రంపాలెం, శ్రీరామవరం, టి నరసాపురం గ్రామాలలో పర్యటించి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి, తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న వివిధ సేవలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో సినీ గాయని గాయకులు లాస్య ప్రియ, అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పడి స్థానిక ప్రజలను అలరించారు. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రధాని కావడం బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని, తపన ఫౌండేషన్ ద్వారా 16 ఏళ్లగా ఎన్నో సేవా కార్యక్రమాలు సొంత నిధులతో నిర్వహిస్తున్న బిజెపి నేత గారపాటి చౌదరినీ వచ్చే ఎన్నికల్లో ఏలూరు పార్లమెంటు సభ్యునిగా గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొడియం శ్రీనివాసరావు, టి.నర్సాపురం మండల నాయకులు మాలెంపాటి హరిబాబు, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి మండలం లో జరిగిన రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు

చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 7.....తలపూడి మండలం రా కదిలి రా కార్యక్రమని విజయవంతంగా చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు చింతలపూడి నియోజకవర్గం మాజీ కన్వీనర్ జగ్గవరపు.ముత్తారెడ్డి. టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా. చంద్రబాబు నాయుడు కార్యక్రమం విజయవంతంగా చేసినందుకు అభినందనలు తెలిపేరు.మీడియా పాత్ర విలువైనది, వారి సపోర్ట్ మాకు ఎప్పటికి కావాలి.మొన్న జరిగిన సంఘటన మళ్లి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటా.జిల్లా మీడియా వారికీ కూడా మన్ని%శీ%చమని కోరుకుంటున్నాము.మీడియా వారి మీద ఈగ వాలా కుండా చూసుకుంటాం.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల. నాగేశ్వరరావు, టిడిపి నాయకులు సొంగ. రోషన్, బొమ్మాజీ అనిల్ ,ఆకుమర్తి. రామారావు, గోపాల్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే ఘంట.మురళి మాజీ ఏఎంసీ చైర్మన్గవరం ముత్తారెడ్డి మండల



పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య పట్టణ పార్టీ అధ్యక్షుడు పక్కాల వెంకటేశ్వరరావు లింగపాలెం మండల పార్టీ అధ్యక్షులు గరిమెళ్ళ చలపతిరావు రాజారెడ్డి జూన్ 2 మీడియా కోఆర్డినేటర్ చెరుకూరి శ్రీధర్ కొత్తపుడి శేషగిరిరావు , టిడిపి నాయకులకు ,కార్యకర్తలకు, పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపేరు.

## ఎలుకల నివారణ మందు అందుబాటులో ఉంది ఏవో ప్రసాద్



గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 7: మండలంలో దాళ్వా వరి పంట 2023 - 24 సంవత్సరానికి సంబంధించి ఎలుకలు నివారణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని గణపవరం మండల వ్యవసాయ అధికారి యర్రంశెట్టి వెంకట సత్యనారాయణ ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మండలంలో 62 కిలోలు బ్రోమోడైయాలిన్ మందు గణపపరం మండలానికి వచ్చిందని ప్రతి ఒక్క గ్రామంలో ఈనెల ఎనిమిదో తేదీన పొలం గట్లపై ఉన్న ఎలుకల బోరయాలు (కన్నాలు) గుర్తించి, తొమ్మిదవ తేదీన మండలంలో ఉన్న ప్రతి రైతు భరోసా కేంద్రాల వద్ద బ్రోమోడైయాలిన్ మందు నూకలతో కలిపి పొట్లాలుగా కట్టి రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గుర్తించిన ఎలుకల కన్నాల వద్ద ఈ మందును పెట్టడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న రైతులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## జాతీయ వైద్య ఆరోగ్య కార్యక్రమాలు తప్పనిసరిగా అమలు చేయాలి జిల్లా వైద్యాధికారి డా. మహేశ్వర రావు

గణపవరం ప్రభాతవార్త ఫిబ్రవరి 7: జిల్లాలో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ వైద్య ఆరోగ్య కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్దేశించబడిన లక్ష్యాలను చేరుకునేలా పనిచేయాలని పశ్చిమగోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి మహేశ్వరరావు అన్నారు. బుధవారం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. భాను నాయక్ కూడా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం లో జరుగు వివిధ కార్యక్రమాలను సమీక్షించారు. గణపవరం పీహెచ్సీ డాక్టర్ పి హెచ్ ఆర్ ఎస్ సంతోష్ నాయుడు, పి కిరణ్మయిలతో మాట్లాడుతూ అన్నీ నేషనల్ ప్రోగ్రామ్ లును కూడా ,నిర్దేశిచబడిన లక్ష్యాలను చేరుకోనేవిధంగా పనిచేయాలని సూచించారు. అనంతరం మండలంలో అగ్రహార గోపవరం, గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్ సందర్శించి తొమ్మిదో తేదీన జరుగు నేషనల్ డి .వార్మింగ్, డే కి సంబంధించిన ప్రణాళికలను పరిశీలించారు.



పంచాయితీ కార్యక్రమానికి సంబంధించి, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ,ను సందర్శించి అక్కడ టీబీ అనుమానిత లక్షణాలు కలిగిన వ్యక్తుల వివరములను, సంబంధిత రిజిస్ట్రేషన్ పరిశీలించారు. వారు పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ప్రతి మిడ్ లెవెల్ హెల్ప్ ప్రొవైడర్ ఒక సంవత్సరములో ప్రతి వెయ్యి మంది జనాభాలో 30 మందికి టీబి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి జె విల్సన్ బాబు ,టీ బి సూపర్వైజర్స్ కె గిరిబాబు, కె .రమేష్, హెచ్ వి పద్మజ, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించాలి



వేలేరుపాడు, ఫిబ్రవరి 7 ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు గిరిజన ప్రాతంలో పని చేస్తున్నా ఆరోగ్యాశాఖ సిబ్బందులు సమస్యలు పై అధికారులు పరిష్కారం చేయాలనీ ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకుడు సున్నం. శ్రీరాములు దొర ప్రభుత్వంని డిమాండ్ చేశారు.కాంటాక్ట్ ఉద్యోగులును 100%గ్రాస్ శాలరీ ఇవ్వాలి. గిరిజన ప్రాతంలో ప్రతి ఆసుపత్రి లో ముగ్గురు స్టాఫ్ నర్స్ ఉండటం వలన కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి, కాబట్టి అదనగా ఇంక్కొక స్టాఫ్ నర్స్ లను ఏర్పాటు చేసే విధానంగా చూడాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి లో డి.ఈ.ఓ మరియు యు.డి.సి లను ఏర్పాటు చేయాలనీ, అలాగే నైట్ వాచ్ మెన్ లను ఏర్పాటు చేయాలి.ఏజెన్సీ ఏరియాలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనలు ఇవ్వాలని,సి.పి.ఎస్ ని రద్దు చేసి ఓ.పి.ఎస్ ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. జి.ఓ.ఎం.ఎస్ 68 ని పటిష్టంగా అమలు చేయాలనీ డిమాండ్, ఏ ఎన్ ఎం ఆఫ్స్ ఆన్లైన్ వర్క్స్ మరియు పని వత్తిడి తాగించాలని, లేకపోతే వారి పరిస్థితి అందకరగా, మానసికగా వత్తిడి కి గురి అవ్వతుంది అని అన్నారు, ఈ పై డిమాండ్ లను ప్రభుత్వం అమలు చేసే దిశగా అడుగులు వేయాలని జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వనికి డిమాండ్ చేశారు

## వైకాపాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : ఎమ్మెల్యే చెరుకువాడ



పోడూరు, ఫిబ్రవరి-07, ప్రభాతవార్త: వైకాపాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9వ రోజు మనసారా ఆసరా సంబరాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచంట నియోజకవర్గంలో 53వేల కుటుంబ సభ్యులను స్వయంగా ఇంటికి వెళ్లి కలుసుకుని కష్ట సుఖాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. పేదల పక్షాన అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి ప్రతి డ్వాక్రా అక్కా చెల్లెమ్మ అండగా ఉండి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసాపురం పార్లమెంటు ఇంచార్జ్ గూడూరి ఉమాబాల, మార్కెట్ యాడ్ చైర్మన్ చిల్లే లావణ్య, వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, జడ్పీటీసీలు గుంటూరి పెద్దిరాజు,కర్రీ గౌరీ సుభాషిణి, ఎంపీపీ వాసురెడ్డి, మండల కన్వీనర్ పిల్లి నాగన్న,సర్పంచులు గుబ్బల ఉషా రాణి,సుంకర సీతారాం,యిళ్ల లక్ష్మి చంద్రిక, గుడాల శిరీషా, చుట్టుగొళ్ల పూర్ణిమ, గొట్టుముక్కల సోనియా రాణి, మట్టా కుమారి, ఎంపీటీసీ కర్రీ అనురాధ ,డ్వాక్ర అక్క చెల్లెమ్మలు మరియు వివిధ ప్రజా హోదా నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపుకు ఫారం-7 ధరఖాస్తులు 0.1 శాతం దాటితే అనుమతి తప్పనిసరి : కలెక్టర్



ప్రభాతవార్త-ఏలూరు : అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పారం-7 కి ధరఖాస్తులు 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను తొలగించాలంటే రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అనుమతి తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఓటర్ల జాబితాలోని అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, కలెక్టరేట్ ఏవో రమాదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు నెరుసు నెలరాజ (బిజెపి), పి.ఆదిశేషు (సిపిఎం), ఎస్.బాబూ ప్రసాద్ (కాంగ్రెస్), పాలి ప్రసాద్ (టిడిపి), తదితరులు హాజరయ్యారు. ఇటీవల విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాపై రాజకీయ పక్షాల పరిశీలనపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఫారం-7కి ధరఖాస్తులు 0.1 శాతం లోపు ఉంటే వాటిని పరిశీలించేందుకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కమిటీ పరిశీలన అనంతరం సంబంధిత ఓట్ల తొలగింపుకు జిల్లా ఎన్నికల అధికారిగా తాము చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే 0.1 శాతం కన్నా ఎక్కువ వస్తే ఆ ఓట్లను తొలగించాలంటే రాష్ట్ర స్థాయిలో కమిటీ పరిశీలించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఏలూరు జిల్లాలో చింతలపూడి, ఏలూరు, కైకలూరు నియోజకవర్గాల్లో 0.1 శాతం కన్నా ఎక్కువ తొలగింపుకురావడం జరిగిందన్నారు. జిల్లాలో తుది ఓటర్ల జాబితా విడుదల నాటికి 16,24,416 ఓట్లు నమోదు కాగా అనంతరం కొత్తగా ధరఖాస్తు చేసిన వాటి పరిశీలన అనంతరం అది 16,25,527కు చేరిందన్నారు. జిల్లాలో జనవరి 23వ తేదీ నుంచి ఇంతవరకు అందిన ధరఖాస్తుల్లో 14,261 ధరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. వాటిలో ఫారం-6 కింద 2821, ఫారం-7 కింద 6587, ఫారం-8 కింద 4853 పరిశీలనలో ఉన్నాయన్నారు. వీటన్నింటిని 10 రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇవి సప్లమెంట్ ఓటర్ల జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. జిల్లాకు కొత్తగా వచ్చిన తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎస్ హెచ్ఓలతో కూడిన బృందాన్ని ఆ మండల పరిధిలో రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించమని ఆదేశించడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు ఒక పరిచయ కార్యక్రమంగా ఇది దోహదపడుతుందని ఈ దృష్ట్యా సదరు సమావేశానికి సంబంధిత గుర్తింపు పొందిన పార్టీల రాజకీయ పక్షాల ప్రతినిధులు హాజరయ్యేలా తెలియజేయాలన్నారు.

## రాహుల్ రోళ్లకంటి కి సివిల్ ఇంజనీరింగ్ లో పి.హెచ్.డి



భీమవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :రోళ్లకంటి చిరంజీవి రాహుల్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి ఈ సంవత్సరం ఫిబ్రవరి 1న పి.హెచ్.డి పొందినట్లు యూనివర్సిటీ ప్రతినిధి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు వీరు 2008 లో సివిల్ ఇంజనీరింగ్ నందు బ్యాచిలర్స్ పట్టాను, 2010 లో కన్స్ట్రక్షన్ టెక్నాలజీ అండ్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ నందు మాస్టర్స్ డిగ్రీని పొందడం జరిగింది. అలాగే 2014లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి సాయిల్ మెకానిక్స్ అండ్ ఫౌండేషన్ ఇంజనీరింగ్ లో మరో మాస్టర్ డిగ్రీని పొందడం జరిగింది. యునైటెడ్ కింగ్డమ్ కొవెంట్రి విశ్వవిద్యాలయం నుండి అకాడమిక్ ప్రాక్టీస్ ఇన్ హై ఎడ్యుకేషన్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ను కూడా పొందారు. 2015 నుండి ఒమన్ సుల్తానెట్ మిడిల్ ఈస్ట్ కాలేజీ మస్కట్ నందు సివిల్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సీనియర్ అధ్యాపకులుగా పనిచేయుచున్నారు. వీరి తండ్రి ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ అధికారిగా భీమవరం నందు విధులు నిర్వహిస్తున్నారు.

## ఎపి హౌసింగు కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్స్ డైరీ ఆవిష్కరణ



భీమవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా గృహ నిర్మాణ శాఖ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగు కార్పొరేషన్ సహాయక ఇంజనీర్ను అసోసి యేషన్ ఎగ్జిక్యూటివ్ డైరీని ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, ఇన్చార్జి పిడి కానాల సంగీత్ మాధుర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల గృహ నిర్మాణాల లక్ష్యాలను సాధించుటలో అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా పని చేసి, మంచి ప్రగతి సాధించాలన్నారు. నిరుపేద కుటుంబాలకు గృహాలు నిర్మించి అందించే కార్యక్రమం ఒక గొప్ప అదృష్టంగా భావించాలని, గృహ నిర్మాణాలు ప్రగతిలో మన పశ్చిమగోదావరి జిల్లా మొదటి స్థానం నిలిచేలా కృషి చేద్దామని ట్రైనీ డిప్యూటీ కలెక్టరు, ఇన్చార్జి జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టరు కానాల సంగీత్ మాధుర్ అన్నారు.డైరీ ఆవిష్కరణలో ఇఇ బి.వెంకట రమణ, డిఇలు జి.పిచ్చియ్య, ఆర్. త్రిమూర్తులు, పి. వెంకటేశ్వర రావు, రాష్ట్ర హౌసింగు కార్పొరేషన్ కోశాధికారి డి. రామకృష్ణంరాజు, జెఏసి సభ్యులు కె.శ్రీనివాస్, పియస్ఆర్ ఆంజనేయులు, సహాయక ఇంజనీర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేద పారాయణం



పెనుమంట్ర, ఫిబ్రవరి-07, ప్రభాతవార్త: మండలంలోని జుత్తిగ గ్రామం లో వేంచేసి ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులు పాటు తణుకు డివిజన్ తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు వేద పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పశ్చిమ గోదావరి, చిత్తూరు, కడప, నెల్లూరు, అనంతపురం జిల్లాల పర్య వేక్షణ అధికారి గుళ్ళపల్లి శివశర్మ శ్రౌతి మాట్లాడుతూ యజుర్వేదం ప్రాథమికంగా యాగం యొక్క ప్రయోజనాల గురించి జ్ఞానాన్ని అందిస్తుందని అన్నారు. మనస్సు, ప్రాణం, గాలి, ఇంద్రియాలతో సహా శరీరానికి చలనం ఇవ్వకుండా క్రియ ఫలితాన్ని పొందగలిగే జీవుడు లేడు. జీవుడు అజ్ఞానంగా ఉన్నా తెలివితేటలతో చైతన్యం కలిగి ఉంటాడని అన్నారు. వేద పండితుడు వేమూరి ఫణీంద్ర శర్మ మాట్లాడుతూ వైదిక ఆచారాల" యొక్క వివరణాత్మక వర్ణన యజుర్వేదంలో కనుగొనబడిందన్నారు. దీని ద్వారా ఆచారాల చరిత్ర అంతా మనకు అర్థమవుతుందన్నారు. ఆలయ అర్చకుడు ర్యాలీ వాసు శర్మ మాట్లాడుతూ సంప్రదాయం, కార్యక్రమాలు, సామాజిక ఆచార వ్యవహారాలను దీని ద్వారా తెలుసుకోవచ్చని, యజుర్వేదంలో కర్మకు విశేష ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర్రెడ్డి, తణుకు డివిజన్ తితిదే వేద పండితులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు

కాళ్ల, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త) : కాళ్ళకూరు స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో అన్నదాన భవన నిర్మాణమునకు విరాళాలు అందిస్తున్నారనిదేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం. అరుణ్ కుమార్ తెలిపారు.నెల్లూరు ఎస్ .ఎస్.ఎల్.ఆక్వా అధినేత బండి సృజన్ కుమార్ రెడ్డి శిరీష దంపతులు రూ:2,00116/-లు సిద్ధాపురంకు చెందిన గొట్టుముక్కల రామచంద్రరాజు వెంకటలక్ష్మి దంపతులు రూ:1,00116/-లు కోపల్లెకు చెందిన వేగేశ్న రామరాజు వెంకాయమ్మ రూ:10,000/-లు ఏలూరుపాడుకు చెందిన గోకరాజు సూర్పరాజు విజయలక్ష్మి రూ:10,000/-లు హైదరాబాద్ కుచెందిన కర్రి లక్ష్మి రూ:10,000/-లు కాళ్ళకూరు శ్రీ స్వామి



వారి దేవస్థానం ప్రధాన తళిహ(వంట)స్వామి అంగులూరి వెంకట నరసింహాచార్యులు వెంకట రామ సీత దంపతులు రూ:10,116/-లుఅన్నదాన భవన నిర్మాణమునకు కార్యనిర్వహణ అధికారి ఎం.అరుణ్ కుమార్ కు అందజేశారు.

## పెదమిరంలో ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ ఎన్.ఎస్.ఎస్. సేవలు

కాళ్ళ ఫిబ్రవరి 7( ప్రభాతవార్త): గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఎన్ఎస్ఎస్ విభాగంలో చేరి గ్రామాలు పర్యటించి ప్రజల సమస్యల తెలుసుకొని వాటి పరిష్కారానికి సూచనలు సలహాలు అందించే అదృష్టం దక్కించుకోవడం విద్యార్థి జీవితంలో ఎంత అరుదైన సంఘటనని ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. జగపతి రాజు అన్నారు. మండలంలోని పెదఅమిరంలో ఎస్.ఆర్.కె.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా శిబిరం నిర్వహించారు. వారం రోజులపాటు గ్రామంలో పారిశుధ్యం, సైబర్ క్రైమ్, స్వచ్ఛభారత్ ,సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా జైన్ దేవాలయ ప్రాంగణంలో మొక్కలు



నాటారు. విద్యార్థుల కృషిని అందరూ అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, కార్యదర్శి సునీల్ రాజు, కళాశాల ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. కృష్ణ చైతన్య ఉపాధ్యక్షులు ఎస్.వి.రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి. మురళీకృష్ణంరాజు, ఎన్.ఎస్.ఎస్. సహాయ కోఆర్డినేటర్ కే. ఎన్ . వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ అనర్థలపై అవగాహన

భీమవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ పెన్నాడ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం చివరి రోజున ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన ముగింపు సభలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పర్తి సురేశ్ మాట్లాడుతూ ఇటువంటి క్యాంపులు ఉపయోగించుకుని విద్యార్థులు తమ యొక్క సేవాగుణంతో తోటి వారికి ఉపయోగ పడాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏ బి ఎస్ ఆర్ మనోహర్, డీన్ డాక్టర్ కురెళ్ళ భాస్కరరావు, వైస్ ప్రిన్సిపల్ ఎస్ మురళీకృష్ణ,



సచివాలయ సిబ్బంది మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో గ్రామీణ ప్రజలకు సేవలు అందించడం అరుదైన అవకాశం!

భీమవరం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త : ఒక ఇంజనీర్ గా గ్రామాలు పర్యటించి ప్రజల సమస్యల తెలుసుకొని వాటి పరిష్కారానికి సూచనలు సలహాలు అందించే అదృష్టం దక్కించుకోవడం విద్యార్థి జీవితంలో ఎంత అరుదైన సంఘటనగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కాళ్ల మండలం పెద అమీరంలో జాతీయ సేవా శిబిరం నిర్వహించారు. వారం రోజులపాటు గ్రామంలో పారిశుధ్యం, సైబర్ క్రైమ్, స్వచ్ఛభారత్ ,సామాజిక సేవా కార్యక్రమాలు వంటి అంశాలపై విద్యార్థులు ప్రజలతో మమేకమై పలు కార్యక్రమాలు నిర్వహించారు. వారం రోజులు పాటు జరిగిన క్యాంపు బుధవారం ముగిసింది ఈ సందర్భంగా చరిత్ర ప్రసిద్ధి చెందిన జైన్ దేవాలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. విద్యార్థుల కృషిని అందరూ అభినందించారు. అంకితభావంతో చేస్తున్న కృషి ఉన్నత స్థానాల్లోకి వెళ్లిన తర్వాత కూడా వారి మదిలో సేవాభావం కలుగుతుందని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ కృష్ణ చైతన్య అధ్యక్షుడు జరిగిన ముగింపు కార్యక్రమంలో



కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వి రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు, గ్రామపంచాయతీ సర్పంచ్ డి సోమేశ్వరరావు, కార్యదర్శి సునీల్ రాజు, ఎన్ఎస్ఎస్ సహాయ కోఆర్డినేటర్ కేఎన్వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డినిమరలా ముఖ్యమంత్రిని చెయ్యాలి:పిల్లంగోల్ల శ్రీలక్ష్మి

కాళ్ల ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త) : పేదల సంక్షేమమే తన జీవిత లక్ష్యంగా, పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినిమరలా ముఖ్యమంత్రిని చేయాలని ఆంధ్రప్రదేశ్ సాహితి అకాడమీ చైర్మన ఉండి నియోజకవర్గ పార్టీ పరిశీలకు రాలు పిల్లంగొల్ల శ్రీలక్ష్మి అన్నారు.మండలంలోని పెదఅమిరంలో వైఎస్ఆర్పిపి నాలుగో విడత ఆసరా లబ్ధిదారులకు చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వి చ్చేసిన పార్టీ పరిశీలకురాలు పిళ్ళం గోల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఇప్పటివరకు మన కొరకు 124 బటన్స్ నొక్కి మన జీవితాలలో వెలుగుల నింపారన్నారు. మన కుటుంబాల్లో మన జీవితాల్లో మన రాష్ట్రంలో అందరూ బాగుండాలి అంటే, సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలంటే మనం రెండు బటన్లు నొక్కి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఏ పార్టీకైనా ఒక జెండా ఒక గుర్తు ఉంటాయని, కానీ ఇప్పుడు దానికి విరుద్ధంగా రెండు గుర్తులు రెండు జెండాలో పట్టుకుని తిరగడం ఉందని ఆమె ఎద్దేవ చేశారు. మహిళలకు పథకాలతో పాటు పదవులను కూడా ఇచ్చిన, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని,నరసాపురం పార్లమెంట్ చరిత్రలో ఎన్నడు ఇవ్వని విధంగా జగన్మోహన్ రెడ్డి బీసీ మహిళకు టిక్కెట్ ఇవ్వడం దీని కి నిదర్శనమన్నారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి తో పాటు ఈమధ్య షర్మిలకూడా చేరి అబద్దాలను చెబుతున్నారని వాటిని మీరందరూ గ్రహించి మీ కుటుంబంలో మేలు జరిగితేనే జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. జగన్మోహన్ రెడ్డికి షర్మిల ఒక్కరే చెల్లి కాదని రాష్ట్రంలో ఉన్న వారంతా అక్క చెల్లెలు అని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. సొంత ఆస్తులను పణంగా పెట్టి అభివృద్ధి చేస్తున్న పివిఎల్ నరసింహారాజు నాయకత్వాన్ని బలపరిచి ఆయన



వెంట ఉండాలని మహిళలను కోరారు. నియోజకవర్గం ఇంచార్జ్ పి.వి.ఎల్ నరసింహారాజు మాట్లాడుతూ ప్రజలకు విద్య వైద్యం అత్యంత అవసరమని వాటికోసం జగన్ మోహన్ రెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, ఆరోగ్యశ్రీలో ఐదు లక్షలు ఉంటే దానిని 25 లక్షల వరకు పెంచి వైద్యం అందిస్తున్నారు. అక్కడ కూడా వైద్యం కు సరిపోకపోతే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి కూడా సహాయం అందిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, గోకరాజు రామరాజు ఎం.పీ.పీ పి .శిరీష విశ్వనాథరాజు, ప్రసాద్ రాజు, జడ్పిటిసి పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, పి. దుర్గా వెంకట ప్రసాద్ రాజు, ఎస్. హరి వర్మ, మన్నె నాగరాజు, కొలుకులూరు ధర్మరాజు, ముఖేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్‌లో తొలి మహిళ..



ఎటువైపు చూసినా మంటలే! అగ్నికీలలు నాలుకలు చాచి బెదిరిస్తున్నట్టుగా ఉంది. తన ముఖం సగం కాలిపోతున్నప్పుడు అవే చివరి క్షణాలు అనుకుంది. ఆ తర్వాత ఏం జరిగిందో తనకి తెలియదు! 'అమ్మాయిని నీకెందుకీ రంగం' అని అందరూ వద్దంటున్నా.. ఫైర్ ఫైటర్‌గా కెరియర్‌ని ప్రారంభించి.. తాజాగా ఐఎఎస్ హోదాకి ఎదిగిన ఈ ఫైర్ బ్రాండ్ ప్రియా రవిచంద్రన్ గూర్చి తెలుసుకుందాం.

అమ్మాయిలైతే సాహసాలు చేయకూడదా? నన్ను నేను నిరూపించుకోవడానికి ఏదైనా చేయాలి! ఇలా ఉండేవి కాలేజీ రోజుల్లో నా ఆలోచనలు. దానికితోడు నాన్న నేనేం చేస్తానన్నా నీకు నమ్మకముందా సరే అనే వారు. ఆయనిచ్చిన భరోసాతో ఎన్‌సిసి, క్రీడల్లో దూసుకెళ్లా. చెన్నైలోని ఎతిరాజ్ మహిళా కళాశాలలో కార్పొరేట్ సెక్రటేరియట్‌షిప్‌లో డిగ్రీ చేశా. ఆ తర్వాత ఢిల్లీ జేఎన్‌యూ నుంచి పిజి, సోషియాలజీలో ఎంఫిల్ చేశా. మరోపక్క సివిల్స్‌కూ సిద్ధమవిఉతుండేదాన్ని. అప్పుడే తమిళనాడులో టిఎన్‌పిఎస్‌సి గ్రూప్-1 పరీక్షలు రాసి, ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్‌కు ఎంపికయ్యా. ఈ ఉద్యోగానికి ఎంపికైన తొలి మహిళను నేనే అని తెలిసినప్పుడు నా సంబరం చూడాలి. కానీ అసలు పరీక్ష అప్పట్నుంచే మొదలైంది. ఉద్యోగం వచ్చేనాటికి ఐఆర్ఎస్ అధికారి రవిచంద్రన్‌తో వివాహమై రెండునెలల పసిపాప ఉంది.

పసిబిడ్డతో పరీక్షలకు.. ఫైర్ అండ్ రెస్క్యూ సర్వీసెస్ డిపార్ట్‌మెట్లో ఉద్యోగం రావాలంటే.. ఫిజికల్ ట్రైనింగ్ పాసవ్వాలి. మనుషుల్ని మోస్తూ నిచ్చెన ఎక్కడం, వేగంగా పరుగులు పెట్టడం లాంటివన్నీ చేయాలి. ఒళ్లో రెండు నెలల పసిపాప. పైగా సిజేరియన్. ఈ పరిస్థితుల్లో ట్రైనింగా? ఉద్యోగం వదులుకో! అన్నవాళ్లే ఎక్కువ. కానీ నన్ను నేను నిరూపించుకొనేందుకు వచ్చిన అవకాశాన్ని ఎలా వదులుకుంటాను. నా పరిస్థితి వివరిస్తే అధికారులు. మా అమ్మ, అమ్మమ్మని తోడుగా ఉండనిచ్చారు. అలా నాగ్‌పుర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజ్ నుంచీ, ఇంగ్లండ్‌లోని మోర్టోన్ ఇన్ మార్ష్ కాలేజీ నుంచీ కోర్సు పూర్తిచేసి ఫైర్ ఫైటర్‌గా ప్రత్యేకత సాధించుకున్నా. ఓసారి కోయంబత్తూర్‌లో నిర్మాణంలో ఉన్న మండపం కూలిపోయింది. ఒకతను సిమెంటులో కూరుకుపోయాడు. గట్టిగా లాగితే. మిగిలిన గోడలు కూలిపోయే పరిస్థితి. ఓపిగ్గా ప్రయత్నించి అతనితో సహా, ఐదుగురిన్ని కాపాడా. దాంతో ప్రభుత్వం నాకు మరిన్ని బాధ్యతలు అప్పగించి 2008లో ఇండస్ట్రియల్ రిస్క్ మేనేజ్‌మెంట్ శిక్షణ కోసం జర్మనీ పంపింది. ఎలాంటి మంటలు నుంచైనా కాపాడే మెలకువల్ని అక్కడే నేర్చుకున్నా.

**బతుకుతానని అనుకోలేదు...**

2012.. సంక్రాంతి పండగరోజు అప్పుడు సెంట్రల్ చెన్నై అగ్నిమాపక అధికారిణిగా ఉన్నా. అర్ధరాత్రి ఒంటి గంటలకు కంట్రోల్‌రూమ్ నుంచి ఫోన్. కలశ్‌మహల్‌లో పెద్దఎత్తున మంటలు వ్యాపించి.. చాలామంది ఆపదలో ఉన్నారని, ఎంత ప్రయత్నించినా మంటలు అదుపులోకి రాకపోవడంతో హెల్మెట్, ఫైర్‌సూటో స్వయంగా మంటల్లోకి వెళ్లా. మంటలు అంతకంతకూ ఎక్కువై పైకప్పు నా మీద కూలింది. భరించలేనంత వేడి, పొగతో ఊపిరి పీల్చుకోలేకపోతున్నా. ఎవరూ ముందుకురాలేని పరిస్థితి. అప్పటికే నా శరీరం సగం కాలిపోయింది. ముఖం కాలిపోవడం తెలుస్తూనే ఉంది. ఆ మగతలో నా పిల్లలు. ఇన్నేళ్ల నా కల, ఆశయం అన్నీ కళ్ల ముందు రీళ్లలా కదిలాయి. నా సంకల్పమే నన్ను బతికించిందేమో! ఆసుపత్రిలో 3 నెలలున్నా.. ప్లాస్టిక్ సర్జరీ అయ్యింది. నాటి ముఖ్యమంత్రి జయలలిత ఆసుపత్రికొచ్చి పలకరించారు. డిశార్చి అయ్యాక సాహస అవార్డు అందించారు. ఆ అవార్డు ప్రధానం నాతోనే మొదలైంది. తర్వాత ప్రెసిడెంట్ అవార్డునీ అందుకున్నా. ప్రస్తుతం తమిళనాడు ఉత్తర ప్రాంత సంయుక్త సంచాలకురాలిగా ఉంటూ ఐఎఎస్ హోదా తపన నాలో ఉంది. సవాళ్లకు ఎదురెళ్లే తత్వం ఉంటే ఏ ఆడపిల్లకైనా ఇలాంటి విజయాలు సాధ్యమే. టిఎన్‌పిఎస్‌సి వంటి ప్రభుత్వ బోర్డుల్లో సభ్యురాలిగా ఉంటూ ఆడపిల్లల ఎదుగుదలకి నా వంతు సహకారం అందిస్తున్నా.



# ఈ పండ్లతో ముఖానికి సొగసు..



ముఖానికి పండ్ల సొగసు.. పండ్లలో పోషకాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయని మనకు తెలుసు. ఇవి ఆరోగ్యాన్ని కాపాడటమే కాదు, చర్మానికి సహజమైన నిగారింపునూ అందిస్తాయి. అది ఎలా అంటే..

**నారిజం..** ఫంక్షన్, పార్టీ అనగానే క్షణాల్లో నిగారింపు కోసం ఏదో కెమికల్ ఫ్రూట్ ప్యాక్ వేసేస్తారు. అలా కాకుండా నారింజను గుజ్జుగా చేసి అందులో స్పూన్ పసుపు, తేనె వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని మోముకు పట్టించి, అరగంటగి నీటితో కడిగేస్తే సరి. ఇందులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. వృద్ధాప్య ఛాయలు రాకుండా చేస్తుంది.

**అరటి..** ఎండ లేదా మొటిమలు కారణంగా ముఖం మీద మచ్చలు ఏర్పడుతుంటాయి. వీటిని దూరం చేసేందుకు పండిన అరటిపండును మెత్తగా చేసుకుని అందులో చెంచా పెరుగు, పసుపు కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని ముఖం, మెడ భాగాల్లో అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేయడం వల్ల అరటిలో ఉండే విటమిన్ ఎ,బి6, సి, పొటాషియం వంటివి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి మచ్చలను మాయం చేస్తారు.

**దోసకాయ..** హైడ్రేషన్ కారణంగా చర్మం పొడిబారుతుంది. దోసకాయలో నీటి శాతం అధికంగా ఉండడమే కాదు. ముఖాన్ని తేమపూరితం చేస్తుంది. కొన్ని దోసకాయ ముక్కలను మెత్తని పేస్ట్‌లా చేసుకొని అందులో స్పూన్ తేనె, బ్రౌన్ షుగర్ వేసి బాగా మిక్సీ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 15 నిమిషాలు పాటు ఉంచి ఆపై కడిగేసుకుంటే సరి. ఇది సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేసి తాజాదనాన్ని అందిస్తుంది.

# బ్లౌజుకి త్రీడీ పూలందం..









జడ లేదా ముడిలో ఒదిగే పువ్వులు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తాయన్నది తెలిసిందే. అందుకే ఆ పూల డిజైన్లను దుస్తులమీదకీ తెచ్చేస్తుంటారు డిజైనర్లు. పెయింటింగుల్లోనూ ఎంబ్రాయిడరీలోనూ పూలను చొప్పిస్తుంటారు. అక్కడికీ చాలదనుకున్నారేమో.. ఆ పూలకు 3డీ ఎఫెక్ట్‌ను జోడించి మరీ బ్లౌజుల్ని డిజైన్ చేస్తున్నారిప్పుడు. సుతిమెత్తగా ఉండే నెట్, జార్జెట్, నైలాన్ ఫ్యాబ్రిక్కులతో గులాబీ, తామర, లిల్లీ వంటి పూలను తయారుచేసి బ్లవుజులమీదా చేతులపైనా ప్రత్యేకంగా అటాచ్ చేస్తున్నారు. దాంతో రిసెప్షన్ వేడుకలకు ఆధునికంగా తయారవ్వాలనుకునే పెళ్లికూతుళ్లు ఈ త్రీడీ ఎంబ్రాయిడరీ పూల జాకెట్ల అందానికి ముగ్దులై మనసు పారేసుకుంటున్నారు. మరి మీకూ నచ్చాయా?











# మిక్స్‌డ్ వెజ్ ఇడ్లీ..



బ్రేక్‌ఫాస్ట్ అనగానే చాలామందికి ముందుగా గుర్తుకొచ్చేది ఇడ్లీనే. అయితే ఎప్పుడూ ఒకేలా కాకుండా ఈసారి కూరగాయలతో కలిపి ఇలా కొత్తగా ప్రయత్నించి చూడండి.

**కావాల్సినవి :** రవ్వ-కప్పు, పెరుగు-అర కప్పు, నూనె-మూడు చెంచాలు, జీలకర్ర-అరచెంచా, శనగపప్పు, మినపప్పు, చెంచా చొప్పున ఇంగువ-చిటికెడు, కరివేపాకు-రెబ్బ, పచ్చిమిర్చి, అల్లం తరుగు, కాజూ, క్యారెట్, క్యాప్సికమ్, బీన్స్ తరుగు-చెంచా చొప్పున, బఠాణీలు, పల్లీలు-కొన్ని, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తురుము, కొద్దిగా, వంటసోడా-చిటికెడు.

**తయారీ :** పాన్‌లో నూనెవేసి వేడి చేయాలి. పోపు దినుసులతోపాటు కరివేపాకు, ఇంగువా వేసుకోవాలి. ఆపై పచ్చిమిర్చి, అల్లం తరుగు, కాజూ వేసి కాసేపు వేయించాలి. ఆ తర్వాత క్యారెట్, క్యాప్సికమ్, బీన్స్ తరుగు, బఠాణీలు వేసి వేయించాలి. కావాలనుకుంటే ఇతర కూరగాయల ముక్కలనూ వేసుకోవచ్చు. ఇప్పుడు ఉప్పు, పసుపులతోపాటు రవ్వను వేయాలి. మంట చిననగా చేసి మంచి వాసన వచ్చేవరకు వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి ఈ పొడిని మరో గినెనలోకి మార్చి చల్లారానచలి. ఇందులో పెరుగు తగినన్ని నీళ్లు పోసి ఇడ్లీ పిండిలా కలపాలి. కొత్తిమీర తురుమును జత చేయాలి. 15 నిమిషాల తర్వాత కొన్ని నీళ్లు పోసి బాగా కలపాలి. ఇడ్లీ ప్లేట్‌కి నెయ్యి రాసి పిండిని ఇడ్లీలా వేసుకోవాలి. కుక్కర్‌లో పెట్టి పదిహేను నిమిషాల మధ్యస్థ మంటపై ఉడికించాలి. అంఉతే మిక్స్‌డ్ వెజ్ ఇడ్లీలు రెడీ. వీటిని కొబ్బరి చట్నీ, సాంబార్‌తో తింటే చాలా బాగుంటాయి.

**చెలిచిట్కా**

కొత్తచీపురు ఎక్కువ కాలం రావాలంటే కొంచెం నీటిలో ఉప్పువేసి వేడి చేయండి. వేడి చేసిన నీటిలో చీపురు మొదళ్ళను నానబెట్టండి.

# దాంపత్యంలో వాదనలకు తావులేదు !



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** నాకు జీవితం మీద విరక్తి కలుగుతున్నది. ఎవరికోసం, ఎందు కోసం బ్రతకాలి అనిపిస్తోంది. నా భర్త వేధింపులు భరించలేకపోతున్నాను. ఆయన వ్యసనపరుడు పైగా కోపిష్టి రోజు తాగివచ్చి ఏదో ఒకటి వాగుతుంటారు. ఎదురు మాట్లాడితే భూతులు తిడతారు. ఉన్న ఒక కొడుకు అమెరికలో ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడే ఉద్యోగం చేస్తున్న తెలుగు అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. ఆమెకు అహంకారం ఎక్కువ. ఆమె భర్తనే లెక్క చేయదు. మా వాడు పిల్లిలాగా బ్రతుకుతున్నాడు. వారికి మూడేళ్ల క్రితం పెళ్లి అయింది. ఒక పాపకూడ ఉంది. భర్తతో వేగలేక కొడుకు వద్ద ఉందామని చూశాను. అక్కడ కోడలు కొరివి లాగా ఉంది. నా పట్ల కనీస మర్యాద కూడా చూపదు. పని మనిషికంటే హీనంగా చూస్తుంది. అందుకే అక్కడ కూడ ఉండలేక పోతున్నాను. భర్త మీద కోపంతో కోడలి వద్దకు వెళితే పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అవుతుందని భయపడుతున్నాను. భర్తతో వేగలేక కొడుకు కోడలితో కలిసి సాగలేక సతమతం అవుతున్నాను. నా వయస్సు 57 యేళ్ళు. రక్తపోటు, మధుమేహం సమస్యలు ఉన్నాయి. రోజు మందులు వాడుతున్నాను. మనసు బాగలేక పోవడంతో రాత్రుల్లో నిద్ర పట్టడం లేదు. రెండు రోజుల క్రితం మావారు అనవసరంగా నాతో వాదన పెట్టుకున్నారు. నాలోను అసహనం ఉండటం వల్ల మాటా మాటా పెరిగింది. ఆయన హఠాత్తుగా నామీద పడి కొట్టారు. జుట్టు పట్టుకుని లాగి బయటికి తోసివేశారు. దిక్కున వారికి చెప్పుకో అంటూ తూలనాడారు. విడాకులు ఇచ్చేస్తానని బెదిరించారు. ఇరుగు పొరుగు చూస్తే పరువు పోతుందని నేనే సర్దుకున్నాను. కొంత సేపటి తరువాత ఇంటిలోపలికి వెళ్ళి గదిలో పడుకున్నాను. రాత్రంతా అవమాన భారంతో ఏడ్చాను. ఇన్ని బాధలు పడి, రుగ్మతలున భరిస్తూ బ్రతకడం కంటే చావడం మేలని భావిస్తున్నాను. అయితే ఆత్మహత్య చేసుకోవడానికి కూడా ధైర్య చాలడం లేదు. మా వారు ప్రభుత్వ ఉద్యోగం చేసి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు బాగానే సంపాదించారు. స్వంత ఇల్లు కారు, పదికోట్ల విలువగల ఆస్తులు ఉన్నాయి. నాకు కూడ వంద సవర్ల బంగారు నగలు ఉన్నాయి. నా పేరుతో రెండు కోట్ల విలువగల ఇంటి స్థలం ఉంది. ఇంత ఉన్నా ప్రేమ, అనురాగం దొరకడం లేదు. మనశ్శాంతి కరువయ్యింది. ఈ పరిస్థితులలో ఏమి చేయాలో అర్థం కావడం లేదు. కొద్ది రోజులుగా నాలో డిప్రెషన్ లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇటీవల సైకియాట్రిస్టును కలుద్దామని భావించాను. అయితే ఎందుకో మనస్కరించక మానుకున్నాను. ఇప్పుడు నా భర్తను మార్చుకుని సంతోషంగా బ్రతకడానికి ఏదైనా మార్గం ఉందాలేక చావే శరణ్యం అనుకోవాలా సలహా చెప్పండి. **- ఒక సోదరి, గుంటూరు.**



**జవాబు :** అమ్మా, మీ సమస్య అర్థం అయ్యింది. ఆత్మహత్య దేనికీ పరిష్కారం కాదు. చావే శరణ్యం అనుకోవడం తప్పు. మీ సమస్యను మీరే లోతుగా విశ్లేషిస్తే పరిష్కారం స్ఫురిస్తుంది. మీ వారు వ్యసనపరుడు అన్నారు. రోజు తాగి వచ్చి గొడవ పడుతున్నారు ఇక్కడ రెండు అంశాలను విడి విడిగాను, కలిపి ఆలోచించాలి. ఒకటి తాగుడు వ్యసనం అది ఇప్పటికి ఇప్పుడు వచ్చింది కాదనుకుంటాను. చాలా రోజుల నుంచి ఉంది. గతంలో మీరు భరించి ఉంటారు. అప్పుడే కొంత శ్రద్ధ తీసుకుని తాగుడు మాన్పించి ఉండవచ్చు. అందుకు ప్రయత్నం చేశారో లేదో తెలియడం లేదు. ఇప్పటికైనా మించిపోయింది. లేదు. ఆయనను సున్నితంగా మాట్లాడి ఒప్పించి డీ ఆడిక్షన్ చికిత్స చేయిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఇక రెండవ అంశం ఆయన ప్రవర్తన. సహజంగా కొందరు భర్తలు అహంకారధోరణి ప్రదర్శిస్తుంటారు. వారికి కుటుంబ సంబంధాల పట్ల అంత శ్రద్ధ ఉండదు. కొందరి ప్రవర్తన మంచిది అయినప్పటికి తాగినప్పుడు కొంత విపరీతంగా ప్రవర్తిస్తారు. కొంతమంది తాగినప్పుడు చాలా నెమ్మదిగా ఉంటారు. కాబట్టి మీవారి సహజ ప్రవృత్తి, ప్రవర్తన అర్థం చేసుకోండి. ఆయనలో అహంకార స్వభావం ఉన్నట్లయితే కొంత సర్దుకునే ప్రయత్నం చేయండి. దాంపత్య జీవితంలో ఎవరో ఒకరు సర్దుకోవడం తప్పదు. ఇక్కడ హక్కులకంటే బరువు బాధ్యతలు ముఖ్యం. ఒకరు తగ్గి ప్రవర్తిసేన పరువేమీ పోదు. పైగా తగ్గడం వల్ల అనవసర గొడలు తగ్గుతాయి. అలాగే భర్త మనసు ఎరిగి లౌక్యం ప్రదర్శించండి. ఎట్టి పరిస్థితులలోను వాదనలు వద్దు. దాంపత్య జీవితంలో చర్చలే తప్ప వాదనలకు తావు లేదు. వాదనలు పెరిగితే వివాదాలు తలెత్తుతాయి. చర్చలు సాగితే సమస్యలు పరిష్కారం అవుతాయి. కాబట్టి మీ భర్తకు చికిత్స చేయించడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి. ఆయన ఆరోగ్యం కోసం అన్న భావన కలిగించి ఒప్పించండి. అలాగే లౌక్యం ప్రదర్శిస్తూ సర్దుకునే ప్రయత్నం చేయండి. అలాగే మంచి అభిరుచులు, సత్సంబంధాలు పెంచుకుని మనసును డైవర్ట్ చేసుకోండి. రోజు సాయంత్రం, వీలైతే ఉదయం వాకింగ్ లేదా యోగ సాధన చేయండి. దీనివల్ల ఒత్తిడి తగ్గి, రాత్రి నిద్రపడుతుంది. అలాగే ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇక కోడలి పట్ల కూడ మీ దృష్టి కోణం మార్చుకోండి. ఆమె ప్రవర్తనకు కారణాలు తెలుసుకోండి. మీ అబ్బాయితో ఆమె సంతృప్తి కరంగా ఉందా అన్న విషయం గమనించండి. ఆమె ప్రవర్తనలో లోపం ఉంటే పట్టించుకోవడం మానేయండి. అనవసరంగా ఆలోచించడం మానేయండి. మీతో మీరు గడపడం అలవర్చుకోండి.

వ్యధ

# సాయి సాయం





సాయిబాబా భక్తులకు సాయం చేస్తాడన్నది అందరకు విదితమే. అయితే ఏ రకంగా చేస్తారో, ఊహకు అందదు. నానా సాహెబ్ చందోర్కరుకు భిల్లుని రూపంలో నీటిని ఇచ్చాడు, బాలారాం మన్కడ్‌కు పల్లెటూరి బైతు రూపంలో టికెట్టు ఇచ్చాడు. డేంగ్లే పొలంలో, సాయి తన రూపంలోనే కనబడి బిడ్డను వర్షం బారి నుండి కాపాడాడు. అలా ఎన్నో, ఎన్నెన్నో! మహా సమాధి అనంతరం? అది 1956వ సంవత్సరంలో ఎస్. ఎస్.సి. పరీక్షలు చివరి రోజు తరువాత జరిగిన సంఘటన అంటే స్కూలు సెలవులలో జరిగినది. ఒక విద్యార్థి ఎస్.ఎస్.సి. చివరి పరీక్ష వ్రాసాడు. జ్వరం వచ్చింది. అతనికి తండ్రి లేడు. జ్వరంలోనే గడ్డ లేచింది. అయినా అది తగ్గింది. కానీ కాళ్లు చచ్చుబడ్డాయి. నడవలేకపోతున్నాడు. అతని తల్లి కలవరపడ్డది. వైద్యం చేయించింది. డబ్బు ఖర్చు అయింది గాని వ్యాధి తగ్గలేదు. ఎవరో షిరిడీ సాయినాథుని మహత్మం గూర్చి తెలిపారు. ఆమెలో ఆశ జనించింది. ఆశతో బాటుగా భక్తి కూడా మొదలైంది. ఆ తల్లి, కుమారులు ప్రయాసతో షిరిడీ చేరుకున్నారు. ఆమె కుమారుని బాబా మహాసమాధి దగ్గరకు తీసుకుపోతానంటే అతడు రానన్నాడు .కారణం సాయిపైన భక్తి లేక కాదు. తనను ఎవరో మోసుకుంటూ తీసుకువెళ్లాలి. అది అతనికి నచ్చలేదు. అందరూ నవ్వుతారని అతని బాధ. ఆమె ఒంటరిగానే సమాధి మందిరానికి, ద్వారకామాయికి వెళ్లి బాబాను వేడుకుంది. రెండవ రోజు కూడా అంతే. మూడవ రోజు కూడా అతను రానన్నాడు. ఆమె కాకడ ఆరతికి వెళ్లి ఎంతో ఆర్తితో వచ్చింది. మరల సమాధి మందిరం దగ్గరకు పోయి సాయిని కన్నీటితో ప్రార్థించింది. వెనుకకు తిరిగి చూచింది. ఒక స్తంభాన్ని పట్టుకుని నిల్చున్న కుమారుడు కనిపించాడు. ఆమె ఆశ్యర్యపోయింది. కుమారుడు తనను సమాధి మందిరమలోనికి తెచ్చాడని చెప్పాడు. అది సాయి లీలే అనుకున్నది ఆమె. కుమారునికి ఊతమిస్తూ సాయికి నమస్కారం చేయించింది. మెల్ల మెల్లగా ఒక నెల తిరిగేసరికి తన కాళ్ళ మీద నిలబడి నడవసాగాడు కుర్రవాడు. ఆ రోజు ఏప్రిల్ 29. ఇది భక్తికిసాయి ఇచ్చే ప్రతిఫలం.

**- యం.పి.సాయినాథ్**

ఆధ్యాత్మికం

ఆట

# డర్బన్ జట్టుకు షాక్..

## ఫైనల్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** దక్షిణాఫ్రికా టీ20 లీగ్ రెండో సీజన్‌లో డిపెండింగ్ చాంపియన్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేఫ్ అదరగొట్టింది. ఆల్‌రౌండ్ షోతో సత్తా చాటి వరుసగా రెండోసారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. కేఫ్‌టౌన్‌లో జరిగిన క్వాలిఫయర్1లో డర్బన్ సూపర్ జెయింట్స్‌పై 51 పరుగులు తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో



డేవిడ్ మలన్ (63) హాఫ్ సెంచరీతో చెలరేగగా, పేసర్లు మార్కో జాన్‌సెన్, ఒట్నియెల్ బార్టమన్‌లు బుల్లెట్ లాంటి బంతులతో డర్బన్ జట్టు ఫైనల్ ఆశలపై నీళ్లు చల్లారు ఎలిమినేటర్ పోరులో పార్ల్ రాయల్స్, జోబర్గ్ సూపర్ కింగ్స్ బుధవారం తలపడ్డాయి. ఈ మ్యాచ్ విజేత గురువారం జరుగబోయే క్వాలిఫయర్ 2లో డర్బన్ జట్టును ఢీకొననుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 157 పరులు చేసింది. మలన్ 45 బంతుల్లో 63 పరుగులు,6ఫోర్లు, ఒకసిక్సర్‌తో డర్బన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. మరో ఎండ్‌లో కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్ (30) పరుగులతో రాణించాడు. అనంతరం భారీ ఛేదనలో డర్బన్ జట్టుకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ టోని డిజారనఇజ (2), మాథ్యూ బ్రీడ్జ్‌కే (3)లు 13 పరుగులకే డగౌట్‌కు చేరారు. మ ఇడిలార్డర్‌లో వియాన్ మల్డర్ (38), హ్నెఈచ్ క్లాసెన్ (23)లు పోరాడినా, పేసర్లు మార్కో జాన్‌సెన్, ఒట్నియెల్ బార్టమన్ చెరో నాలుగు వికెట్లతో డర్బన్ జట్టును కోలుకోలేని దెబ్బతీశారు. దాంతో డర్బన్‌పై సన్‌రైజర్స్ జట్టు 51 పరుగుల తేడాతో గెలుపొందింది.



# మూడు ఫార్మట్లలో నంబర్ 1

## తొలి ఆసియా క్రికెటర్లుగా కోహ్లి, బుమ్రా

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** భారత్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించారు. అన్ని ఫార్మాట్లలో నవంబర్ 1 ర్యాంక్ సాధించిన తొలి ఆసియా ఆటగాళ్లుగా రికార్డు సృష్టించారు. అంతర్జాతీయ క్రికెట కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం ప్రకటించిన టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా నంబర్ 1 స్థానానికి చేరాడు. దాంతో కోహ్లి తర్వాత టెస్టులు, వన్డేలు, టీ20ల్లో టాప్ ర్యాంక్ దక్కించికున్న తొలి భారత ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. అంతేకాకుండా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకునన తొలి పేసర్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. వైజాగ్ టెస్ట్‌లో సంచలన బౌలింగ్ ప్రదర్శనతో క్రికెట్ దిగ్గజాల ప్రశంసందుకున్న బుమ్రా మొదటిసారి ఫస్ట్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. ప్రపంచంలోని గొప్ప క్రికెటర్లలో ఒకడైన కోహ్లి అన్ని ఫార్మాట్లలో టన్నుల కొద్దీ పరుగులు సాధించాడు. క్లాస్ ఇన్నింగ్స్‌లతో పలు రికార్డులు బద్దలు కొట్టిన ఈ ఛేజ్ మాస్టర్ అన్ని ఫార్మట్లలో నవంబర్ 1 ర్యాంక్ సాధించాడు. విరాట్ 2013 వన్డే ర్యాకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్నాడు. అనంతరం 2018లో నంబర్ 1 టెస్టు బ్యాటర్‌గా కోహ్లి రికార్డు క్రియేట్ చేశాడు. టీ20ల్లోనూ పరుగుల వదర పారించిన కింగ్‌ను 2022లో అగ్రస్థానం వరించింది. కాగా బుమ్రా విషయానికి వస్తే రెండేళ్ల క్రితం వన్డేల్లో, టీ20ల్లో నవంబర్ 1 బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఈ యార్కర్ కింగ్ వన్డేల్లో ఆరో స్థానంలో, టీ20ల్లో 82వ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకూ 34 టెస్ట్‌లు ఆడిన బుమ్రా 10 సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇంగ్లండ్‌తో వైజాగ్‌లో జరిగిన రెండో టెస్టులో 9 వికెట్లు తీసి 150 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. ఈ స్పీడ్‌స్టట్ వన్డేలోలన 149, టీ20ల్లో 74 వికెట్లు పడగొట్టాడు.

# ఒకే టెస్టులో రెండు సెంచరీలు

## అరుదైన క్లబ్‌లో ఆరుగురు భారత్ క్రికెటర్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** స్వదేశంతో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సీరీస్‌లో కేన్ విలియమ్సన్ శతకాల మోత మోగిస్తున్నాడు. బే ఓవల్‌లో జరిగిన మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన విలియమ్సన్, రెండో ఇన్నింగ్స్‌లోనూ వంద కొట్టాడు. తద్వారా ఒకే టెస్టులో రెండు సెంచరీలు బాదిన ఐదో న్యూజిలాండ్ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. విలియమ్సన్ కంటే ముందు గ్లెన్ టర్నర్, హోవర్త్, ఆంనద్రూ జోన్స్, పీటర్ పుల్టన్‌లు ఈ ఫీట్ సాధించారు. ఇతర జట్లులో కూడా ఒకే టెస్ట్ శతకాలు బాదిన క్రికెటరులన చాలా మందే ఉన్నారు. ఇక టీమిండియా విషయానికి వస్తే ఆరుగురు క్రికెటర్లు రెండు ఇన్నింగ్స్‌లో మూడు అంకెల స్కోర్ చేశారు. లెజెండరీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఏకంగా మూడుసార్లు ఈ ఫీట్ నమోదు చేయగా, మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ రెండు సార్లున డబుల్ ధమాకా మోగించాడు. విజయ్‌హజారే, విరాట్ కోహ్లి, అజింక్యారహానే, రోహిత్ శర్మలు ఒకే టెస్టులో రెండు శతకాలతో ఈ క్లబ్‌లో స్థానం సంపాదించారు. ఇక భారత్ జట్టు తరపున ఒకే టెస్టులో రెండు శతకాలు బాదిన రికార్డు మాత్రం విజయ్ హజారే పేరిట ఉంది. భారత డాన్ బ్రాడ్‌మన్‌గా గుర్తింపు పొందిన హజారే 1948లో ఆస్ట్రేలియాతో ఆడిలైడ్‌లో జరిగిన టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 116, రెండో ఇన్నింగ్స్‌లో 145 పరుగులు కొట్టాడు. ఆతర్వాత లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్ 1971లో వెస్టిండీస్‌పై రెండు సెంచరీలు బాదాడు. 1978లో గవాస్కర్ పాకిస్థాన్‌తో జరిగిన లాహోర్ టెస్టులో వెస్టండీస్‌పై ఈడెన్ గారెడ్స్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ శతకంతో గర్జించాడు. దాంతో మూడుసార్లు ఈ పీట్ సాధించిన తొలి భారత క్రికెటర్‌గా గవాస్కర్ రికార్డు నెలకొల్పాడు. అలాగే రాహుల్ ద్రవిడ్ 1999లో మొదటిసారి న్యూజిలాండ్‌పై రెండు ఇన్నింగ్స్‌లోవంద కొట్టాడు. హామిల్టన్ టెస్టులో మొదట 190, ఆ తర్వాత 130 పరుగులు బాదాడు. తదుపరి 2005లో దయాది పాకిస్థాన్‌పై మిస్టర్ డిపెండబుల్ రెండు శతకాలతో విజృంభించాడు. భారత రన్ మిషీన్ విరాట్ కోహ్లి కూడా ఈ అరుదైన క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు. విరాట్ 2014లో ఆస్ట్రేలియాపై అడిలైడ్ టెస్టులో 115, 141) రెండు సెంచరీలు బాదాడు. అజింక్యా రహానే 2015, రోహిత్ శర్మ 2019లో దక్షిణాఫ్రికాపై రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు కొట్టి వార్తల్లో నిలిచారు..



# దక్షిణాఫ్రికాపై కివీస్ రికార్డు విజయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో న్యూజిలాండ్ సూపర్ విక్టరీ కొట్టింది. 281 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. సుదర్ఘీ ఫార్మాట్‌లో సఫారీలపై కివీస్‌కు ఇదే పెద్ద విజయం కావడం గమనార్హం. 1994లో జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన టెస్టులో కివీస్ 137 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. 528 పరుగుల భారీఛేదనలో ఆల్‌రౌండర్ కైలీజేమీసన్ 4 వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను ఓటమిఅంచుల్లోకి నెట్టాడు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో డేవిడ్ బెడింగన్ (87)ఒక్కడే హాఫ్‌సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేక పోయాడు. శాంట్నర్ చివరి వికెట్ తీయడంతో 247 పరుగుల వద్ద సఫారీ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. డబుల్ సెంచరీతో చెల రేగిన యువ ఓపెనర్ రచిన్‌రవీంద్ర (240)కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ విజయంతో కివీస్ 2టెస్టులసిరీస్‌లో 1-0తోఆధిక్యంతోకి దూసుకెళ్లింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ చేసింది. రచిన్ రవీంధ్ర (240) డబుల్ సెంచరీ, కేన్ విలియమ్సన్ (118)సెంచరీలతో కదం తొక్కడంతో 511 పరుగులు కొట్టింది. అనంతరం సఫారీలను కివీస్ పేసర్లు హడలెత్తించారు. ఓవర్‌నైట్ స్కోరు 80/4తో మూడోరోజు తొలిఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 162 పరుగులకు ఆల్‌అవుట్ అయింది. అనంతరం రెండోఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్‌ను విలియమ్సన్ (109) మరో సెంచరీతో ఆదుకున్నాడు. నాలుగో రోజు 179పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన సౌధీ సేన దక్షిణాఫ్రికాను 247 పరుగులకే కట్టడి చేసి భారీ విజయాన్ని అందుకుంది.

# వాణిజ్యం

# ప్రపంచ చమురు డిమాండ్‌లో అగ్రస్థానంలో భారత్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారతదేశం పారిశ్రామికీకరణ చెందుతున్న తరుణంలో 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్‌లో భారత్ మొదటి స్థానంలో ఉంటుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) బుధవారం తెలిపింది. గోవాలో జరిగిన ఇండియా ఎనర్జీ వీక్‌లో ఈ నివేదికను విడుదల చేశారు. ప్రపంచంలోని మూడవ అతిపెద్ద చమురు దిగుమతి దారు, వినియోగదారు అయిన భారత్‌లో చమురు డిమాండ్ 2023 లో 5.5 మిలియన్ బ్యారెల్స్ నుంచి 2030 నాటికి 6.6 మిలియన్ బ్యారెల్స్‌కు చేరుతుందని ఐఇఎ నివేదిక అంచనా వేసింది. భారత్ రోజుకు దాదాపు 1.2 మిలియన్ బ్యారెళ్ల చమురు డిమాండ్‌ను సాధించడానికి సిద్ధంగా ఉంది. ఇది గ్లోబల్‌గా అంచనా వేసిన 3.2 మిలియన్ బ్యారెళ్లతో పోలిస్తే మూడింట ఒక వంతు కంటే ఎక్కువ పెరుగుతుంది. ఈ విభాగంలో చైనాను దాటుకుని భారత్‌లో చమురు డిమాండ్ మరింత పైకి చేరుతుందని నివేదిక అంచనా వేసింది. అలాగే భారత్ తమ చమురు డిమాండ్‌ను తీర్చడానికి ఏడేళ్ల వ్యవధిలో ఒక మిలియన్ బిపిడిల కొత్త రిఫైనింగ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తుందని, 2030 నాటికి ముడి దిగుమతులను 5.8 మిలియన్ బిపిడిలకు పెంచుతుందని ఐఇఏ తెలిపింది. దేశీయంగా చమురు డిమాండ్ వృద్ధికి ప్రధాన మూలం డీజిల్ భారీ పారిశ్రామిక విస్తరణే అని నివేదిక పేర్కొంది. అయితే భారత్‌లో కొత్తగా ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర గ్రీన్ ఇంధనాల కారణంగా 2030 నాటికి 4.80 లక్షల బిపిడి అదనపు చమురు డిమాండ్ తగ్గుతుందని ఐఇఎ తెలిపింది.




# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**ముంబై, ఫిబ్రవరి 7:** ప్రైవేటు రంగానికి చెందిన దేశీయ అతిపెద్ద బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి రుణాలపై వడ్డీరేట్లను సవరించింది. బెంచ్‌మార్క్‌గా వ్యవహరించే మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్స్‌ను (ఎంసిఎల్‌ఆర్) 10 బేసిస్ పాయింట్ల మేర సవరించింది. పెరిగిన వడ్డీ రేట్లు ఫిబ్రవరి 8 నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంకు తెలిపింది. దీంతో ఈ రేట్లతో అనుసంధానం అయిన రుణాలు ప్రియం కానున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎంసిఎల్‌ఆర్ రేట్లు 8.90శాతం నుంచి 9.35శాతం మధ్య ఉన్నాయి. ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ఈ రేటు 8.80 శాతం నుంచి 8.90శాతానికి పెరిగింది. ఒక నెల ఎంసిఎల్‌ఆర్ 8.85 శాతం నుంచి 8.95శాతానికి, మూడు నెలల ఎంసిఎల్‌ఆర్ 9 శాతం నుంచి 9.10శాతానికి, ఆరు నెలల ఎంసిఎల్‌ఆర్‌ను 9.30శాతానికి బ్యాంకు సవరించింది. వినియోగదారు రుణాలకు అనుసంధానం అయ్యే యేడాది ఎంసిఎల్‌ఆర్‌ను 9.25శాతంనుంచి 9.3శాతానికి హెచ్‌డిఎఫ్‌సి సవరించింది. మూడేళ్ల ఎంసిఎల్‌ఆర్‌ను 9.35శాతంవద్ద స్థిరంగా ఉంచింది. ఎంసిఎల్‌ఆర్ అనేది రుణానికి వసూలు చేయాల్సిన కనీస వడ్డీరేటు. బ్యాంకులు ఎప్పటికప్పుడు ఈరేట్లను ప్రకటించాల్సి ఉంటుంది. అంతకంటే తక్కువ రేటును బ్యాంకులు వసూలు చేయకూడదు. ఆర్‌బిఐ రెపోరేట్లకు అనుగుణంగా ఎంసిఎల్‌ఆర్ మారుతూ ఉంటుంది. ఇక హెచ్‌డిఎఫ్‌సి బేస్ రేటు 9.25 శాతంగా ఉంది. 2023 సెప్టెంబర్ 25 నుంచి ఇది అమల్లో ఉంది. మరోవైపు ఆర్‌బిఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశం ఫిబ్రవరి 6న ప్రారంభమైంది. ఫిబ్రవరి 8న తన నిర్ణయాలను వెలువరించనుంది.

# ఫ్లాట్‌గా ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన అనుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటి, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో లాభాల స్వీకరణకు ఇన్వెస్టర్లు మొగ్గుచూపడమే ఇందుకు కారణం. చివరికి సెన్సెక్స్ 34.09 పాయింట్లు క్షీణించి 72,152 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ ఒక పాయింట్లు లాభపడి 21,930.50 పాయింట్ల వద్ద నిలిచింది. ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.82.96గా ఉంది. జపాన్ నిక్కీ మినహా మిగిలిన ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్




ధర 79.04 డాలర్లు, ఔన్స్ బంగారం ధర 2050.60 డాలర్ల వద్ద ట్రేడయింది. టాటా గ్రూప్‌నకు చెందిన టిఆర్‌ఎఫ్ షేర్లు 20శాతం పెరిగాయి. టాటా స్టీల్‌లో విలీన ప్రతిపాదనను రద్దు చేసుకున్నట్లు ఆ కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొనడంతో షేర్లు రాణించాయి. ఎన్‌ఎస్‌ఇలో కంపెనీషేరు 19.99శాతం లాభంతో రూ.327.0 వద్ద నిలిచింది. పేటిఎం షేర్లు వరుసగా రెండోరోజూరాణించాయి. బుధవారం 10శాతం లాభంతో అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.496.25వద్ద ముగిసింది. ప్రభుత్వ రంగానికి చెందిన కెనరా బ్యాంకు బోర్డు ఫిబ్రవరి 26న భేటీ కానుంది. ఈ భేటీలో ఈక్విటీ షేర్ల విభజన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఎస్ బ్యాంకు షేర్ల ర్యాలీ

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశంలోని చాలా మంది ఇన్వెస్టర్లు ప్రస్తుతం బ్యాంకింగ్ రంగంలోని షేర్లను కొనుగోలు చేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో చాలా మంది దృష్టి తక్కువ ధరలో అందుబాటులో ఉన్న ఎస్‌బ్యాంకు షేర్లపై పడింది. ఇటీవల దేశంలోని అతిపెద్ద రిటైల్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి కొత్తగా 9శాతం వాటాలను ఎస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకుల్లో పెంచుకునేందుకు రిజర్వ్ బ్యాంకు నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. దీంతో చాలామంది ఎస్ బ్యాంకు షేర్లను కొనేందుకు ఎగబడుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం కంపెనీ షేర్ ధర 6శాతానికిపైగా పెరిగి రూ.27.15కు చేరుకుంది. దీంతో షేరు కొత్త గరిష్టానికి చేరింది. గడచిన రెండు రోజుల్లో ఎస్‌బ్యాంకు షేర్లు 17శాతం కంటే ఎక్కువ పెరిగాయి. ఎస్ బ్యాంకులో తన వాటాను 9.5శాతానికి పెంచుకోవడానికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గ్రూప్‌కు రిజర్వ్ బ్యాంకు అనుమతి లభించింది. ఈ ఆమోదం తర్వాత ఎస్ బ్యాంకు షేర్లలో బలమైన పెరుగుదల కొనసాగుతుండగా, షేర్లు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంటున్నారు. దీనికి ముందు ఎస్ బ్యాంకు షేర్లు ఇన్వెస్టర్లను చాలా కాలం పాటు నిరీక్షించేలా చేశాయని మార్కెట్ విశ్లేషకుడు కుష్ బోహ్రా చెప్పారు. దాదాపు మూడేళ్ల తర్వాత స్టాక్ తిరిగి పుంజుకుంటోంది. నవంబర్ 2023లో ఎస్ బ్యాంకు షేర్లు రూ.16స్థాయిలో ట్రేడవుతుండగా, ప్రస్తుతం మాత్రం రూ.26 దాటాయి. బ్యాంకు షేర్లు ఈ స్థాయిని దాటితే తమ తదుపరి లక్ష్యం రూ.35 అవుతుందని బోహ్రా చెప్పారు. ఒకవేళ ఎస్ బ్యాంకు షేర్లు కీలకమైన రూ.35మార్కును విజయవంతంగా బ్రేక్ చేస్తే రానున్న కాలంలో 45 రూపాయల స్థాయికి చేరుకుంటాయని బోహ్రా తన అంచనాలను




వెల్లడించారు. దీంతో చాలా మంది రిటైల్ పెట్టుబడిదారులు దీర్ఘకాలిక పెట్టుబడి ఆలోచనతో ఎస్ బ్యాంకు షేర్లను కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. గత కొన్ని నెలలుగా మంచి పెరుగుదల కనిపించింది.

# డెలివరీ బాయ్‌గా పనిచేసిన ఫిన్‌టెక్ సిఇఒ!

**ముంబై, ఫిబ్రవరి 7:** అత్యున్నత విద్యాసంస్థల్లో చదివితేనే సృజనాత్మకత అబ్బుతుందనేది అపోహే అని క్రెడ్ సిఇఒ కునాల్‌షా నిరూపించారు. సాధారణ కాలేజీ నుంచి తత్వశాస్త్రంలో డిగ్రీ చేసిన యువకుడు ఫిన్‌టెక్ స్టార్టప్‌తో భారత్ దృష్టిని ఆకర్షించారు. అంత తెలివైన వ్యక్తి తత్వశాస్త్రం ఎందుకు చదివాడనే ప్రశ్నకు ఇన్ఫో ఎడ్జ్ సిఇఒ సంజీవ్ బిక్‌చందానీ ఎక్స్ పోస్టుతో సమాధానం లభించింది. ఇటీవల సంజీవ్ ఓ కాఫీ షాప్‌లో క్రెడ్ సిఇఒ కునాల్‌షాను కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య జరిగిన సంభాషణలో ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. ఈ అంశాలను బిక్‌చందానీ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీలోని ఓ కాఫీషాప్‌లో కునాల్ షాతో కలిసి కొద్దిసేపు గడిపాను. ఐఐటి, ఐఐఎం నుంచి వచ్చిన వారు అత్యధికంగా కనిపించే స్టార్టప్‌ల ప్రపంచంలో ఈ విల్సన్ కళాశాల తత్వశాస్త్ర విద్యార్థి నిలిచాడు. 'డిగ్రీలో ఫిలాసఫీనే ఎందుకు చదివావు, నీ 12వ తరగతి మార్కులకు అందులోనే సీటు వచ్చిందా? అనేక ఆసక్తితో ఆ కోర్సులో చేరావా?' అని ప్రశ్నించారు. ఇందుకు ఆయన స్పందిస్తూ, తన కుటుంబం నాడు దివాలా తీయడంతో డెలివరీ బాయ్, డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా ఫుల్‌టైమ్ ఉద్యోగాలు చేసినట్లు తెలిపారు. ఉదయం 8-10 గంటల మధ్యలో తరగతులు నిర్వహించే ఏకైక సబ్జెక్ట్ ఫిలాసఫీ కావడంతో దానిని ఎంచుకొన్నట్లు వెల్లడించారు. సెల్యూట్' అని సంజీవ్ పోస్టు చేశారు. దీనికి నెటిజన్లు స్పందిస్తూ, ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. కునాల్‌షా జీవితంలోని నిర్ణయాలు చాలా మందిని ఇప్పటికీ ఆశ్చర్యపరుస్తుంటాయి. క్రెడ్ సిఇఒ హోదాలో ఆయన కేవలం రూ.15వేల వేతనం మాత్రమే తీసుకొంటున్నట్లు గతేడాది 'ఆస్క్ మీ ఎనీ థింగ్' కార్యక్రమంలో వెల్లడించి నెటిజన్లను ఆశ్చర్యపర్చాడు. సంస్థ లాభదాయకంగా మారే వరకు తన వేతనం ఇంతేనని పేర్కొన్నారు. ఇన్వెస్టర్ రూపంలో కునాల్ పలు స్టార్టప్‌ల్లో ఇప్పటికే పెట్టుబడులు పెట్టారు.




# అమెజాన్‌లో మళ్లీ లేఆఫ్స్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** కొత్త యేడాదిలో రోజులు గడుస్తున్నా కొద్దీ తొలగింపుల గందరగోళం కార్పొరేట్ కంపెనీల్లో మరింతగా పెరిగిపోతోంది. వాస్తవానికి చక్కబడాల్సిన పరిస్థితులు మరింతగా దిగజారడం అన్ని రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఆందోళనలకు గురిచేస్తోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్ పరిశ్రమలో తొలగింపులు సంచలనంగా మారిపోయాయి. ఈ క్రమంలోనే అమెరికా టెక్, ఇ-కామర్స్ కంపెనీ అమెజాన్ తన హెల్త్‌కేర్ సెగ్మెంట్ నుంచి దాదాపు 400 మంది ఉద్యోగులను తొలగించాలని ప్లాన్ చేసింది. ఇదే విషయాన్ని కంపెనీ హెల్త్‌కేర్ సర్వీసెస్ అధికారి నీల్ లిండ్సే ఉద్యోగులకు లేఖ ద్వారా వెల్లడించారు. అమెజాన్ కొత్త ట్యాబ్‌ను తెరచిందని, దీని కారణంగా తన హెల్త్ కేర్ యూనిట్‌లో కొన్ని వందల ఉద్యోగాలు తగ్గించబడతాయని అందులో పేర్కొన్నారు. ప్రభావితమయ్యే ఉద్యోగుల సంఖ్యను మాత్రం రివీల్ చేయలేదు. అమెజాన్ వన్ మెడికల్, అమెజాన్ ఫార్మసీలో దాదాపు 115 స్థానాలు తొలగించబడవచ్చు. అంతేకాకుండా ఈ రంగంలో మరిన్ని ఉద్యోగుల తొలగింపులు జరిగే అవకాశం ఉంది. మొత్తం 400 మంది ఉద్యోగులు ఉపాధి కోల్పోవచ్చని అంచనా వేయబడింది. ప్రస్తుత సమయంలో కంపెనీ తన వన్ మెడికల్ విభాగం నష్టాలను భారీగా తగ్గించాలని చూస్తున్న తరుణంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అలా ఈ యేడాది అదనంగా 100 మిలియన్ డాలర్లు ఆదా చేయవలసిందిగా హెల్త్‌కేర్ కంపెనీని అమెజాన్ కోరింది. వన్ మెడికల్ తన స్థిర నిర్వహణ ఖర్చులను మొత్తం ఆదాయంలో 41శాతం నుంచి 20 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. జులై 2022లో అమెజాన్ వన్ మెడికల్‌ను 3.9 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసింది. కొత్త యేడాదిలో అమెజాన్ అనేక విభాగాల్లో తన ఉద్యోగులను తొలగింపులను ప్రకటిస్తోంది. ఈ యేడాది ఇప్పటి వరకు దాదాపు 32 వేల మంది టెక్కీలు తమ ఉద్యోగాలను కోల్పోయారు. తొలగింపులు చేస్తున్న కంపెనీలలో ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్, సేల్స్‌ఫోర్స్ ఇంక్, మెటా ఇంక్ వంటి పెద్ద దిగ్గజాలు ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.